RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and register.

News from the Unreached AMS NEWS

www.ashishmediaservices.blogspot.com

Contant No. : 7075458621

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 25 || సంచిక:243 || హైదరాబాద్ || శనివారం,నవంబర్ 02, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

## ట్రాన్స్ కోకు రూ.4791 కోట్ల సబ్సిడీ నిధులు విడుదల

హైదరాబాద్ నవంబర్ 1 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సబ్సిడీ నిధులను ట్రాన్స్ కోకు మంజూరు చేసింది. రూ. 4791 కోట్ల సబ్సిడీ నిధులను తాజాగా విడుదల చేసింది. 2024 నవంబర్ నుంచి 2025 మార్చి వరకు సబ్సిడీ నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



శంషాబాద్ విమానాశ్రయంలో

## డ్రగ్స్ స్వాధీనం

- శంషాబాద్ విమానాశ్రయంలో రూ.7 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం
- బ్యాంకాక్ నుంచి వస్తున్న ఇద్దరి వద్ద హైడ్రోపోలిక్ వీడ్

హైదరాబాద్ నవంబర్ 1 : హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో డిఆర్ఐ అధికారులు రూ.7 కోట్ల విలువ చేసే 7.096 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్‌ను 'హైడ్రోఫోనిక్ గంజాయి'గా గుర్తించారు. ఈ డ్రగ్స్‌కు సంబంధించి బ్యాంకాక్ నుంచి వచ్చిన ఇద్దరిని అరెస్టు చేశారు.వీరిద్దరి లగేజీని తనిఖీ చేసిన సమయంలో అనుమానం వచ్చిన అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. 13 కెల్లాగ్స్ ప్యాకెట్లలో ఈ డ్రగ్స్ ను గుర్తించారు. నిందితులపై 1985 ఎన్డీపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రైతుల ఆదాయం పెంచేలా ఉపాధి హామీ పనులు

- వచ్చే ఐదు మాసాల్లో రూ. 1372 కోట్ల నిధులతో ప్రణాళికలు
- ఆమోద ముద్ర వేసిన మంత్రి సీతక్క

హైదరాబాద్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రాష్ట్రంలో పకడ్బందిగా అమలు చేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ప్రణాళిక బద్దంగా పనులు చేయించాలని సూచించారు. రైతుల ఆదాయం పెంచేలా, ఉపాధి హామీ నిధులతో వ్యవసాయ అనుబంధ పనులకు ప్రధాన్యత ఇవ్వాలన్నారు. శాశ్వతంగా నిలిచేలా ఉపాధి హామీ పనులు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. రాష్ట్రంలో అమలు పై పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క శుక్రవారం నాడు సమీక్షా సమావేశం నిర్వహించారు. సచివాలయంలో తన చాంబర్ లో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, కమీషనర్ అనితా రామచంద్రన్, స్పెషల్ కమీషనర్ షఫి ఉల్లా, మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ, పంచాయతీ



ఇంజనీరింగ్ విభాగం ఈఎన్సీ కనకరత్నం, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సీతక్క బేటి అయ్యారు. రాబోయే 5 నెలల కాలానికి సంబంధించి రూ. 1372 కోట్ల MGNREGS లో నిధులతో చేపట్టే పనుల ప్రణాళికలకు ఆమోదం తెలిపారు. మహిళలకు ఉపాధి భరోసా, పంటపొలాలకు బాటలు, పండ్ల తోటల పెంపకం, వర్షపు నీటిని ఒడిసి పట్టడం, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కింద చేపట్టే పనులను ఫైనలైజ్ చేసారు. రూ. 106 కోట్ల నిధులతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రతి నియోజకవర్గానికి సుమారు కోటి నిధులను వెచ్చించాలని నిర్ణయించారు. మొత్తం 5,400 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆదాయాన్ని పెంచే దిశలో పశువుల కొట్టాలు, కోళ్ళ షెడ్ల నిర్మాణం,
వర్మి కొంపోస్ట్–వాన పాముల ఎరువుల తయారీకి తొట్ల నిర్మాణం, లో ఉన్న రైతుల బీడు భూములను అభివృద్ధి చేసి సాగులోకి తీసుకొచ్చే ప్రణాళిలకు మంత్రి సీతక్క ఆమోదం తెలిపారు.

ఇక ప్రతి నియోజక వర్గానికి రూ. రెండు కోట్లు వెచ్చించి వ్యవసాయ పొలాలకు బాటలు వేయాలని నిర్ణయించారు. దీంతో పాటు 2,700 ఎకరాలలో రూ. 16.20 కోట్ల నిధులతో చిన్న సన్నకారు రైతులకు ఉపాధి హామీ ద్వారా పండ్ల తోటలు, ఈత మొక్కల పెంపకము చేపట్టి ఆదాయాభివృద్ధిని పెంచేలా ప్రాణాళికలు సిద్దం చేసారు. 9 కోట్ల మొక్కలను పెంచి, వచ్చే సంవత్సరం వన మహోత్సవంలో నాటడానికి సిద్ధంగా ఉంచాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతో పాటు జలనిధి కింద వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు రాష్ట్రంలో 204 కోట్ల నిధులతో ప్రతి నియోజక వర్గంలో సుమారు రెండు కోట్ల నిధులతో మొత్తం 11,350 నీటి నిల్వ, నీటి సంరక్షణ పనులను చేపట్టడానికి ప్రణాళికలను సిద్ధం చేసారు. ఇందులో బాగంగా 540 చెక్ డ్యాములు, 540 వ్యయసాయ బావుల నిర్మాణము, వేయికి పైగా బోర్ వెల్ రీఛార్జి గుంతల నిర్మాణం వంటి పనులను చేపడుతారు. దీంతో పాటు ప్రతి నియోజక వర్గానికి సుమారు 5 కోట్ల నిధులతో గ్రామాలలో మౌలిక వసతుల కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేసారు.

ఇందులో బాగంగా ఇంకుడు గుంతల నిర్మాణం, టాయిలెట్ల నిర్మాణాలు, ఇంటర్నల్ సిమెంటు కాంక్రీటు రోడ్ల నిర్మాణం, వేయి కొత్త గ్రామ పంచాయతి భవనాల నిర్మాణము, 500కి పైగా అంగన్వాడీ భవనాల నిర్మించాలని నిర్ణయించారు. దీంతో పాటు 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 4960 కోట్ల నిధులతో చేపట్టే పనుల కోసం అధికారులు అంచనా ప్రణాళికలు సిద్దం చేయగా మంత్రి సీతక్క ఆమోదం తెలిపారు.




## సీఎం ధన్యవాదాలు తెలిపిన ఉన్నతాధికారులు

హైదరాబాద్ : ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, వివిధ సంక్షేమ విభాగాల సెక్రటరీలు.దీపావళి కానుకగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతిగృహాలు, తెలంగాణ గురుకుల విద్యా సంస్థల సొసైటీ పరిధిలోని వసతిగృహాల్లో డైట్ ఛార్జీలను పెంచిన ప్రజా ప్రభుత్వం.డైట్ చార్జీల పెంపు విషయంలో కమిటీ ప్రతిపాదనను యథావిధిగా అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేసిన అధికారులు.విద్యార్థులకు పోషకాహారం అందేలా డైట్ లో మార్పులు, చేర్పులు చేయాలని అధికారులకు సూచించిన సీఎం.పది రోజుల్లో కొత్త డైట్ ను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించిన సీఎం.పెంచిన డైట్, కాస్మోటిక్ ఛార్జీలతో 7,65,705 మంది విద్యార్థులకు చేకూరనున్న ప్రయోజనం.



స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని శుక్రవారం యాదగిరిగుట్ట లో గిరి ప్రదర్శన జరిగింది. ఈ గిరి ప్రదర్శనకు వందలాదిమంది నారసింహ భక్తులు యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఈవో భాస్కరరావు ఇతర ప్రముఖులు పాల్గొనడం జరిగింది.



## ఆస్ట్రేలియాకు శాసన సభ, మండలి బృందం

హైదరాబాద్ : ఆస్ట్రేలియా లోని సిడ్నీ లో జరిగే 67వ కామన్వెల్త్ పార్లమెంట్ కాన్ఫరెన్స్ ( CPC ) లో పాల్గొనడానికి రేపటి నుండి అధికారిక విదేశీ పర్యటనకు వెళ్తున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి బృందం. తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, డిప్యూటీ చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ గారు మరియు లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యుల బృందం రేపు రాత్రి (నవంబర్ 2, 2024) శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి సిడ్నీ కి బయలుదేరుతారు. CPC అనంతరం స్టడీ టూర్ లో భాగంగా న్యూజిలాండ్, జపాన్, దక్షిణ కొరియా దేశాలలో పర్యటిస్తారు. అనంతరం నవంబర్ 16, 2024 న పర్యటన ముగించుకుని హైదరాబాద్ కు తిరిగి వస్తారు.

# మహోన్నతంగా మహాత్మ ఘాట్

- ప్రపంచంలో ఎత్తయిన గాంధీ విగ్రహం
- ఎడ్యుకేషన్ హబ్‌గా గాంధీ ఆశ్రమం
- నమూనాలు, డిజైన్లపై చర్చలు, విస్తృత సంప్రదింపులు
- మూసీ తీరంలోని బాపూఘాట్ ను అద్భుతంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం కంకణం కట్టుకుంది.

హైదరాబాద్ : బాపూఘాట్‌లో ప్రపంచంలోనే ఎత్తయిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఇటీవలే ప్రకటించారు. బాపూఘాట్ వద్ద బ్రిడ్జి కమ్ బ్యారేజీతో పాటు గాంధీ ఐడియాలజీ సెంటర్ ను ఏర్పాటు చేయాలని సంకల్పించారు.



ముఖ్యమంత్రి ఆదేశాలతో బాపూఘాట్ ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసే పనులను ప్రభుత్వం వేగవంతం చేసింది. బాపూఘాట్ ను సోదర సౌభ్రాతృత్వానికి సంకేతంగా, ప్రపంచ శాంతికి చిహ్నంగా అటు అధ్యాత్మికంగా, ఇటు విద్యాబోధన కేంద్రంగా రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ప్రపంచంలోని అందరి దృష్టిని ఆకర్షించేలా బాపూఘాట్ ను అధునాతనంగా.. అందరికీ ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని తన ఆలోచనలను ఇటీవలే అధికారులతో పంచుకున్నారు. అటు ఉస్మాన్ సాగర్, ఇటు హిమాయత్ సాగర్ నుంచి వచ్చే మూసీ, ఈసా నదుల సంగమ ప్రాంతంలో బాపూఘాట్ ఉంది. అందుకే ఈ ప్రాంతాన్ని గాంధీ సరోవర్ గా అత్యద్భుతంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. గాంధీ బోధనలు, ఆయన ఆచరణ, ఆశయాలను ప్రతిబింబించేలా ఐడియాలజీ సెంటర్ తో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ ఎథిక్స్ అండ్ వాల్యూస్ కోర్సులు నిర్వహించే ఎడ్యుకేషన్ హబ్ గా గాంధీ ఆశ్రమం కూడా ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. మూసీ నదీ తీరంలో సుందరమైన విశాల ప్రాంతం కావటంతో.. బాపూఘాట్ లో ఎలాంటి మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి.. దీన్ని ఏ ఆకృతిలో తయారు చేయాలి.. ఎంత ఎత్తుతో తయారు చేయించాలి.. డిజైన్లు ఎలా ఉండాలి.. అనేది ఆయా రంగాల నిపుణుల సలహాలు, సూచనలను స్వీకరించనున్నారు. దేశ విదేశాల్లో ఎక్కడెక్కడ గాంధీ విగ్రహాలున్నాయి.. ఎక్కడెక్కడ గాంధీ ఆశ్రమాలున్నాయి.. ఏయే నమూనాలో ఉన్నాయి.. వెంటనే అధ్యయనం చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి సంబంధిత అధికారులకు సూచించారు. ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా బాపూఘాట్ లో ఎలాంటి విగ్రహం పెట్టాలి... మూసీ నదీ తీరంలో ఎంత ఎత్తున నిర్మించే అవకాశముంది.... సాధ్యాసాధ్యాలన్నింటినీ ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహాల్లో పాట్నాలోని గాంధీ మైదాన్‌లో ఉన్న గాంధీ విగ్రహమే అత్యంత ఎత్తయింది. దీని ఎత్తు 72 అడుగులు. 2013లో దీన్ని ఏర్పాటు చేశారు. ఇది కాంస్యంతో తయారు చేశారు. ఇద్దరు చిన్నారులతో గాంధీ అప్యాయంగా ఉన్నట్లుగా ఈ విగ్రహాన్ని తయారు చేశారు. ప్రపంచంలో వివిధ దేశాల్లోనూ గాంధీ విగ్రహాలున్నాయి. అమెరికాలోని టెక్సాస్ లోని ఇర్వింగ్ లో మహాత్మా గాంధీ మెమోరియల్ ప్లాజా వద్ద 8 అడుగుల కాంస్య విగ్రహముంది. ఇప్పటివరకు భారత దేశం బయట ఉన్న అతి పెద్ద విగ్రహం ఇదే. గాంధీ దండి మార్చ్ కు నడుస్తున్న భంగిమలో ఈ విగ్రహముంటుంది. శాంతి, సామరస్యానికి ప్రతీకగా ఇది అందరి దృష్టిని ఆకట్టుకుంటోంది. 2018లో గుజరాత్ లోని నర్మదా నదీ తీరంలో ఐక్యతా చిహ్నంగా సర్దార్ వల్లభబాయ్ పటేల్ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 182 మీటర్ల ఎత్తుతో ప్రపంచంలో అత్యంత ఎత్తయిన విగ్రహంగా దీన్ని నిర్మించారు. ఇప్పుడు హైదరాబాద్?లో అంతకంటే ఎత్తున గాంధీ విగ్రహం నిర్మించాలా.. పాట్నాలో ఉన్న మహాత్మ గాంధీ విగ్రహానికి మించిన ఎత్తులో దీన్ని నిర్మించాలా.. కూర్చొని ధ్యాన ముద్రలో ఉన్న భంగిమలో గాంధీ విగ్రహాన్ని తయారు చేయించాలా... దండి మార్చ్ కు కదులుతున్నట్లుగా నిలబడి ఉండాలా... మరేదైనా నమూనా ఎంచుకోవాలా.. అనే విషయంలో విస్తృత స్థాయిలో చర్చలు, సంప్రదింపులు జరపాలని, అవసరమైతే అన్ని వర్గాల మేధావులు, అన్ని పార్టీల నేతలు, ప్రజాప్రతినిధుల సలహాలు సూచనలను స్వీకరించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు ప్రపంచంలో అందరి మదిలో నిలిచేలా బాపూఘాట్?లో మహాత్ముడి విగ్రహం ఉండాలని ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది. ఇప్పటివరకు రాష్ట్రంలో అసెంబ్లీ ఎదుట ఉన్న మహాత్మగాంధీ విగ్రహమే ఇప్పటివరకు తెలంగాణలో పెద్దది.

ధ్యాన ముద్రలో ఉన్న ఈ గాంధీ విగ్రహం ఎత్తు 22 అడుగులు. మైలైఫ్ ఈజ్ మై మెసేజ్ అనే సందేశంతో కాంస్యంతో దీన్ని తయారు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 1999లో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఈ విగ్రహాన్నిఆవిష్కరించారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో బాపూఘాట్?లో ఏర్పాటు చేయబోయే గాంధీ విగ్రహం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.



## ప్రజావాణికి వినతుల వెల్లువ

హైదరాబాద్, నవంబర్ 1 :: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 384 దరఖాస్తులు అందాయి. మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 255, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 60, విద్యుత్ శాఖ కు సంబంధించి 24, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 15, ఇతర శాఖలకు సంబంధించి 31, దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



## ప్రణాళిక లేకుండా హామీలివ్వొద్దు: ఖర్గే

బెంగళూరు: మహారాష్ట్ర, ఝార ండ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పథకాలు, హామీల గ్యారెంటీలపై చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న ఆయా రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ నాయకత్వం బడ్జెట్‌ను పూర్తిగా అంచనా వేయకుండా హామీలను ప్రకటించవద్దని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. బడ్జెట్‌పై ప్రణాళిక లేకుండా గ్యారెంటీలు ఇస్తే అది ఆర్థిక సవాళ్లకు దారి తీస్తుందని హెచ్చరించారు. ఇది భవిష్యత్తు తరాలకు ప్రతికూలంగా మారుతుందన్నారు. అన్ని కోణాల్లోనూ పరిశీలించి హామీలు ఇవ్వాలని సూచించారు. ఈ మేరకు ఆయన మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా, హామీలు ఇచ్చేటప్పుడు ఆర్థిక ప్రణాళికా బాధ్యత ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. హామీలను అమలు చేయలేని పక్షంలో పార్టీ ప్రతిష్ఠ దెబ్బతింటుందని హెచ్చరించారు. ప్రణాళిక లేకుండా హామీలు ఇస్తే ఆ తర్వాత వివిధ వర్గాలపై భారం పడుతుందన్నారు. త్వరలో జరగబోయే మహారాష్ట్ర ఎన్నికల్లో ఐదు, ఆరు, పది, ఇరవై గ్యారంటీలు అంటూ ఏమీ ప్రకటించడం లేదన్నారు. బడ్జెట్ ఆధారంగా హామీలు ప్రకటించాలన్నారు. లేదంటే రాష్ట్రం దివాలా పరిస్థితికి చేరుతుందన్నారు. రోడ్లు వేసేందుకు కూడా డబ్బు లేకపోతే ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరలు

హైదరాబాద్ : చమురు మార్కెటింగ్ కంపెనీలు ప్రతిరోజు పెట్రోల్, డీజిల్ ధరలను విడుదల చేస్తాయి. ఈ నేపథ్యంలో ఈరోజు అనగా 1 నవంబర్ 2024 శుక్రవారం నాడు పెట్రోల్, డీజిల్ తాజా ధరలను విడుదల చేశాయి. కొత్త అప్‌డేట్ ప్రకారం..నేటికీ వాటి ధరల్లో ఎలాంటి మార్పు అయితే లేదు. కాగా, అన్ని నగరాల్లో ధరలు స్థిరంగా ఉన్నాయి.ఒకవేళ మీ వాహనానికి ట్యాంక్ పెట్రోల్ కొట్టించుకోవాలంటే తాజా ధరలను తనిఖీ చేయడం మంచిది. ఈరోజు తెలుగు రాష్ట్రాల్లో, దేశంలోని ప్రధాన నగరాల్లో పెట్రోల్, డీజిల్ తాజా ధరలను తెలుసుకుందాం.

తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ ధరలను చూస్తే..

**హైదరాబాద్**
లీటర్ పెట్రోల్ ధర రూ.107.39
లీటర్ డీజిల్ ధర రూ.95.63

**విశాఖపట్నం**
లీటర్ పెట్రోల్ ధర రూ.108.27
లీటర్ డీజిల్ ధర రూ.96.16

దేశంలోని ప్రధాన నగరాల్లో పెట్రోల్, డీజిల్ ధరలను చూస్తే..

**ఢిల్లీ**
లీటర్ పెట్రోల్ ధర రూ.94.81
లీటర్ డీజిల్ ధర రూ.87.71

**ముంబై**
లీటర్ పెట్రోల్ ధర రూ.103.43
లీటర్ డీజిల్ ధర రూ.89.95

**కోల్‌కతా**
లీటర్ పెట్రోల్ ధర రూ.104.93
లీటర్ డీజిల్ ధర రూ.91.75

**చెన్నై**
లీటర్ పెట్రోల్ ధర రూ.100.79
లీటర్ డీజిల్ ధర రూ.92.38

# సంపాదకీయం

## గుర్తింపునకు నోచని అదృశ్యయోధులు..

భారతదేశంలోని సందడిగా ఉండే నగరాలలోని నిశ్శబ్ద సందులలో, వ్యర్థాల్ని ఉత్పత్తి చేసేవారికి, సేకరించేవారికి మధ్య ఒక విచిత్రమైన సామరస్యం ఉంది. మనలో చాలా మంది మన ఇళ్లల్లో హాయిగా కూర్చుని, ఆహారాన్ని ఆర్డర్ చేస్తూ లేదా ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తుంటే, శ్రామికుల సైన్యం మాత్రం మన అవసరాల్ని చిత్తశుద్ధితో, శ్రద్ధగా నెరవేరుస్తున్నారు. వారే.. డెలివరీ బాయ్‌లు, రాగ్ పికర్‌లు. వీరు సమాజపు చివరి అంచులో పనిచేస్తున్న రెండు విభిన్న వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇందులో ఒక వర్గం వస్తువుల్ని మనకు చేరేలా చేస్తుంటే... మరో వర్గం వాటి నుండి మనం ఉత్పత్తి చేసే వ్యర్థాల నిర్వహణ బాధ్యతను తీసుకుంటోంది. వీరు లేని మన జీవితాలను ఒక్కసారి ఊహించుకోండి. ఒక బటన్ లేదా స్క్రీన్‌పై నొక్కిన ప్రతి క్లిక్ వెనుక, వారు మన అవసరాలను తీర్చడానికి గడియారంతో పోటీపడుతూ పరుగెత్తడం వంటివి మనకు కన్పిస్తాయి. ఇలా దేశంలో పట్టణ ఆర్థిక వ్యవస్థ ఈ గిగ్ వర్కర్లపై ఎక్కువగా ఆధారపడుతోంది, కానీ వారికి తగిన గుర్తింపు లభించడం లేదు. జొమాటో, స్విగ్గీ వంటి ప్లాట్‌ఫారమ్‌లు తమ కస్టమర్ల కోసం దాదాపు అరకోటి మందికి పైగా ఫుడ్ డెలివరీ సిబ్బందిని నియమించుకోగా, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ లాంటి వి ఈ-కామర్స్ డెలివరీ కంపెనీల్లో అంతకు మించిన సంఖ్యలో పని చేస్తున్నారు. ఈ వ్యక్తులలో చాలా మంది ఉన్నత విద్య డిగ్రీలను కలిగినవారు ఉన్నారు, అయినప్పటికీ నిరుద్యో గం అత్యధికంగా ఉండటంతో డ్రైవింగ్ లైసెన్స్, స్మార్ట్‌ఫోన్ కలిగి ఉండటం వంటి కనీస అర్హతలతో శీఘ్ర ఆదాయాల ఆకర్షణ డెలివరీ ఉద్యోగాల వేగవంతమైన పెరుగుదలకు దారితీసింది.

అయితే, డెలివరీ బాయ్‌ల జీవితాలు అంత తేలికగా లేవు. వారు తరచుగా సమయపాలన పాటిస్తూ, బిజీగా వీధుల్లో ప్రయాణిస్తూ, రోజుకు 12 గంటల కంటే ఎక్కువే పనిచేస్తున్నారు. మన సౌకర్యం, సంతృప్తి కోసం శారీరక, మానసిక ఆరోగ్య సవాళ్లను వీరు ఎదుర్కోవాల్సి వస్తోంది. కానీ వీరి పోరాటాలు పెద్దగా గుర్తింపునకు నోచుకోవడం లేదు. పైగా చాలా మంది చాలీచాలని జీతంతో జీవితాల్ని నెట్టుకొస్తున్నారు. ఇవి తరచుగా వారిని ఆర్థిక అభద్రత భావంలోకి నెట్టివేస్తుంటాయి. వారు తమకు తాము నిలదొక్కుకోవడానికి, వ్యవస్థలో మను గడ కోసం రోజువారీ పోరాటాన్ని చేస్తుంటారు. వారు అసంఘటితంగా దోపిడీకి గురవుతూ, తగిన గుర్తింపు లేకుండా బతుకులీడుస్తున్నారు. ఇక మరోవర్గం రాగ్‌పికర్లు. వీరు మనం వదిలిపెట్టిన వ్యర్థాలను సేకరిస్తూ దానితో ఏర్పడే గజిబిజిని శుభ్రం చేయడానికి అవిశ్రాంతంగా పనిచేస్తుంటారు. డెలివరీ బాయ్‌ల మాదిరిగానే, రాగ్‌పికర్‌లు భారతదేశంలోని పట్టణ, గ్రామీణ పర్యావరణ వ్యవస్థల్లో అంతర్భాగమైనప్పటికీ వీరు పెద్దగా గుర్తించబడని వర్గం. ఈ వర్గం చెత్త పోగుల్ని జల్లెడ పడుతూ, మన వ్యర్థాలు పర్యావరణాన్ని ముంచెత్తకుండా నిరోధిస్తారు. అయితే వీరందరూ తగిన భద్రత, రక్షణ లేకుండానే గణనీయమైన భాగాన్ని నిర్వహిస్తుంటారు. వీరి సంఖ్య దేశవ్యాప్తంగా 1.5 నుండి 4 మిలియన్లకు పైనే.. వ్యర్థాల్ని తగ్గించడంలో, వనరుల్ని పునరుద్ధరించడంలో పర్యావరణ పరిశుభ్రతను నిర్వహించడంలో వీరు కీలక పాత్ర పోషిస్తున్నారు.

అయితే, ఈ రెండు వర్గాలు వారి అమూల్యమైన సహాయ సహకారాలు అందిస్తున్నప్పటికీ, వారు మాత్రం సమాజపుటంచులలో జీవనాన్ని కొనసాగిస్తున్నారు. అనారోగ్యం పాలు కావడం, వివక్ష, సామాజిక బహిష్కరణ వంటి వాటితో పోరాడుతున్నారు. ప్రమాదకర పదార్థాలకు ప్రతిరోజూ చేరువగా సంచరించడం వల్ల శ్వాసకోశ వ్యాధులు, ఇన్ఫెక్షన్లు వంటి అనారోగ్య పరిస్థితులకు దారితీస్తుంది. వ్యర్థాల నిర్వహణలో వారి పాత్ర కీలకమైనప్పటికీ, వారు తక్కువ స్థాయిలో గుర్తింపు, భద్రతను పొందుతున్నారన్నది నిష్టుర సత్యం. వ్యర్థాల బరువుతో కుంగిపోతున్న పట్టణ, పల్లె ప్రాంతాలలో వీరు తమదైన పనితీరుతో సాంత్వన సమకూర్చేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, వారు శ్రామిక శక్తిలో అత్యంత నిర్లక్ష్యం చేయబడిన విభాగాలలో ఒకటిగా మిగిలిపోయారు. ప్రభుత్వం, సమాజం రెండింటి నుండీ వారికి తగిన మద్దతు లభించడం లేదు. ఆర్థిక వ్యవస్థలోని అనధికారిక, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న ఈ రెండూ వర్గాలు కార్మిక రక్షణలు, సామాజిక భద్రతా ప్రయోజనాలు ప్రాథమిక చట్టపరమైన హక్కుల వంటి వాటికి దూరంగానే వుంటున్నా రు. వాతావరణ పరిస్థితులు, సెలవులు లేదా ఇతర సామాజిక అంశాలతో సంబంధం లేకుండా అవిశ్రాంతంగా వీరు పనిచేస్తూనే వుంటారు. వీరికి తగిన కార్మిక చట్టాలు వర్తించేలా చర్యలు తీసుకుంటే తప్ప దోపిడీకి గురవుతున్న వీరికి తగిన భద్రత లభించదనే చెప్పాలి. ఆకస్మిక తొలగింపునకు గురవుతున్నందున వీరికి ఉద్యోగ భద్రత కల్లే. ఇక రాగ్‌పికర్‌లైతే గుర్తింపునకు నోచుకోరు సరికదా, సమాజంలో వీరు బహిష్కృతులుగా పరిగణించబడుతున్నారు. శౌర్యం, త్యాగం, కృషి వంటి సంప్రదాయాల్ని గర్వించే మనదేశంలో, మనం సైనికులు, రైతులు, స్వాతంత్ర్య సమరయోధుల్ని గౌరవిస్తాం. అలాగే మన సమాజాన్ని నిలబెట్టే కొత్త తరహా సైనికులను కూడా మనం గుర్తించాల్సిన అవసరం వుంది. వీరు ఆధునిక భారతదేశానికి అపూర్వమైన హీరోలు.. వారు యూనిఫారాలు ధరించకపోవచ్చు, ఆయుధాలను కలిగి ఉండకపోవచ్చు, వారు ట్రాఫిక్, టైం, ఆకలి, ఆరోగ్యం వంటి ప్రమాదాలకు వ్యతిరేకంగా రోజూ పోరాడుతూనే ఉన్నారు. వారి సహకారాన్ని గుర్తించాల్సిన సమయం ఇది. మెరుగైన వేతనం, మెరుగైన పని పరిస్థితులతో పాటు ఇప్పటివరకూ సమాజం నిరాకరించిన గౌరవం గుర్తింపునకు ఈ కార్మికులు అర్హులు. వారు లేకుంటే, మన నగరాలు స్తంభించిపోతాయి. మన ఇళ్లు వ్యర్థాలతో పొంగిపొర్లుతాయి. వీరు భారతదేశ ముఖచిత్రంలో కన్పిం చని హీరోలు. ఈ కార్మికులు నిర్లక్ష్యానికి గురికాకుండా చూసుకోవడం అత్యంత కీలకం. వారు అవిశ్రాంతంగా పనిచేసే అంతర్గత సైనికులు.. వారికి మన కృతజ్ఞతే కాదు.. మన మద్దతుకు గుర్తింపునకు కూడా అర్హులేనన్న మాట అక్షర సత్యం.

# భారత స్వాతంత్ర్య సమరానికి పునాది బారక్‌పూర్‌లో సిపాయిల తిరుగుబాటు

1824 బారక్‌పూర్ తిరుగుబాటు బ్రిటిష్ పాలనపై భారతీయుల అసంతృప్తికి ప్రతీకగా నిలిచింది. 1857లో భారతదేశంలో జరిగిన మొదటి స్వాతంత్ర్య సమరంలో బారక్‌పూర్ తిరుగుబాటు ఒక ప్రధాన ఘట్టంగా నిలిచింది. బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనకు వ్యతిరేకంగా విరుచుకుపడిన ఈ తిరుగుబాటు, భారతీయులలో స్వాతంత్ర్య భావనను రగిలించిన మొదటి ప్రణాళికాత్మక ఆందోళనగా ప్రసిద్ధి చెందింది. బారక్‌పూర్‌లోని సైనిక స్థావరంలో 1824 నవంబర్ 2నజరిగిన ఈ తిరుగుబాటు, తరువాత జరిగిన దేశవ్యాప్త 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆజ్యం పోశింది. తిరుగుబాటు పుట్టుకకు ప్రధాన కారణాలు: ప్రధానంగా గ్రీజు కాట్రిడ్జ్‌ల సమస్య. బ్రిటిష్ పాలకులు సైన్యంలో కొత్త రకం రైఫిల్‌లను ప్రవేశపెట్టడం ప్రారంభించారు. ఈ రైఫిల్‌లకు ఉపయోగించే కాట్రిడ్జ్‌లు గొడ్డు మాంసం మరియు పంది మాంసం కొవ్వుతో తయారు చేయబడ్డాయి. సిపాయిలు ఈ కాట్రిడ్జ్‌లను నోటితో పీక్కునే పరిస్థితి ఉండటంతో, హిందువులకు పవిత్రమైన గొడ్డు మరియు ముస్లింలకు పవిత్రమైన పంది మాంసం ఉన్న కాట్రిడ్జ్‌లు అనుచితంగా భావించారు. ఈ విధానం వారి మత విశ్వాసాలకు, అభిమానాలకు విరుద్ధంగా ఉండటం, సైనికులను కదిలించిన ప్రధాన కారణంగా మారింది. సామాజిక-ఆర్థిక అసంతృప్తి: బ్రిటిష్ పాలన కింద భూమి కోల్పోవడం, అధిక పన్నుల భారం, సామాజిక అసమానతలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీశాయి. బ్రిటిష్ వారు తీసుకున్న అనేక సామాజిక, ఆర్థిక సంస్కరణలు భారతీయుల సంప్రదాయాలకు విరుద్ధంగా ఉండడంతో, ప్రజలు ఆర్థికంగా మరియు సామాజికంగా నష్టపోయారు. ఈ అసమానతలు ప్రజలను తిరుగుబాటుకు దారితీశాయి. బ్రిటిష్ విధానాలు మరియు చట్టాలు: బ్రిటిష్ పాలకులు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను అపహాస్యం చేయడం భారతీయులలో ఆగ్రహాన్ని రగిలించింది. హిందూ, ముస్లిం సమాజాలను అవమానించే విధంగా అనేక చట్టాలు తెచ్చారు.



వితంతు వివాహాలు, సతీ నిషేధం వంటి సమాజానికి విరుద్ధమైన విధానాలు భారతీయులలో అసంతృప్తికి కారణమయ్యాయి. సైనిక ఫిర్యాదులు: బ్రిటిష్ సైన్యంలో భారతీయ సిపాయిలకు తగిన వేతనం లేకపోవడం, ప్రమోషన్‌లలో వివక్ష ఉండటం, వలస పాలకుల పట్ల సైనికులకు వ్యతిరేకత కలిగించే ప్రధాన కారణాలుగా నిలిచాయి. అనేక సందర్భాలలో సైనికుల ఫిర్యాదులను పట్టించుకోకపోవడం, వారిలో అసంతృప్తి పెంచింది.

మంగళ పాండే వీరోచిత కృషి

1857 మార్చి నెలలో బారక్‌పూర్ లోని సిపాయి మంగళ పాండే గ్రీజు కాట్రిడ్జ్‌లను ఉపయోగించడానికి నిరాకరించాడు. స్వతహాగా తన మత విశ్వాసాల కోసం నిలబడిన ఆయన, బ్రిటిష్ అధికారిని తనకు తానే ప్రతిఘటించాడు. ఈ చర్య బారక్‌పూర్ తిరుగుబాటుకు నాంది పలికింది. మంగళ పాండేను బ్రిటిష్ వారు మరణశిక్ష విధించి ఉరి తీశారు. అయినప్పటికీ, ఆయన వీరోచిత పోరాటం సిపాయిలలో విస్తృతంగా ఆకర్షణ కలిగించి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా విస్తృత స్థాయిలో తిరుగుబాటుకు ప్రేరణ ఇచ్చింది.

బారక్‌పూర్ తిరుగుబాటుకు ప్రభావం

1857 సిపాయిల తిరుగుబాటు: బారక్‌పూర్ తిరుగుబాటు దేశవ్యాప్తంగా భారతీయులలో తిరుగుబాటుకు మేల్కొలుపు కలిగించింది. సిపాయిల తిరుగుబాటు ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనకు భారీ సవాల్‌గా మారి, బ్రిటిష్ పాలకులను కుదిపేసింది.

బ్రిటిష్ పాలనలో మార్పులు: ఈ తిరుగుబాటు తర్వాత బ్రిటిష్ పాలకులు భారతీయుల సంస్కృతిని గౌరవించడం ప్రారంభించారు. బ్రిటిష్ ప్రభుత్వం భారతీయుల మనోభావాలకు అనుగుణంగా అనేక సంస్కరణలను తీసుకురావాల్సిన అవసరం ఉందని గ్రహించింది.

భారత స్వాతంత్ర్య ఉద్యమానికి పునాది: బారక్‌పూర్ తిరుగుబాటు భారత స్వాతంత్ర్య పోరాటానికి దారితీసిన మొదటి ప్రణాళికాత్మక చర్యగా నిలిచింది. ఈ సంఘటన భారతీయులలో దేశభక్తిని, స్వాతంత్ర్య తాలూకు ప్రాధాన్యతను పెంచింది.

1857లో బారక్‌పూర్ తిరుగుబాటు భారతీయుల చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టం. భారతదేశంలో మొదటి స్వాతంత్ర్య యుద్ధం భారతీయుల ఆత్మాభిమానం, అసంతృప్తిని ప్రతిబింబిస్తుంది. దేశంలోని ప్రజలు, సైనికులు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా నిలబడే శక్తిని పొందారు. ఈ తిరుగుబాటు భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి మార్గదర్శకంగా మారింది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# తెలుగువారికి బృహత్సంహితలు

## పానుగంటి సాక్షి వ్యాసాలు

పానుగంటి ప్రతిభ అనన్యం. ప్రజ్ఞ బహుముఖీనం, నాటకకర్తగా, వ్యాసరచయితగా ఆయన పేరు సుస్థిరం. ప్రక్రియ ఏదైనా ఆయన రచనలకు హాస్యం ఆలంబనం. పదాలు గుప్పించడంలోను, ఒకమాటకు పది మాటలు వాడి వ్యంగ్యాన్ని, వర్ణనను, హాస్యాన్ని రంగరించడంలోను ఆయనకు ఆయనే సాటి. సాక్షి వ్యాసాల శైలి వరద గోదావరిలాగా ఝరీవేగంతో పరుగులెట్టేది. కొందరు ఆయనను "ఆంధ్రా అడిసన్" అంటారు. మరికొందరు ఆయనను "ఆంధ్రా షేక్స్పియర్" అంటారు. గ్రాంథిక భాషలో సామాజిక రుగ్మతలను ఎండగడుతూ ఆయన రాసిన సాక్షి వ్యాసాలు తెలుగు సాహితీ వినీలాకాశంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించు కున్నాయి. ఆయన రాసిన నాటకాలు కూడా ఆనాటి సాహితీ అభిమానుల ఆదరణను పొందాయి. " పాను గంటి సాక్షి వ్యాసాలు చదవడం మాననంటి.. ఎంచేతనంటే వాటిలో పేను లాంటి భావానికాయన ఏను గంటి రూపాన్నియ్యడం నేనుగంటి" అని శ్రీశ్రీ సైతం కొనియాడిన మేటి సాహితీ శిఖరం పానుగంటి. పానుగంటి లక్ష్మీ నరసింహారావు తెలుగు సాహితీవేత్త. తెలుగు సాహిత్యానికి అనేక అమూల్యా భరణాలు అందించిన నరసింహారావును పాఠక లోకం 'కవిశేఖరుడ'నీ, 'అభినవ కాళి దాసు' అనీ బిరుదులతో అభినందించింది. నవంబరు 2, 1865వ తేదీన రాజమహేంద్రవరం తాలూకా సీతానగరంలో రత్నమాంబ, వెంకటరమణయ్య దంపతులకు జన్మించారు. 1884లో మెట్రిక్యులేషన్, 1886లో ఇంటర్, 1888లో బి.ఎ. పరీక్షలలో ఉత్తీర్ణు లైనారు. పెద్దాపురం హైస్కూలులో ఉపాధ్యాయుడిగా చేరిన పాను గంటి, ఆ రోజుల నుండే తన రచనా వ్యాసంగాన్ని ప్రారంభించారు. అయితే ఉపాధ్యాయుడిగా తన సంపాదన చాలక పోవడంతో తొలుత లక్ష్మీనరసాపురం సంస్థానంలో దివానుగా చేరారు. ఆ తర్వాత ఉర్లాం, అనెగొంది, పిఠాపురం మొదలైన సంస్థానాల్లో కూడా పనిచేశారు. ఆయన లక్ష్మీ పురం జమిందారిణి రావు చెల్లయమ్మ గారి దివానుగా చేరారు. ఆరు సంవత్సరాల తర్వాత అభిప్రాయ భేదాల మూలంగా ఉద్యోగం మాని వేశారు. తరువాత ఉర్లాము సంస్థానం లోను, బళ్ళారి జిల్లాలోని ఆనెగొంది సంస్థానంలోను దివానుగా కొంత కాలం పనిచేశారు. పిఠాపురం మహారాజా శ్రీ సూర్యారావు బహదూరు పానుగంటి రచనల గురించి వినగా, రాజాకు మైనారిటీ తీరగా రాజ్యాధికారం చేపట్టిన తర్వాత పంతులు గారిని 1915-16 మధ్య 'నాటక కవి'గా తమ ఆస్థానంలో నియమించారు. ఆయన కోరికపై అనేక నాటకాలు వ్రాసారు. వాటి నన్నింటిని మహా రాజుగారే అచ్చు వేయించారు. పానుగంటి వారి రచనలల్లో ప్రముఖ మైనవి సాక్షి వ్యాసాలు. సువర్ణముఖి, ఆంధ్రపత్రిక లలో 1913 నుండి 1933 మధ్యకాలంలో ప్రచురించ బడ్డాయి. వ్యాసాలన్నీ అచ్చమైన గ్రాంథిక భాషలో ఉన్నా, వ్యవహారానికి దగ్గరగా ఉండే శైలితో రాయడం రచయిత ప్రత్యేకత. వినోద ప్రధానశైలిలో రాస్తూ.. ఆనాటి సామాజిక రుగ్మతలను ఎండగట్టడం ఈ వ్యాసాల ప్రధాన ఉద్దేశం. 1711 - 12 లో స్పెక్టేటర్ అనే ఆంగ్ల పత్రికలో జోసెఫ్ అడ్డిసన్, రిచర్డ్ స్టీల్ వ్రాసిన స్పెక్టేటర్ పేపర్స్ వ్యాసాలతో ప్రేరణ పొందిన పానుగంటి ఈ వ్యాసాలను రాశారంటారు. ఈ వ్యాసాలలో కాలాచార్యుడు, జంఘాల శాస్త్రి, వాణీదాసు, బొర్రయ్య శెట్టి అనే పాత్రల ద్వారా సామాజిక విషయాలపై చర్చలను పెడతారు రచయిత. వారి సంభాషణల ద్వారా పాఠకుడికి అందాల్సిన సందేశాన్ని అందిస్తారు. "సాక్షి వ్యాసాలు" పుస్తకంగా వచ్చాక, అనతికాలం లోనే పానుగంటి వారి పేరు ఆంధ్రదేశంలో మారుమ్రోగి పోయింది. ఆ వ్యాసాలు విశేష పాఠకాదరణ పొందాయి. సాక్షి వ్యాసాల రాసిన తర్వాత పిఠాపురం జమీందరు ప్రేరణతో ఇంకా అనేక రచనలు చేశారు పానుగంటి. సారంగధర చరిత్ర, వృద్ధ వివాహము, రాధాకృష్ణ, నర్మదా పురుకుత్సీయము, సరస్వతి, దుష్టప్రధాని, ఆనందనాథ, కల్యాణ రాఘవము, కంఠాభరణము, విజయ రాఘవము, కోకిల, విప్రనారాయణ చరిత్ర, బుద్ధ బోధసుధ, వీరమతి, పూర్ణిమ అందులో ప్రముఖమైనవి. ఆయన రాసిన నాటకాలే పానుగంటి వారి అభినవ కాళిదాసు బిరుదును పొందేలా చేశాయి. తన రచనల వలన తొలినాళ్లలో ఆయన విశేషంగా ధనమార్జించినా, అవసాన దశలో పేదరికానికి, ఋణబాధకు గురవడం గమనార్హం. సంస్థానం అందించే గౌరవ వేతనంపైనే ఆయన ఆధారపడాల్సి వచ్చింది. "నాకెవరును దానధర్మము చేయనక్కర లేదు. తగ్గింపు ధరలకు నూటయాభై సెట్ల పుస్తకాలు యాభై మంది కొని, నా మానుషమును కాపాడినను, నాకు సివిలు ఖైదు తప్పును" అని తన చివరిదశలో ఆ మహా రచయిత వాపోయాడంటేనే అతని పరిస్థితి అప్పుడు ఎలా ఉండేదో అర్థం చేసుకోవచ్చు. ఆ తర్వాత అనారోగ్యం కూడా అతన్ని బాగా కుంగదీసింది. తెలుగు పాఠకులపై చెరగని ముద్ర వేసిన సాక్షి వ్యాసాలను ఆ రోజుల్లో కుర్రకారుతో సహా ఎందరో ఎంతో ఆసక్తిగా చదివేవారు. ఆ రోజుల్లో అవి కలిగించిన సంచలనం అంతా యింతా కాదు. "జంఘాలశాస్త్రి" అనే పాత్ర ముఖతః పానుగంటి వారు సమకాలిక సాంఘిక దురాచారాల మీద, మూఢ విశ్వాసాల మీద పదునైన విమర్శలు చేసేవారు అని నండూరి రామమోహనరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. మృదుమధుర నవార్థభాసుర వచనరచనా విశారదులైన" మహాకవి ఆధునిక కాలమున ఎవరు అని ప్రశ్నించినచో నా ప్రత్యుత్తరము "పానుగంటి లక్ష్మీనరసింహారావు"గారని. .. నిబ్బరమైన పానుగంటి వచనమున కబ్బురపడని గద్యప్రేమికు లుండరని, నాటకములలో కన్యాశుల్కము ఎట్టిదో గద్య రచనములలో సాక్షి అటువంటిదని మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి పేర్కొన్నారు. ఆయన తెలుగు సాహితీ లోకాన్ని విడిచి తిరిగి రాని లోకాలకు పానుగంటి వారు వెళ్లినా, సాక్షి వ్యాసాలు మాత్రం చరిత్రలో చిరస్థాయిగా ఉండి పోయాయి. ఇప్పటికీ తెలుగు విద్యార్థుల పాఠ్యాంశాలలో ఈ వ్యాసాలను ప్రచురించడం ఆయనకు దక్కిన గొప్ప గౌరవమే. సుమారు ఇరవై సంవత్సరాలు ఆయన జీవితం సుఖంగా జరిగింది. ఆ రోజుల్లో దివాణం తరువాత వ్యయానికి వీరి గృహమే అనేవారు. ఆధునిక శ్రీనాథునిగా జీవించారు. ఉద్యోగాల వలన, రచనల వలన విశేషంగా డబ్బు గడించినా దానిని నిలువ చేయడంలో శ్రద్ధ కనపరచ లేదు. ఆధునిక శ్రీనాథుని వలెనే అనుభవించి నన్నాళ్ళూ బాగా అనుభవించి, తుది రోజులలో పేదరికానికి ఋణ బాధకు లోనయ్యారు. మహారాజా వారు బాగా పోషించినా, పంతులుగారికి తుదిదశలో వైషమ్యాలేర్పడి, తమదగ్గర ఏనాడో చేసిన ఋణం కొరకు వారికి ఇచ్చే నూట పదహారు రూపాయల గౌరవ వేతనంలో కొంతభాగం తగ్గించ డానికి ఉత్తర్వులు జారీ చేశారు. వృద్ధాప్యంలో ఆయన అటు ఇటు తిరిగి సంపాదించ లేకపోయారు. చేతికి అందివచ్చిన కుమారులు ఉన్నా వారిని ఉద్యోగాలకు పంపలేక పోయారు. పానుగంటి కవి శేఖరుని దుస్థితి గురించి ఆయన వ్రాసిన లేఖను ఆంధ్రపత్రికలో యర్రవల్లి లక్ష్మీనారాయణ ప్రచురించాడు ... "నాకెవరును దానధర్మము చేయనక్కర లేదు. తగ్గింపు ధరలకు నూటయాభై సెట్ల పుస్తకాలు యాభై మంది కొని, నా మానుషమును కాపాడినను, నాకు సివిలు ఖైదు తప్పును". 1933 నుండి శారీరకంగా, మానసికంగా ఆయన ఆరోగ్యం చెడి పోయింది. 1935 లో పిఠాపురంలో ఉత్సవాలు నిర్వహించి పురజనులు ఘనంగా సన్మానించారు. ఈ ఉత్సవానికి చిలకమర్తి లక్ష్మీనరసింహం అధ్యక్షత వహించారు. పరిస్థితులు మారి, తీవ్ర మనస్తాపంతో ఈయన అక్టోబరు 7న, 1940లో మరణించాడు.

# అనంత మహిమాన్వితం... కార్తీక మాసం



కార్తీకమాసం అన్ని మాసములలో, అత్యంత పవిత్రమైనదిగా భావించ బడుతున్నది. 'న కార్తీక సమో మాస' అని అత్రి మహాముని వచనము. కార్తీక మాసంతో సమానమైన మాసం లేదని అర్థం. కార్తీక మాసంలో చేయదగిన పుణ్య కార్యక్రమాలలో నదీ స్నానం, ఉపవాసం, పురాణ పఠనం, శ్రవణం, దీపారాధనం దీప దానం తులసిమాల ధారణం, సాలగ్రామ పూజ, దైవ పూజ, వన భోజనం మున్నగునవి. వీటిలో విశేష పుణ్య ఫలాలను ఇచ్చేది కార్తీక స్నానం. జ్యోతిష శాస్త్ర ప్రకారం ప్రతి మాస నిర్ణయము ఆ మాసంలో పౌర్ణిమ రోజున వచ్చే నక్షత్రం ఆధారంగా చేయ బడుతుంది. "చంద్రుడు పౌర్ణిమ రోజున కృత్తికా నక్షత్రములో సంచరించే మాసం కార్తీక మాసం". అంబా దులా నితంతీ చ, అభ్రయంతి తథైవ చ, వర్షయంతి చపూణికా చ, షడ్ఏతే కృత్తికా స్మృతా "....అంబా, దులా, నితంతీ, అభ్రయంతీ, వర్షయంతీ, చుపూణికా అనే పేర్లతో పిలవబడే షట్కృత్తికలు కార్తీక మాసమునకు అధిపతులుగా చెప్పబడ్డారు. కృత్తికా నక్షత్రము కృత్తికలకు అధిష్టానము, అగ్ని స్వరూపము. అశ్విన్యాది 27 నక్షత్రములు దేవతలకు ఇంద్రియములుగా చెప్పబడ్డాయి. 'నక్షత్రం దేవమిం ద్రియం అని శృతి. వాటిలో అతి ముఖ్యమైన తేజస్సును దేవతలకు అందించే నక్షత్రం కృత్తికా. అట్టి కృత్తికా నక్షత్రముతో కూడిన పౌర్ణిమాస్య కలిగిన ఈ మాసము కార్తీక మాసముగా, విశేష పుణ్య ఫలదముగా చెప్ప బడింది. చాంద్రమాన రీత్యా ఎనిమిదవ మాసమైన కార్తీకమునకు ఒక విశేష స్థానము కలదు. శరదృతువు ఉత్తర భాగములో వచ్చే కార్తీక మాసము నెల రోజులు పర్వదినాలు గానే భావిస్తారు.

ప్రత్యేకించి కార్తీక శుక్ల ఏకాదశి నుండి పౌర్ణమి వరకు పంచ పర్వాలుగా భావించ బడతాయి. కార్తీక శుద్ధ ఏకాదశి - ఉత్థాన ఏకాదశి ప్రత్యేకత ననుసరించి, ఆషాడ శుద్ధ ఏకాదశి మొదలు కార్తీక శుద్ధ ద్వాదశి వరకు గల నాలుగు మాసములు చాతుర్మాస్య వ్రతముగా చెప్పబడు చున్నవి. మహావిష్ణువు ఆషాడ శుద్ధ ఏకాదశి మొదలు కార్తీక శుద్ధ ఏకాదశి వరకు యోగనిద్రలో ఉండి తిరిగి కార్తీక శుద్ధ ఏకాదశి నాడు ఉత్థానము చెందును. కావున దీనిని ఉత్థాన ఏకాదశి అని కూడా పిలుస్తారు. పీఠాధిపతులు, యతీశ్వరులు, మునులు ఈ వ్రతమును ఎంతో భక్తి శ్రద్ధలతో, ఆహార నియమాలతో చేయడం జరుగు తున్నది. కార్తీక శుద్ధ ఏకాదశి లేదా "ఉత్థాన ఏకాదశీ" లేదా ప్రభోదనైకాదశి" అంటారు. ప్రబోధనైకాదశి నాడు విష్ణుమూర్తి క్షీరాబ్ధి నుండి బయలు దేరి క్షీరాబ్ధి ద్వాదశి, చిలుకు, లేదా మదన ద్వాదశి, యోగిని ద్వాదశి నాడు విష్ణువు...లక్ష్మి, బ్రహ్మ మున్నగు వారితో కలిసి బృందా వనంలో ప్రవేశిస్తాడు. దీనిని క్షీరసాగరాన్ని మథించిన, చిలికిన దినంగా వ్యవహరిస్తారు. అమదేర్ జ్యోతిషీ గ్రంథ ప్రకారం చాతుర్మాస్య వ్రత సమాపన దినం. విష్ణు మూర్తికి ప్రీతిపాత్రమైనది కార్తీక శుద్ధ త్రయోదశి. విష్ణువు శంకరుడిని పూజించిన దినం వైకుంఠ చతుర్దశి. ఇది జాగరణ వ్రతం, ప్రతిమావ్రతం, లింగ వ్రతం, ప్రబోధ వ్రతాలకు ఉద్దీపితమైనది. కార్తీక పౌర్ణమి శివునికి ప్రీతిపాత్రం. ముక్కంటి త్రిపురాసుడిని హతమార్చిన దినం. పార్వతి దేవి పాప పరిహారార్థం శివారాధన చేసిన దినం. బౌద్ధులకు చాతుర్మాస్య వ్రతారంభదినం.

ఇలా ఐదు దినాలను పంచ పర్వాలుగా ఆచరించడం సనాతన సాంప్రదాయాచారం. దేవాలయా లలో మూల విరాట్టుల అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, పూజలు చేస్తారు. భక్తులు ఆలయాల మధ్య గల ఉసిరిక వృక్షం చుట్టూ సాంప్రదాయ ప్రదక్షిణలు ఆచరించి, ఉసిరికలను దానం చేసుకుని కార్తీక దామోదరునికి ప్రత్యేక పూజలొన రిస్తారు. మంగళ స్నానాలాచరించి, దొప్పలలో వెలిగించిన కార్తీక దీపాలను వదిలి పెడతారు.

# జర్నలిస్టులపై వేధింపులు తగ్గవా.. !

జర్నలిజం అంటే ఓ గొప్ప బాధ్యత. జర్నలిస్టు అంటే వాస్తవాలను వెలిసి తీసి ప్రజల ముందుంచే దూత. జర్నలిజం అంటే అక్రమాలకు చెక్ పెట్టే వేదిక. అలాంటి పవిత్రమైన జర్నలిజం వృత్తి ప్రమాదకరంగానే కాకుండా ప్రాణాంతకంగా కూడా మారుతున్నది. జర్నలిస్టులపై హత్యాయత్నాలు, ఆన్‌లైన్ వేధింపులు, బెదిరింపులు, హింస, క్రమంగా పెరుగుతున్నాయి. జర్నలిస్టులపై జరిగిన బహిరంగ నేరాలకు సహితం శిక్షలు పడడం లేదు లేదా విచారణలు ఏండ్ల తరబడి కొనసాగుతూనే ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా 2006-24 మధ్య 1,700 జర్నలిస్టులు హత్య చేయబడ్డారు. వీరిలో 10 శాతం కేసులు కూడా శిక్షలు ఖరారు కాలేదు. నవంబర్ 2009లో ఫిలిప్పీన్స్‌కు చెందిన 'మాగ్విందనావో లేదా అంపటువాన్ ఊచకోత'లో 32 మంది జర్నలిస్టులు/మీడియా కార్యకర్తలు హత్య చేయబడడం ఓ భయంకర రక్త చరిత్ర. 02 నవంబర్ 2013లో ఇద్దరు ఫ్రెంచ్ జర్నలిస్టులు కూడా హత్య చేయబడ్డారు. ఇలాంటి ఘటనలు ప్రపంచవ్యాప్తంగా ప్రతి రోజు జరుగుతూనే ఉన్నాయి.

జర్నలిస్టులు భద్రంగా పని చేస్తున్నారా !

జర్నలిస్టులపై జరిగుతున్న ఇలాంటి పలు భయానక విషయాలన్నింటినీ అధ్యయనం చేసిన ఐరాస 2013లో భావ ప్రకటనా స్వేచ్ఛకు పట్టం కడుతూ 02 నవంబర్‌న ప్రతి ఏటా "జర్నలిస్టులకు వ్యతిరేకంగా నేరాలకు శిక్షార్హతలను అంతం చేసే అంతర్జాతీయ దినం (ఇంటర్నేషనల్ డే టు ఎండ్ ఇంప్యూనిటీ ఫర్ క్రైమ్స్ అగెనెస్ట్ జర్నలిస్ట్స్)" పాటించుట ఆనవాయితీగా మారింది. ఈ ఏడాది 2024 థీమ్‌గా "సంక్షోభాలు, అత్యవసర పరిస్థితుల్లో జర్నలిస్టుల భద్రత" అనే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు.

2వ అతి పెద్ద ప్రింట్/ఎలక్ట్రానిక్ మీడియాగా భారతం:

1780లో "బెంగాల్ గెజిట్" అనబడే తొలి పత్రికను కొల్‌కతాలో ప్రారంభించారు. భారత్‌లో 500లకు పైగా శాటలైట్ చానెల్స్, 70,000లకు పైగా వార్తా పత్రికలు, 3 కోట్లకు పైగా కాపీల సర్కులేషన్లతో రెండవ అతి పెద్ద (చైనా తర్వాత) న్యూస్ పేపర్ మార్కెట్‌తో అనునిత్యం సమాచారాన్ని వితరణ చేసేతున్నారు. 2014 నుంచి నేటి వరకు భారత్‌లో 28 మంది వృత్తి నిబద్ధత కలిగిన జర్నలిస్టుల హత్యలు నమోదు అయ్యాయి. పర్యావరణ/మైనింగ్/ఇసుక మాఫియా/అన్వేషణాత్మక కథనాలకు సంబంధ జర్నలిస్టులు అధికంగా అక్రమార్కుల చేతుల్లో పట్ట పగలే హత్యలకు గురి అవుతున్నారు.

జర్నలిస్టు పెన్నును నొక్కి పడితే అక్రమార్కుల ఆటలకు అంతు ఉండదు. ప్రపంచంలో ఏ మూల ఏ రహస్యం జరిగిన క్షణాల్లో జర్నలిస్టులు పసిగట్టి బహిర్గత పరచడం చూస్తున్నాం. ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టులు అత్యంత సాహసంతో వాస్తవాలను కళ్ల ముందుంచడానికి ఎంతో శ్రమ పడతారు. దుర్మార్గుల మోసాలను పసిగట్టిన జర్నలిస్టులను హత్య చేయడానికి కూడా మాఫియా వెనకాడడం లేదు. 4వ ఎస్టేట్‌గా భావించబడే జర్నలిజం నేడు పలు సవాళ్లను ఎదుర్కొంటూ కొనసాగుతున్నది. నీతి నిజాయితీ, నైతికత కలిగిన సమాజ నిర్మాణానికి జర్నలిస్టులు ప్రధాన భూమికను నిర్వహిస్తున్నారు. ఇలాంటి విలేకరుల వృత్తి నిబద్ధతకు సలాం చేస్తూ, వారిని ప్రోత్సహిద్దాం, సముచితంగా గౌరవిద్దాం.



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## నర్సాపూర్ వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ చైర్మన్



నర్సాపూర్ ,నవంబర్01(వుదయం ప్రతినిధి): మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ, వార్డులోని డ్రైనేజీ పై కప్పు పనులను శుక్రవారం ఉదయం నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎరుకల యాదగిరి, మేనేజర్ మధుసూదన్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, సబ్ ఇంజనీరింగ్ భూపాల్,
వార్డ్ ఆఫీసర్ పరశురాం రెడ్డి, జవాన్ ఎల్లం, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట లో మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి నివాళులు అర్పిస్తున్న నమిల మహేందర్ గౌడ్.



యాదాద్రి భువనగిరి/ రాజాపేట అక్టోబర్ 31 వుదయం ప్రతినిధి: రాజాపేట మండల కేంద్రంలో ఇందిరాగాంధీ విగ్రహానికి గురువారం పూలమాల వేసి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నమిలాడి మహేందర్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ కు గురై పాడి ఆవు మృతి



యాదాద్రి భువనగిరి/ రాజపేట అక్టోబర్ 31 వుదయం ప్రతినిధి: రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో ఉస్టపు కిరణ్ వ్యవసాయ బావి వద్ద గురువారం విద్యుత్ వైర్ కు తగిలి పాడి ఆవు మృతిచెంది0ది. ఆవు సుమారు 80,000 రూపాయలు ఉంటుందని బాధిత రైతు చెప్పారు. పాడావు మృతితో తమ కుటుంబం కష్ట నష్టాలకు గురికానున్నదని ప్రభుత్వం ను ఆదుకోవాలని కోరారు.

# భవనం పూర్తయ్యేదెప్పుడో.?

### ఏండ్లుగా నిలిచిన పనులు కొత్త ప్రభుత్వం పైనే ఆశలు



అనంతగిరి ,నవంబర్01(వుదయం ప్రతినిధి): అనంతగిరి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల ఏళ్లు గడిసిపోతున్నా ఇప్పటివరకు పాఠశాల భవనం పూర్తి కాకపోవడం విమర్శలకు తావిస్తోంది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దీన్ని నిర్మాణం చేపట్టగా వివిధ కారణాలతో పనులు చివరి దశలో ఆగిపోయాయి. తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దీని గురించి పట్టించుకోలేదు ఈ పాఠశాల మరోపక్క నడుపుతున్న సాంఘిక సంక్షేమ హాస్టల్ కూడా కొంత దూరంలో ఉండడంతో విధులు నిర్వహించేందుకు ఇబ్బందికరంగా ఉందని అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన పాఠశాల భవనం నిర్వహించేందుకు బిఆర్ఎస్ హయాంలో శంకుస్థాపన చేశారు ఆ తర్వాత కొంతవరకు పనులు జరిగాయి చివరి దశకు చేరిన తర్వాత గుత్తేదారులకు ఒక్క రూపాయి కూడా నిధులు విడుదలలో జాప్యంతో పనులుఆగిపోయాయ త్వరలో భవన నిర్మాణం చేపట్టే విధంగా ఈ కొత్త ప్రభుత్వంలోనైనా ఈ సమస్య పరిష్కారం అవుతుందని మండల ప్రజలు విద్యాధికారులు గుత్తేదారు వారంతా ఆశలు పెట్టుకున్నారు.


# లండన్ పర్యటన ముగించుకొని వచ్చిన బీర్లకు ఘన స్వాగతం .



రాజపేట, యాదాద్రి భువనగిరి/ అక్టోబర్ 31 వుదయం ప్రతినిధి : లండన్ పర్యటన ముగించుకొని ఇండియాకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు గురువారం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో రాజాపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడీగే పెంటయ్య యూత్ కాంగ్రెస్ రాజపేట మండల అధ్యక్షుడు ఇంజ నరేష్ ,భాను ప్రకాష్ గౌడ్, రామ్ రెడ్డి , బల్ల మహేష్ , గోలి ఉదయ్ కిరణ్ నాయకులు స్వాగతం పలికారు.

# దీపావళి పండుగ సీజన్ కోసం సాంప్రదాయ ఆయుర్వేద కషాయం

డా. గౌతమ్ కృష్ణమూర్తి
డైరెక్టర్, శ్రీవర్మ ఆయుర్వేద హాస్పిటల్




చెన్నై: దీపావళి సీజన్‌లో ఉపయోగించే ప్రముఖ ఆయుర్వేద కషాయం దీపావళి లేహ్యం. దీపావళి సందర్భంగా వివిధ రకాల స్వీట్‌లు మరియు సావరీన్‌తో మనం సంతోషంగా పండుగను జరుపుకొంటున్నప్పుడు, మనం తరచుగా జీర్ణక్రియ సంబంధిత సమస్యలతో బాధపడుతుంటాము. దీపావళి లేహ్యం దీనికి అద్భుతమైన నివారణ. లేహ్యం సహజంగా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మరియు శరీరంలోని టాక్సిన్‌లను బయటకు పంపడంలో సహాయపడుతుంది. దీపావళి అనేది కుటుంబం మరియు స్నేహితులతో గడిపే సంతోషకరమైన సమయం, స్వీట్లు మరియు రుచికరమైన పదార్థాలను ఇచ్చిపుచ్చుకోవడం మరియు అద్భుతమైన ఆహారం యొక్క రుచికరమైన సువాసనలకు పర్యాయపదం! మీరు పండుగ ప్రత్యేకతలను ఆస్వాదించేలా చేయడంలో లేహ్యం చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

దీపావళి లేహ్యం చరిత్ర మరియు సంప్రదాయ వినియోగం

వివిధ సాంప్రదాయ భారతీయ వైద్య విధానాలలో దీపావళి లేహ్యం యొక్క ఉపయోగం చాలా కాలంగా గుర్తించబడింది. తమిళనాడు, కర్ణాటక మరియు కేరళలో, ఈ లేహ్యం దీపావళి సీజన్‌లో తయారు చేయబడుతుంది, దీన్ని యువకులు మరియు పెద్దలు అందరూ తింటారు. పాత రోజుల్లో, జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు, మెరుగైన ఆరోగ్యాన్ని నిర్ధారించడానికి కూడా దీనిని ఉపయోగించారు. పండుగ సీజన్లలో, ఔషధ లేహ్యం కుటుంబ సమేతంగా సంతోషంగా మరియు ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేకుండా ఉండేలా చూస్తుంది.

# సీఎం సహాయ నిధి చెక్కు అందించిన మాజీ ఎమ్మెల్యే జీ.విఠల్ రెడ్డి



నిర్మల్ జిల్లా తానూర్ మండలం నవంబర్ 01 వుదయం విలేఖరి తానూరు మండలంలోని ఝరి (బి) గ్రామానికి చెందిన ఉండేపొడ్. సవిత కు సుమారు 26 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కును భాదిత కుటుంబానికి అందజేయడం జరిగింది. సీఎం సహాయనిధి చెక్కు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకి ముధోల్ మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఝరి బి గ్రామం లో ఎస్టీ ఆదివాసి సంఘం కొరకు కమిటీ హాల్ మంజూరు చేయాలని మాజీ శాసనసభ్యులు విట్టల్ రెడ్డి గారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవిదాస్, దిగంబర్, ఉండేపోడ్ లక్ష్మణ్, నాయకుడు. గైక్వాడ్ సాయినాథ్ ఝరి బి తదితరులు ఉన్నారు.

## బాస్కెట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు గర్ల్స్ హై స్కూల్ విద్యార్థి..



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 01 ( వుదయం ): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 17 బాస్కెట్ బాల్ పోటీలకు ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థి ఉప్పులేటి అభిలాష్ ఎంపికయ్యారు.. ఈనెల 2వ తేదీ నుండి 4వ తేదీ వరకు మహబూబాద్ జిల్లా కేసముద్రంలో జరిగే రాష్ట్రస్థాయి టోర్నమెంటులో ఈ విద్యార్థి పాల్గొననున్నట్లు పాఠశాల పిడి రాధిక తెలిపారు.. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు రామనుజం ఉపాధ్యాయ సంఘ నాయకుడు బోనగిరి దేవయ్య , విద్యార్థి కి ప్రోత్సాహకరంగా దారి ఖర్చులకు ఆర్థిక సహాయం అందించారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజాక్ శ్రీనివాసరెడ్డి కరుణాకర్ రాజేందర్ కుమార్ ఉమారాణి సారా బేగం విద్యార్థిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# యాంటీ నార్కోటిక్ బ్యూరో," సే నో టూ డ్రగ్స్" పోస్టర్ ఆవిష్కరణ

### యువత,విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి ఎస్సై పి.కుశ కుమార్





కొత్తగూడ నవంబర్ 1(వుదయం ప్రతినిధి ):యువత,విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై పి.కుశ కుమార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో యాంటీ నార్కోటిక్ బ్యూరో," సే నో టూ డ్రగ్స్" పోస్టర్ ను ఎస్సై. పి. కుశ కూమార్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్బంగా కార్యక్రమానికి హాజరైన వక్తలు మాట్లాడుతూ ముఖ్యంగా యువత, కాలేజీ విద్యార్థిని విద్యార్థులు తెలిసి తెలియని వయసులో, సమ వయస్కులా ద్వారా డ్రగ్స్ కి అలవాటు పడి బానిసలుగా మారి వారి బంగారం లాంటి భవిష్యత్ ను, చేతులారా సర్వ నాశనం చేసుకుంటున్నారన్నారు
.కావున ఎవ్వరు కూడా డ్రగ్స్ కి అలవాటు పడ కుండా మంచి లక్షణాలను, ఉన్నత విలువలను అలవర్చుకొని భావి భారత మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. మీ మీ పరిసరాలలో డ్రగ్స్ సాగు చేసే వారు, సరఫరా చేసే వారు సేవించే వారు తారస పడినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి కాల్ చేయాలనీ చూచించారు. తదనంతరం కార్యక్రమానికి హాజరై నా అధికారులు, ఉపాధ్యాయులు,ఐకే పి సిబ్బంది, విద్యార్థిని విద్యార్థుల చే "సే నో టూ డ్రగ్స్" ప్రతిజ్ఞ ను యాంటీ డ్రగ్ సోల్జర్ డాక్టర్ పులుసం సాంబయ్య అందరిచే చేయించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ ఎం ఈ ఓ గుమ్మడి లక్ష్మీనారాయణ, జి జె సి ప్రిన్సిపాల్ వెంకన్న,యస్ ఎచ్ ఓ, పోలోజు కుశ కుమార్,లెక్చరర్ కొర్ర పడతయ్య, జోగ సంపత్,ఐ కే పి ఏ పి యం శ్రీనివాస్,వీరాస్వామి, సాంబయ్య, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ కు దీపావళి శుభాకాంక్షలు

### తెలంగాణ ఎస్సీ. ఎస్టి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ. నాయకులు...



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 01 ( వుదయం ): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు హైదరాబాదులో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర కమిటీ నాయకులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈనెల నవంబరు 10 తారీకు నాడు నిర్వహించే తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ప్రథమ మహాసభ కరపత్రాన్ని వారి చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్. పా మేన భీమ్.
భారత్. తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు. కట్కూరి మల్లేష్. రాష్ట్ర కార్యదర్శి. ఆరేల్లి మల్లేష్. ఆర్గనైజింగ్ సెక్రటరీ. మాల సాయిరాజ్. గుండ్ల కుమారస్వామి. ఎలా సంతోష్. తదితర జర్నలిస్ట్ నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి .




ధర్మసాగర్ వుదయం ప్రతినిధి 2024 శుక్రవారం నవంబర్ 01 ధర్మసాగర్ మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను శాసనసభ్యులు కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ధాన్యం ఏ గ్రేడ్ 2,320, బీ గ్రేడ్ 2,300, సన్నరకానికి అదనంగా 500 బోనస్ చెల్లిస్తామన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు 2 లక్షలు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతోందన్నారు. గత ప్రభుత్వాలు ప్రభుత్వపరంగా రావాల్సిన సబ్సిడీలను అందించలేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పు చేసి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీయించిందన్నారు. ఓ వైపు బీఆర్ ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే, మరో వైపు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే 23 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. డిసెంబర్ లో 31 వేల కోట్ల పంట రుణాలు మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు. రైతులు కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోవాలని కోరారు. 2 లక్షల పైన పంట రుణాలు తీసుకున్న వారికి, రెండు లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దానికి కావలసిన మార్గదర్శకాలు కూడా ప్రభుత్వం త్వరలో విడుదల చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ యాదకుమార్, డిసిఒ, ఎంపీడీవో, తహసిల్దార్, పిఏసిఎస్ డైరెక్టర్లు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టళ్ళలో చదివే విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచడం పట్ల హర్షం

**ఇది విద్యార్థుల పోరాట విజయం**

**బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు,మాజీ రాజ్య సభ సభ్యులు ఆర్.కృష్ణయ్య**



హైదరాబాద్,నవంబర్01(వుదయం ప్రతినిధి): రాష్ట్రంలోని హాస్టళ్ళ, గురుకుల పాఠశాల విద్యార్థుల మెస్ చార్జీలను పెంచినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాం. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి – ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు.శుక్రవారం బిసి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఈ పెంపుదల గతం కంటే మంచిగా ఉంది అన్నారు. గురుకులాలు మరియు హాస్టళ్ళలో చదువుకొని 8 లక్షల 50వేల మంది విద్యార్థులకు ఈ పెంపుదల ప్రయోజనం చేకూర్చుతుందన్నారు. కాలేజీ హాస్టళ్ళకు 1500 నుండి 2100, గురుకుల పోస్టళ్ళలో 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు 950 నుండి 1330, 8వ తరగతి నుండి 10వ తరగతి కి 1100 నుండి 1540 పెంచారు. అదే విధంగా కాస్మోటిక్ చార్జీలు పెంపుదల పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేసారు. మంచిగా మెనూ తయారు చేసి పౌష్టిక ఆహారం పెట్టాలన్నారు.రాష్ట్రంలో 295 బీసీ కాలేజీ హాస్టళ్లకు, 321 బీసీ గురుకుల పాఠశాలలకు ఒకదానికి కూడా సొంత భవనాలు లేవు. కేటాయించిన ప్రభుత్వ స్థలాలను కూడా ప్రైవేటు సంస్థలకు, వ్యక్తులకు అధికారులు లంచాలు తిని దారదత్తం చేస్తున్నారు. దొరల కార్లు వెళ్లడానికి మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, కోకా పేట్ లో ప్లై ఓవర్లు, స్కై ఓవర్స్ ను వేలకోట్ల రూపాయలతో వెచ్చించి కడుతున్నారు. కానీ చదువుకొని భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ లు, డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు కావల సిన విద్యార్థులను బందెల దొడ్డిలో పశువులను తొలినట్లు ఒక్కొక్క రూంలో 20 నుంచి 50 మందిని వుంచుతున్నారు. భవిష్యత్ దెబ్బ తీస్తున్నారు. చదువు దెబ్బ తింటుంది. ఆరోగ్యం దెబ్బ తింటుంది. అందుకే సొంత భవనాలు నిర్మించాలని కోరారు.

**మంచి భోజనం పెట్టాలి**

హాస్టల్ విద్యార్థుల మెస్స్ చార్జీలు పెంచినందు వలన వారికి పాత మెనూ ప్రకారం కాకుండా పోషక పదార్థాలు గల ఆహారం పెట్టాలని కృష్ణయ్య కోరారు.అలాగే కాలేజి హాస్టల్ విద్యార్థులకు కూడా నెలకు 500 ప్యాకెట్ మని ఇవ్వాలని కోరారు.ఈ సమావేశం లో బిసి సంక్షేమ సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల సుధాకర్ ముదిరాజ్,బి.సి.విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ప్రేమ - పెళ్లి

మీకు ఎవరైనా నచ్చితే
మనసు విప్పేయండి
ఆలస్యం అమృతం విషం!
చేయి దాటిన తరువాత
వాపోతే ఏమి ప్రయోజనం?
ఎలా ఎలా దాచావో అలవి కాని
అనురాగం ఇన్నాళ్లు, ఇన్నేళ్ళు
అని పాడుకుంటే ఏం వస్తుంది?
అతిపెద్ద చెడు జరిగితే
ఏం జరుగుతుంది?
ఇష్టం లేదని చెప్పేస్తారు
విఫలానికి భయపడకండి
జీవితమే ఒక ఆట
అది సఫలత విఫలతల ఒక బాట
పిల్లల పెళ్లి విషయంలో
అడగడానికి ఊగిసలాటలు, తటపటాయింపులు?
గందరగోళం, అశాంతి, నిద్రలేమి వద్దు
అనవసర బెట్టు పిదప వృధా ప్రయాస
మీరు దూరం జరిగిన కొద్దీ
వారు దగ్గరకి వస్తారు అన్నది తప్పు
వారు వేరొకరి వారయిపోయిన
పిమ్మట వగచితే ఏం ఉపయోగం?
మరచిపోవద్దు జీవిత ప్రాథమికాలు
ఎవరికీ అన్నీ లభించవు
అనుకున్నావని అయిపోవు
అనుకోలేదని ఆగిపోవు
జరిగినదంతా తెలుసుకుని
చేయవలసినదానిని చేయడమే విధి!

సీతా రామ రాజు సనపల

## మెదక్ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



నర్సాపూర్ అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి ) మెదక్ జిల్లా మనోహరబాద్ మండల కేంద్రంలో శుక్రవారం మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండలం అధ్యక్షులు మల్లేష్, వెల్దుర్తి మండలం అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, సుధీర్ కుమార్ గౌడ్, యాదగిరి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం



అనంతగిరి (వుదయం నవంబర్ 01) తెలంగాణా శబరిమల గా పేరు గాంచిన అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో 19,వ రోజు అన్నదానంఇట్టి ,కార్యక్రమానికి అఖిలభారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి భక్త బృందం వారు దాతలుగా వ్యవహారించినారు,కార్యక్రమం లో చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య, జగిని ప్రసాద్,ఐతనబోయిన వెంకటేశ్వర్లు,గాదం శ్రీను, జంగా శ్రీను,,వంగాల వెంకటేశ్వర్లు, దండు రమేష్ తదితరులు,మరియు ఈరోజు సుమారుగా 350 మందికీ పైగా అయ్యప్ప లు పాల్గొన్నారు...

## బీసీ జాగృతి సేన ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



జన్నారం,నవంబర్ 1(వుదయం విలేకరి) జన్నారం మండల కేంద్రంలో గురువారం రోజున సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జాగృతి సేనా మండల అధ్యక్షులు రఘువర్మ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ తొలి హెూంశాఖ మంత్రిగా పనిచేశారని, ఆయనను ఉక్కుమనిషిగా కూడా పిలుస్తారని, దేశానికి ఆయన ఎన్నో సేవలు అందించారని అన్నారు. అనంతరం బీసీ నాయకులు మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్,29 జీవో రద్దు,రాజకీయ రిజర్వేషన్,బీసీ జనాభా కుల గణన తదితర విషయాల్లో ప్రభుత్వం వెంటనే చొరవ చూపి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక చేయూత

### –చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూతనందించిన మిత్ర బృందం



రామకృష్ణాపూర్ /నవంబర్ 01 (వుదయం ప్రతినిధి)రామకృష్ణాపూర్ కు చెందిన పూర్ణానంద్ కుమార్ సింగ్ ( సీనియర్ పాత్రికేయుడు)గత నెలలో అనారోగ్యంతో కన్నుమూసారు. కుమార్ సింగ్ కూతురు,కొడుకు చదువుల కోసం రామకృష్ణాపూర్ సింగరేణి హై స్కూల్ (1991-1992) 10వ తరగతి చదివిన అతడి చిన్ననాటి స్నేహితులు(క్లాస్మేట్స్) అందరు కలిసి 1,40,000 రూపాయలు గురుదాస్ చేతులమీదుగా అందించారు.

# జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను ఎటువంటి తప్పులు లేకుండా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 01( వుదయం ):జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను ఎటువంటి తప్పులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.

శుక్రవారం జగిత్యాల జిల్లాలోని చిలుకవాడ, పోచమ్మ వాడ, అరవింద్ నగర్, మల్యాల మండలం కొడిమ్యాల్ మండలం పుడూర్ లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని కలెక్టర్ పరిశీలించారు. గ్రామాల్లో అధికారులు ఇచ్చిన మ్యాప్ ఆధారితంగా నాలుగు జోన్లుగా విభజించి, అధికారులు సమన్వయంతో సమగ్ర కుటుంబ సర్వేను ఎటువంటి తప్పులు లేకుండా పక్కాగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే అయిన ప్రతి ఇంటి గోడ పైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ వారికి కేటాయించిన బ్లాకులలోని ప్రతి కుటుంబానికి సంబంధించి షెడ్యుల్ పార్టీ %×డ××% లలోని 75 ప్రశ్నలతో కూడిన కుటుంబ వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. ప్రతి ఇంటిలోని వారితో గౌరవంగా, హుందాగా వ్యవహరించి, ప్రతి కుటుంబం నుండి స్పష్టత కల్గిన, నిజాయితీతో కూడిన సమాధానాలను సేకరించాలని, ఈ సర్వే యొక్క ప్రధాన ఉద్దేశం పై ప్రజలకి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారంలోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. ప్రభుత్వము సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్ణీత సమయము లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు,

ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు సుధన్, జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, మెప్మా ఏ. ఓ. శ్రీనివాస్, తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ డాక్టర్ అభయ ఘటనపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలి

### పీ వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్



. భద్రాచలం నియోజకవర్గం ,నవంబర్01(వుదయం ప్రతినిధి): గత రెండు నెలల కిందట కోలకత్తాలోని ఆర్ జె కార్ హాస్పిటల్ లో జరిగిన అభయ ఘటనపై సుప్రీంకోర్టు సిబిఐ సోద్యం చూస్తున్నారు. దోషులను శిక్షించకుండా కాపాడే మార్గం ఎంచుకుంటున్నారు దీనిని ఖండిస్తూ భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్ టియు కేంద్రకమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా చర్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రైనీ నర్స్ లు, వర్కర్స్ లతో ప్రచారం నిర్వహించడం జరిగింది. అనంతరం ఏ ఐ టి ఎఫ్ ఆల్ ఇండియా ట్రైబల్ పోరం జిల్లా నాయకులు గొంది ముయ్యన్న అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో పి వై ఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ముసలి సతీష్ మాట్లాడుతూ మానవత దృక్పథంతో రోగులకు సేవ చేయాలని ఉద్దేశంతో వైద్య వృత్తిని నమ్ముకుని సేవ చేస్తున్న అభయ పై కొంతమంది యాజమాన్యం వారి దోపిడీని ఎక్కడ బయటపెడుతుందోనని భయంతో అతి దారుణంగా కిరాతకంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆ ఘటనకు కారకుడైన ప్రిన్సిపల్ మరి కొంతమందిని వదిలిపెట్టి అక్కడ ఉండే ఒక మందు తాగే యువకుడిని కేసులో ఇరికించి చేతులు దులిపేసుకోవాలని చూస్తుందని వారన్నారు. ఈ ఘటన మరవకముందే కేరళ,అయోధ్య లాంటి ప్రాంతాలలో పారిశుధ్య కార్మికులపై కూడా అత్యాచారాలు దాడులు చేస్తూ హత్య చేస్తున్నారని వీటిని దృష్టిలో పెట్టుకొని సుప్రీంకోర్టు పనిచేస్తున్న పని ప్రదేశంలో మహిళలకు రక్షణ కల్పించాలని మహిళా రక్షణ చట్టం తీసుకురావాలని పి వై ఎల్ కోరుతున్నాం. అలాగే అభయ ఘటనలో దోషులైన వారిపై సిబిఐ సత్వరమే విచారణ చేసి సుప్రీంకోర్టుకు కేసు అప్పగించి దోషులకు శిక్ష పడే విధంగా చేయాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు అన్నారు. దేశ అభివృద్ధిలో మహిళలే ప్రధాన కీలకం కానీ ఆ మహిళలకు రక్షణ లేకుండా పోతుందని వారన్నారు. ఈ దేశానికి ఒక మహిళ రాష్ట్రపతిగా ఉంది అయినా మహిళల పట్ల రక్షణ చట్టాలు రావడంలేదని నిర్ణయాలను చట్టాలు వచ్చినా అవి నిరుపియోగంగా మారే పరిస్థితి కనిపిస్తుంది ఉన్నవాడికి చట్టాలు వాళ్లకు చుట్టాలు అనే రీతిలో ఉన్నాయని వారన్నారు. కార్మిక మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించాలని పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ మరియు ట్రైనీ నర్సులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి,సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

- మహనీయులు ఆశయాలు కొనసాగిస్తాం-
- మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి




రాయపర్తి (వుదయం ప్రతినిధి ) : మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతదేశ తొలి మహిళా ప్రధాని,ఉక్కు మహిళ, భారతరత్న, స్వర్గీయ ఇందిరాగాంధీ 39వ వర్ధంతి ఆ మహనీయురాలు మన దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ, తదనంతరం భారతదేశ రూప శిల్పి,దేశ సమగ్రత కోసం ఎంతగానో కృషిచేసిన భారత తొలి ఉప ప్రధాని స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ 148 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి చిత్రపటానికీ పుష్పాంజలి ఘటించి, జన్మదిన వేడుకలను పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా "రవీందర్ రెడ్డి" మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి, బ్యాంకుల జాతీయకరణతో దేశ రాజకీయాల్లో సంచలనాలు సృష్టించిన ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయమని, దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని, ప్రజా ప్రయోజనాల పై దృష్టిసరించి ఉక్కు మహిళగా పేరుగాంచారని కొనియాడారు, మహనీయుల ఆశయాలను కొనసాగిస్తా%శీ% అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,మండల ఉపాధ్యక్షులు భూక్యా సమ్మయ్య, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు,


మండల యూత్ అధ్యక్షులు ఎండీ మహమూద్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ , ,ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ శ్రీనివాస్,ఎస్సీ అధ్యక్షులు చిర్ర మల్లయ్య,కిసాన్ సెల్ అధ్యక్షులు నాగేశ్వరరావు,రాయపర్తి టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్ ,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీ టిడిపి సభ్యత్వ నమోదు

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం






పినపాక నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలో టిడిపి కనుమరుగవుతున్న తరుణంలో ఆ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ లో తిరిగి అధికారాన్ని చేజిక్కించుకోవడంతో ఆ పార్టీ పూర్వ వైభవాన్ని మరల పొందేలా అడుగులు వేస్తోంది. అందుకు నిదర్శనంగా తెలంగాణలో తమ ఉనికిని చాటుకోవడం కోసం భారీ ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా పినపాక నియోజకవర్గం బూర్గంపాడు మండలంలోని సారపాక పట్టణంలో కర్రీ మాధవి లత ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సారపాకలో విశేష స్పందన లభిస్తుందని పేర్కొన్నారు.

టిడిపి సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షల ఇన్సూరెన్స్ వర్తిస్తుందనితెలియజేశారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ సభ్యత్వం చేయడానికి కృషి చేస్తున్నట్లుగా పేర్కొన్నారు.

పినపాక నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత కార్యక్రమం అంగరంగంగా వైభవంగా ప్రారంభమైందని తాత మాధవి లత పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టీ టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాజ్య హింసకు,బూటకపు ఎన్కౌంటర్ వ్యతిరేకంగా అమర వీరుల వారోత్సవాలు

### సిపిఐ(యం ఎల్) సీ పీ రెడ్డి పార్టీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్



సంగా రెడ్డి ,నవంబర్01(వుదయం ప్రతినిధి): భూమి భుక్తి విముక్తి కోసం తమ అమూల్యమైన ప్రాణాలను సైతం త్యాగం చేసి బూటకపు ఎన్కౌంటర్,వివిధ సందర్భంలో పీడిత ప్రజల పక్షాన నిలిచి ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరుల సంస్మరణ సభ లు నవంబర్ 1 నుండి 30 వరకు దేశ వ్యాప్తంగా నిర్వహించాలని సీపీఐ( యం ఎల్) సీపీ పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ పిలుపు నిచ్చారు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపినీలకు, కషాయి కరణకు మద్దతు పలుకుతూ దేశం లో అశేష ప్రజానీకానికి కనీస మౌ లికా హక్కులను కలరస్తు ప్రజలను జీవించే హక్కుల నుండి దూరం చేస్తూ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఆదివాసీ ప్రజలను కందీ షికులుగా మారుస్తూ కేవలం ,బ్రాహ్మణీయ,హిందూ,సనాతన ధర్మం పేరుతో రాజకీయాలు నడిపిస్తున్న మోడీ ,విధానాలను తిప్పి కొట్టాలని కోరారు. దండకారణ్యం లో ఉన్న అపారమైన మూడి సరుకు దోచుకోవడం కోసం ,అడివి బిడ్డలను అడ్డం పెట్టుకొని మావోయిస్టు పేర్లతో ఆదివాసీలను కాల్చి చంపుతున్నారు , ఈ రాజ్యహింసలను వ్యేతిరే కేంచే వారిని అర్బన్ నక్సలైట్ పెర్ల మీద జైలో పెడ్తూ, దేశం లో అప్రకటిత యుద్ధ 0 కొనసాగిస్తున్నది. ఈ దళారి ,దోపిడీ, పాలక వర్గాలకు వ్యేతి రేకంగా దోపిడీ రహిత సమసమాజం కోసం అమరులు చూపినా దారిలో విప్లవ ఐక్య ఉద్యమాలు నిర్వహించాలన్నారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పార్టీ నాయకులు రామన్న, రియాజ్,పద్మ ,రాజునాయక్ తదితరాలు పాల్గొన్నారు

## మిషన్ భగీరథ అధికారులపై మున్సిపల్ చైర్మన్ వీరన్న సంచలన వ్యాఖ్యలు..



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ / వుదయం ప్రతినిధి, డోర్నకల్ మున్సిపాలిటీ లో 20, రోజుల నుంచి మిషన్ భగిరథ వాటర్ రాకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ వాంగుడోత్ వీరన్న, మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వాంగుడోత్ వీరన్న, మాట్లాడుతూ..మిషన్ భగీరథ వాటర్ రావడంలేదని గత 20, రోజుల నుంచి సంబంధించిన అధికారులకు చెప్పిన పట్టించుకోకపోకపోవడంతో మున్సిపల్ చైర్మన్ వాంగుడోత్ వీరన్న,సంచలన వ్యాఖ్యలు చేశారు.. రేపు మిషన్ భగీరథ వాటర్ రాకపోతే మిషన్ భగీరథ పైపులు పగలగొడతానని నాకు ప్రజా క్షేత్రంలో కేసులు కొత్తేమీ కాదని ఆయన అన్నారు.. ఇప్పటికైనా అదికారులు స్పందించాలి లేకపోతే డోర్నకల్ పట్టణ ప్రజలకు మున్నేరు నుంచి ఫిల్టర్ చేసిన మంచి నీరు సరఫరా చేస్తానని తెలిపారు..

## సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన డిఆర్డిఏ పిడి



జన్నారం,నవంబర్ 1(వుదయం విలేకరి) గ్రామాలలో సమగ్ర సర్వేను సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా డిఆర్డిఏ పీడీ,జన్నారం మండల ప్రత్యేక అధికారి కిషన్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున జన్నారం మండలంలోని పొనకల్ గ్రామంలో గల గాంధీనగర్ లో నిర్వహిస్తున్న కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన అంశాలను పరిగణలోకి తీసుకుంటూ సిబ్బంది సర్వే చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పొనకల్ ఈవో రాహుల్,ఏపీఎం రవీందర్,ఏపిఓ బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధికారులపై ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే.



కాగజ్ నగర్,నవంబర్1,(వుదయం ప్రతినిధి) : హైదరాబాద్ పట్టణంలోని అరణ్య భవనంలో ప్రిన్సిపల్ చీఫ్ కాన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ ఆర్ఎం డోబ్రియాల్ ని సిర్పూర్ సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు శుక్రవారం రోజున కలిసారని తెలిపారు. ఈ సందర్భంగా వారికి ఫిర్యాదు పత్రాన్ని అందజేస్తూ సిర్పూర్ రేంజ్ ఆఫీసర్, రెబ్బెన సెక్షన్ ఆఫీసర్ ఇద్దరూ కలిసి సిర్పూర్ మండలానికి చెందిన ఏడుగురు రైతుల పై థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలకు గురి చేశారని తెలిపారు. వెంటనే రేంజర్ మరియు సెక్షన్ ఆఫీసర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల సోమవారం నుండి సిర్పూర్ నియోజక కేంద్రంలో రైతులతో కలిసి నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించారు. సిర్పూర్ నియోజకవర్గంలో ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలకు దాష్టీకాలకు అంతేలేకుండా పోతుందని, అడ్డగోలు అవినీతి అక్రమ సంపాదనకు మరిగి రైతుల దగ్గర నుంచి లక్షలకు లక్షలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పిసిసిఎఫ్ వెంటనే సమగ్ర విచారణ జరిపి బాధితులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారని ఎమ్మెల్యే చెప్పారు.

## 18 సంవత్సరాల నిండిన వారందరూ ఓటర్లుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలి



జన్నారం,నవంబర్ 1(వుదయం విలేఖరి) 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులు తమ పేర్లను ఓటర్లుగా నమోదు చేసుకోవాలని డిఆర్డిఓ పి.కిషన్ అన్నారు.శుక్రవారం రోజున జన్నారం పట్టణంలోని ఏ ఆర్ ఎస్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటు హక్కు ప్రాముఖ్యతను కళాజాత బృందంచే పాటల రూపంలో తెలియజేశారు.అనంతరం డిఆర్డిఏ పీడీ కిషన్ మాట్లాడుతూ గ్రామాలలోకి కొత్తగా వచ్చినవారు,గ్రామం నుండి వెళ్లిపోయిన వారు, నిరక్షరాస్యులు,ఓటర్ కార్డులో ఏమైనా తప్పులు ఉంటే సవరణల చేసుకోవాలని సూచించారు.అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ కి కూడా అర్హులైన వారందరూ తప్పకుండా తమ పేర్లను నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజ మనోహార్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ సతీష్,అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ కుల గణన పై అవగాహన సదస్సు

మండల తాహసిల్దార్ ఎం శ్రీనివాస్



రాయపర్తి నవంబర్ 1 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బీసీ కుల గణన పై అవగాహన సదస్సులు లో మండల తహసిల్దార్ ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉ పాధి, రాజకీయ అభివృద్ధి చెందాలని కుల గణన పై మండల ప్రజా పరిషత్ కార్యాలయం అధికారులకు అంగన్వాడి టీచర్లకు కారోబార్లకు వివో లకు ఏఎన్ఎం ఆశ వర్కర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి కిషన్ , ఏవో గుమ్మడి వీరభద్రం, ఎంపీ ఓ ప్రకాష్, ఏపిఎం కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి నరసయ్య ,అంబేద్కర్, శాంతి రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీలో ప్రవేశానికి ఈ నెల 15 లోగా ఆన్లైన్లో దరఖాస్తు చెసుకోవాలి.

కాగజ్ నగర్,నవంబర్1,(వుదయం ప్రతినిధి): డా బీ ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ లో ఆన్లైన్ ద్వారా ప్రవేశం పొందడానికి గాను ఇంటర్ లేదా తత్సమాన అర్హత కలిగిన విద్యార్థులు ఈ నెల 15 లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని,ఈ మేరకు యూనివర్సిటీ అడ్మిషన్ తేదీ పొడిగించిందని, విద్యార్థులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని, అలాగే 2019-2023 సంవత్సరంలో అడ్మిషన్ తీసుకున్న 2వ, 3వ సంవత్సరం విద్యార్థులు తమ ట్యూషన్ ఫీజ్ కూడా 15 లోగా చెల్లించాలని కాగజ్ నగర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, కళాశాల కో ఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ శుక్రవారం రోజున ఒక ప్రకటన లో తెలియ చేసారు. ఇతర వివరాలకు 9494314314, లేదా 7382929651, 9866398678 లను సంప్రదించాలని సూచించారు.

## కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండాలి

ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు ప్రసన్న ప్రసాద్



రాయపర్తి నవంబర్ 1 (వుదయం ప్రతినిధి): అసంఘటిత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు పనస ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వికాస్ హై స్కూల్ ఆవరణలో ఏఐటియుసి 105 వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ నుండి వికాస్ హై స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏఐటీయూసీ నాయకులు బోట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ అని అన్నారు. అసంఘటిత కార్మికులైన హమాలి, ఆటో భవన నిర్మాణ, పెయింటింగ్ కార్మికులకు ఇలాంటి కార్మిక చట్టాలను అమలు చేయడం లేదని అన్నారు. అన్ని రంగాల అసంఘటిత కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాలను, బోర్డులను ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంజయ్య,కుమారస్వామి, చందు రవి, వెంకన్న, నిమ్మల రాజు,సమ్మయ్య, సాయిలు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కిషన్ రెడ్డికి జాతీయ సేవా రత్న అవార్డు

- నేడు హన్మంకొండలో ప్రధానం
- అంజలీ మీడియా చైర్మన్ కూచన రాజు వెల్లడి

జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 01 ( వుదయం )అంజలీ మీడియా గ్రూపు ,అందరి టీవీ 10 వ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని కాకతీయ పురస్కారాల పేరిట ఏర్పాటు చేసిన అవార్డుకు జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి ఎంపికయ్యారని అంజలి మీడియా చైర్మన్ కామిశెట్టి రాజు, ఆర్గనైజర్ కూచన నాగజ్యోతిలు తెలిపారు.




రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారిని ఎంపిక చేశామని అందులో మాజీ సర్పంచ్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి చేస్తున్న సామాజిక సేవలను గుర్తించామని ఆయనతో పాటు జగిత్యాల జిల్లానుండి మరో ఐదుగురు అవార్డులు అందుకొనున్నారని వారు చెప్పారు.జగిత్యాలలో శుక్రవారం రాజు, నాగజ్యోతిలు వివరాలు వెల్లడించారు.

జిల్లాలోని బుగ్గారంకు చెందిననక్క రాజు ఆధ్యాత్మిక, రంగంలో విశిష్ట సేవాలందిస్తున్నందున ఆయనకు కాకతీయ మహానంది అవార్డు,ట్రక్ సింగర్ మాన్యం రవికుమార్,ఆపదలో ఉన్నవారికి రక్త దానాలు చేయిస్తూ,తాను చేస్తున్న చింత సుధీర్, వైద్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్న కోరుట్లకు చెందిన గాండ్ల మధురిమ,జగిత్యాలకు చెందిన పడాల మమత, రక్తదానాలు చేయించడంలో ధాతలను ప్రోత్సహిస్తున్న కోరుట్ల గణేష్ లు అవార్డులు తీసుకుంటున్నారని వివరించారు.హన్మంకొండలోని నెరేళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో

నేడు అవార్డులను ప్రముఖులచే ప్రధానం చేయనున్నామని రాజు, నాగజ్యోతిలు వివరించారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనాన్ని బీసీ వసతి గృహానికి కేటాయింపు

మంచిర్యాల ఎమ్మెల్యే... ప్రేమ్ సాగర్ రావు.





లక్షెట్టిపేట నవంబర్01: (వుదయం ప్రతినిధి)పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను బీసీ వసతి గృహానికి కేటాయించమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు శుక్రవారం ఆదేశించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ. ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి సౌకర్యలతో ముప్పై పడకలు ఏర్పాటు చేస్తూ పూర్తి స్థాయి సిబ్బందిని నియమించి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను కూడా బిసి వసతి గృహానికి కేటాయిస్తున్నామని అన్నారు. ఇందులో నూట ఎనభై మంది విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో వసతి ఏర్పాటు చేసి ఈనెల 20వ తేదీ నుండి హాస్టల్ పనులు ప్రారంభమౌతాయని అన్నారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీపడభోమని ఆయన స్పష్టం చేశారు.. అలాగే మండలంలో ఫైర్ స్టేషన్ లేనందున త్వరలో నే మున్సిపాలిటీ లో ఫైర్ స్టేషన్ తీసుకచ్చే ఏర్పాట్లు చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, జిల్లా ఆర్జీఫీస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు పూర్ణచందర్ రావు, మండల అధ్యక్షులు పింగళి రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, వార్డ్ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# న్యుడేమోక్రాసి కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ

**భూమి కోసం భుక్తి కోసం దేశ విముక్తి కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయాలపై పోరాడుదాం:న్యూడెమొక్రసీ**

**బైక్ ర్యాలిగా అంబేద్కర్ సెంటర్ వరకు చేరుకొని సంస్మర్ణ సభ**



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 01 (వుదయం ప్రతినిధి)భారత విప్లవోద్యమంలో ఎందరో అమరవీరులు భూమికోసం భుక్తి కోసం దేశ విముక్తి కోసం అనేకమంది కమ్యూనిస్టు విప్లవకారులు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారు వారి ఆశయాలకై పోరాడాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అన్నారు.పాల్వంచలో ఈరోజు అమరవీరులను స్మరిస్తూ కార్యాలయం వద్ద జండా ఆవిష్కరణ చేసుకొని బైక్ ర్యాలీగా అంబేద్కర్ సెంటర్ చేరుకొని సంస్కరణ సభ నిర్వహించుకోవడం జరిగింది.ఈ సభకు మంకెన వెంకటేశ్వర్లు,అధ్యక్షత వహించగా గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ నక్సల్బరి, శ్రీకాకుళం గోదావరిలో పోరాటాలు మొదలుకొని నేటిదాకా అనేకమంది భారత విప్లవ అగ్రశ్రేణి నాయకులు మెరికల్లాంటి కార్యకర్తలు ఎందరో ఈ నవంబర్ నెలలోనే ప్రతిఘటన పోరాటంలో అమరులైనారు.అందులో చంద్రపుల్లారెడ్డి,సత్యనారాయణ సింగ్,దేవులపల్లి వెంకటేశ్వరరావు,భత్తులు వెంకటేశ్వరరావు,తరిమెల నాగిరెడ్డి,చార్ మజుందార్,కోళ్ల వెంకయ్య,జెసిఎస్ ప్రసాద్,నీలం రామచంద్రయ్య శ్రీపాద శ్రీహరి,ఎల్లన్న,లింగన్న, బాటన్న,కోటన్న,దొరన్న లాంటి అందరూ అమరవీరులు ఈ విప్లవద్యమంలో తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారు ఉన్నత చదువులు చదువుకొని పేదల బతుకులు మారాలని దున్నేవాడికే భూమి దక్కాలని పనిచేయని వారి చేతుల్లో కాదు చేసేవాడి చేతిలో ఉత్పత్తి సాధనాలు ఉండాలని ఆశయ సాధన కోసం అనేకమంది అమరవీరులు తమ కుటుంబాలను వదిలి ఈ విప్లవజ్యంలో ప్రాణ త్యాగం చేశారు. దేశంలో కొనసాగుతున్న అర్థవలస,అర్థ భూస్వామ్య దోపిడీ వ్యవస్థను కూకటివేలతో సహా కూల్చివేయకుండా ప్రజల ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు పరిష్కారం కావు అనేది ఆచరణ రుజువు చేసింది.ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు సాగిస్తూనే ఉండాలి. ఆ క్రమంలోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న కొత్త చట్టాలు ఏవైతే ఉన్నాయో వాటిని వ్యతిరేకిస్తూ ప్రజా హక్కులను,పౌర హక్కులను కాపాడుకోవాలని ఊప,పిడి దేశద్రోహం లాంటి కేసులను ప్రశ్నించే గొంతుకులపై,మీడియాపై పోరాడే శక్తులపై పెట్టకుండా ఆ చట్టాలను ఎత్తివేయాలని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన సంరక్షణ నియమాల పేరుతో ఆదివాసీలను అడవుల నుండి గెంటి వేయడం కోసం కనీసంపద దోచుకోవడం కోసం ఈ చట్టాలను తీసుకువచ్చిందని వీటన్నింటి వ్యతిరేకిస్తూ పోరాడాలని వారు పిలుపునిచ్చారు.

ఏ ఆశయ సాధన కోసం అనేకమంది అమరవీరులు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారు నేడు కేంద్ర ప్రభుత్వం అవే విధానాలతోటి మరల బ్రిటిష్ ప్రభుత్వాన్ని తలపిస్తూ కొత్త చట్టాలను తీసుకువస్తూ ప్రజలని ప్రజా హక్కులను పౌర హక్కులను ఎత్తివేస్తుందని ఆ కోణంలో అమరవీరుల ఆశయాల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వై శ్రీను,కే నరసింహారావు,ఎన్ భాస్కర్,మల్లేష్,కొమ్ము నాగయ్య,వెంకటేశ్వర్లు,కృష్ణ,సంపత్ కుమార్,రమేష్,రామస్వామి,భీమ,వెంకన్న,నరేష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కొనుగోలు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

-పరారీలో విక్రేత...

ఎల్కతుర్తి నవంబర్ 1(వుదయంప్రతినిది)ఎల్కతుర్తి: గంజాయి కొనుగోలు చేస్తున్న ఓ యువకుడిని ఎల్కతుర్తి పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో శుక్రవారం రొజునఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ పులి రమేష్ వివరాలు వెల్లడించారు. వారి కథనం ప్రకారం.. ఎల్కతుర్తి ఎస్సై గోదరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఎల్కతుర్తి మండలం గుంటూర్ పల్లి క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం వెహికల్ చెక్ చేస్తుండగా, రోడ్డు పక్కన కారు, బైక్ పై ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా కనిపించారు. పోలీసులు వారి వద్దకు వెళ్లగా, కారులో ఉన్న ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన రొడ్డబోయిన శ్రీధర్ అనే వ్యక్తి పారిపోయాడు. బైక్ పై ఉన్న యువకుడిని పోలీసులు పట్టుకున్నారు. అతడిని హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం శంభునిపల్లికి చెందిన ఇరువాల అన్వేష్ (22) కులం అరేగా గుర్తించారు. అతడి వద్ద తనిఖీ చేయగా, 100 గ్రాముల ఎండు గంజాయి లభ్యమైంది. కారులో తనిఖీ చేయగా 100 గ్రాముల గంజాయి కనిపించింది. శ్రీధర్ నుండి గంజాయి కొనుగోలు చేసి రోజూ సేవిస్తున్నట్లు అన్వేష్ అనే వ్యక్తి వెల్లడించాడు. కారు, బైక్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. అన్వేష్ ను అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించినట్లు సీఐ వెల్లడించారు. గంజాయి విక్రయిస్తున్న దామెర గ్రామానికి చెందిన రొడ్డబోయిన శ్రీధర్ కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. గంజాయి కొనుగోలు చేస్తున్న యువకుడిని చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై గోదరి రాజ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సారంగపాణి, కానిస్టేబుల్ తిరుపతిని సీఐ అభినందించారు. సమావేశంలో కానిస్టేబుల్ బక్కయ్య, రాజు, నిరంజన్, రంజిత్, వలీ, స్వరూప పాల్గొన్నారు.



నిందితున్ని కారు ను చుపిస్తూ న్న సిఐ పులి రమేష్ ఎస్ ఐ రాజ్ కుమార్

## ఊరుకొండ మండలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం





ఊర్కొండ ,నవంబర్01(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా జిల్లా ఊరుకొండ మండలం , ఊరుకొండ పేట గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ ఇబ్రహీం ప్రారంభించారు. ఊరుకొండ మండలం అన్ని గ్రామాలలో పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో ప్రారంభించారు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఈరోజు నుండి మూడు రోజులపాటు ఎన్యూమరేటర్లచే ఇండ్ల గుర్తింపు ప్రక్రియను ప్రారంభించడం జరిగింది. ఇండ్ల గుర్తింపుకు కావలసిన సామాగ్రిని ఎన్యూమరేటర్ బ్లాక్ వారీగా పంచాయతీ కార్యదర్శులకు, ఎన్యూమరేటర్లకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తో పాటు శ్రీ రాంకోటి, తహసీల్దార్, శ్రీ శీనయ్య, డిప్యూటీ తహసీల్దార్, శ్రీ రవికుమార్, %వీూబూ%, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీఓ ఊర్కొండ.

## నర్సాపూర్ మున్సిపల్ సిబ్బందికి చీరల పంపిణీ



నర్సాపూర్ అక్టోబర్ 1(వుదయం ప్రతినిధి ) మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో ఉప్పరి సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కూతురైన అంగన్వాడి టీచర్ అన్నపూర్ణ నర్సాపూర్ మున్సిపల్ సిబ్బందికి చీరలను శుక్రవారం నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మధుసూదన్, కౌన్సిలర్ సంఘసాని సురేష్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సల్ల మురళి, మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడి టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయునికి ఘన సన్మానం



పెద్దపల్లి జిల్లా: నవంబర్, 1, (వుదయం) ప్రతినిధి, కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో డీఎస్సీ 2024 ద్వారా ఉపాధ్యాయునిగా నియమితుడైన పెగడపల్లి గ్రామానికి చెందిన అసంపెల్లి మహేందర్‌కు ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్ పాల్గొని మహేందర్‌కు సాలువా కప్పి సత్కరించారు. అనంతరం వారు మహేందర్‌కి అభినందనలు తెలియజేస్తూ, విద్యార్థులకు ఉత్తమ బోధన అందించి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఒక ఉపాధ్యాయుడు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాడని, మహేందర్ తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో యు.ఎస్.ఎఫ్.ఐ పెద్దపల్లి జిల్లా రామగల్ల సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎనగంట రవి, శ్రీనివాస్, దర్శనాల రాజు, నర్సు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా దీపావళి పండుగ వేడుకలు.



ఖానాపురం నవంబర్ 1 వుదయం ప్రతినిధి.మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని దీపావళి పండుగ వేడుకలను కుటుంబ సమేతంగా దేవాలయాలను సందర్శించి సాయంత్రం ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించి సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు కుటుంబ సమేతంగా టపాకాయలు పేల్చి సంతోషంగా దీపావళి పండుగను జరుపుకున్నారు.

# ప్రగతి మెలోరి స్కూల్ ను సీజ్ చేయాలి...

## : మాజీ బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్




కుత్బుల్లాపూర్, నవంబర్ 1,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్, సర్వే నెంబర్ 149, ప్రగతి మెలోరి ఇంటర్నేషనల్ హైస్కూల్ ఈ విద్యా సంవత్సరానికి (2024-2025) ఎలాంటి విద్యాశాఖ నుండి అనుమతులు పొందకుండానే, స్కూల్ని ప్రారంభించడం, అడ్మిషన్లు తీసుకోవడం ఇంత జరుగుతున్న విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం బహు విడ్డూరంగా ఉన్నదని ఎన్ఎంసి మాజీ బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూలు అనుమతులు లేకుండా ప్రారంభించడం చట్టం విరుద్ధమైతే, కనీసం భవన్ నిర్మాణం కూడా ఇప్పటివరకు పూర్తి కాలేదని హెచ్ ఎం డి ఎ నుంచి స్కూల్ భవనానికి అనుమతులు తీసుకున్న ప్రగతి మెలోరి ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం పూర్తి చేయకుండానే హెచ్ఎండిఏ నుంచి బిల్డింగ్ అక్యుపెన్సీ, ఫైర్, ట్రాఫిక్ ఎన్ఓసిలు పొందకుండానే స్కూలు ప్రారంభించి ఎలా నడిపిస్తున్నారని అనుమతులు లేకుండా స్కూలు ప్రారంభించి నడిపించడం నిర్మాణ దశలోనే స్కూల్ తరగతులు నిర్వహించడం వల్ల పిల్లల భద్రతపై పెను ప్రమాదం కలదని, ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు, హెచ్ఎండిఏ అధికారులు తక్షణమే స్కూల్ నిర్మాణం పూర్తయ్యేదాక సీజ్ చేయాలని, అనుమతులు లేకుండా నిర్మాణం పూర్తి కాకుండా అడ్మిషన్లు తీసుకొని అక్రమణగా స్కూలు ప్రారంభించిన ప్రగతి మెలోరి ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం పై కేసు నమోదు చేసి ఇప్పటికే చదువుతున్న పిల్లలకి పక్కనే ఉన్న ప్రగతి స్కూల్ కి బదిలీ చేయాలని డీఈఓ, హెచ్ ఎం డి ఎ అధికారులకు ఫిర్యాదు చేశామని సతీష్ పేర్కొన్నారు.

# బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎస్కే లాల్ సాబ్.



ఖానాపురం నవంబర్ 1 వుదయం ప్రతినిది. మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన అంబాటి రమాదేవి ఇటీవలే అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకొని తిరిగి ఇంటికి వచ్చిన బాధితురాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్కే లాల్ సాబ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక కృషితో బాధ్యురాలికి సీఎం సహాయ నిధి నుంచి మంజురైన 13,500 ల రూపాయల విలువ గల చెక్కును బాధితురాలి భర్త అంబాటి శ్రీనివాస్ కు అందజేసినట్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిటాల రామారావు, ఎస్ కే యాకూబ్, రాగం వెంకన్న, పరిటాల సోమేశ్వర్ రావు, బోదల శ్రీనివాస్, పరిటాల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా రాములుయాదవ్ ఏకగ్రీవం.

## జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్.



ఖానాపురం నవంబర్ 1 వుదయం ప్రతినిధి. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా మారబోయిన రాములుయాదవ్ ను ఏకగ్రీవంగా నియమించి నియామక పత్రాన్ని అందజేసినట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న బీసీ కులస్తులను చైతన్య పరచడం కోసం బీసీల అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తిని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎంపికను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు రాములుయాదవ్ ను నియమించి నియామక పత్రమును అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికైన రాములుయాదవ్ మాట్లాడుతూ బీసీ కులస్తుల కోసం బీసీ సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తిగా నన్ను గుర్తించడం సంతోషంగా ఉందని తెలుపుతూ నా నియామకానికి సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి నందగిరి రజనీకాంత్, నియోజకవర్గ అధికార ప్రతినిధి కోడి అశోక్ యాదవ్, డు గంద్రాతి శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు శివరాత్రి ఎల్లస్వామి, ఓర్సు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట గ్రామంలో అమానుష ఘటన

## అత్త మామల పై దాడి చేసిన అల్లుడు



ఎండపల్లి, నవంబర్ 1 (వుదయం విలేఖరి): అత్త మామలపై దాడి చేసి తీవ్రంగా గాయపరచిన ఘటన మండలంలోని కొత్తపేట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు కొత్తపేట గ్రామానికి చెందిన కోడి స్రవంతికి అదే గ్రామానికి చెందిన కోడి చిరంజీవితో వివాహం కాగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరగుతున్నాయి. ఈ క్రమంలో స్రవంతి స్థానిక పోలీస్ స్టేషన్ లో తన భర్త బంధువులు వరకట్న వేధింపులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేసి కొన్ని రోజులుగా అదే గ్రామంలోని తన తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. ఇదే క్రమంలో మంగళవారం ఉదయం తన భర్త కోడి చిరంజీవి మద్యం సేవించి తన బంధువులతో కలిసి తల్లిదండ్రులు,అన్న దమ్ములు కూతురు పై విచక్షణారహితంగా కర్రలతో దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయనీ తెలిపారు. స్థానికులు హుటాహుటిన క్షత గాత్రులని ప్రైవేట్ అంబులెన్సు సహాయంతో కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన పై స్రవంతి బంధువులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ చేసినట్లు ఎస్సై ఉమా సాగర్ తెలిపారు. ఈ ఘటన పై దాడి వీడియోలు వెలుగులోకి రావడం, సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడంతో విచక్షణారహితంగా దాడి చేసిన అల్లుడు చిరంజీవిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# శనివారం విద్యుత్ అంతరాయం

అలంపూర్ నవంబర్ 1 (వుదయం ప్రతినిధి)శనివారం నాడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పవర్ ట్రాన్స్ఫార్మర్ -1 నిర్వహణ పని చేయబడుతుంది. అయిజ పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియా, మద్దిగుంట, ఎస్సీ కాలనీ, మాలపేట, కంఠంపేట, రంగు పేట, గాంధీచౌక్, దుర్గానగర్, కోట్ల వీధి, మున్సిపల్ ఆఫీస్ రోడ్డు, మండల పరిధిలోని బింగిదొడ్డి, జడదొడ్డి ఏరియాలలో పవర్ సప్లై ఉండదు. కావున వినియోగదారులు అందరు సహకరించగలరని ఏడిఈ గోవిందు, ఏఈ నరేందర్ తెలిపారు.

# జిల్లా ఎస్పి టి. శ్రీనివాసరావును ని కలిసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు



గద్వాల నవంబర్ 1 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నీలి శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటి సారిగా జిల్లా ఎస్పీ టీ. శ్రీనివాసరావు ని శుక్రవారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వై.శ్యామ్ సుందర్, లైబ్రేరియన్ రామాంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు



ఎండపల్లి,నవంబర్ 01 (వుదయం విలేఖరి): బైకు ప్రమాదంలో యువకునికి తీవ్రగాయాలైన ఘటన గురువారం మండలంలోని ఉండేడ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ కు చెందిన నాగిర్ల వంశీ (24), గుండ శ్రీనివాస్ అనే యువకులుఉండేడ గ్రామంలోని తన బంధువుల వద్దకు వెళ్లి వేమునూర్ మెయిన్ రోడ్డు వైపు తిరిగి వస్తున్న క్రమంలో ముంజపల్లి గ్రామం నుండి ఉండేడ ఎక్స్ రోడ్డు కు వెళుతున్న బైక్ ను వెనుక నుండి ఢీకొనగా బైక్ అదుపు తప్పి పక్కనే ఉన్న కాలువలోకి దూసుకు వెళ్ళింది . ఈ ఘటనలో వంశీ తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 అంబులెన్సు కి సమాచారం అందించగా 108 సిబ్బంది ఆరే సతీష్, పైలట్ సాన శ్రీనివాస్ లు ఘటన స్థలానికి చేరుకొని క్షత గాత్రునికి ప్రధమ చికిత్స అందించి 108 అంబులెన్స్ లో కరీంనగర్ లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బసంత్ నగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మట్టి టిప్పర్లకు జరిమానా

గుమ్మడిదల ,నవంబర్01(వుదయం ప్రతినిధి): మండలంలోరాత్రిపూట అక్రమంగా మట్టిని తరలిస్తున్న నాలుగు టిప్పర్లను గుమ్మడిదల పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు పట్టుకున్న నాలుగు టిప్పర్లను తాసిల్దార్ ముందు హాజరు పరిచారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గుమ్మడిదలలో మట్టి తరలిస్తున్న వాహనాలపై తాసిల్దార్ విచారణ జరిపి ఒక్కో టిప్పర్ కు 25వేల రూపాయల చొప్పున నాలుగింటికి లక్ష రూపాయల జరిమానా విధించారు. ఎట్టి పరిస్థితుల్లో అక్రమంగా మట్టి తరలింపు ప్రక్రియలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బదిలీ ఆర్డీవో ని సన్మానించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, నవంబర్ 01 (వుదయం ప్రతినిధి):ఇటీవలి బదిలీల్లో ఖమ్మం రెవిన్యూ డివిజనల్ అధికారిగా పనిచేస్తూ, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా బదిలీపై వెళ్లిన జి. గణేష్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సన్మానించి, జ్ఞాపిక ను అందజేశారు. ఎన్నికలు, వరదల సందర్భంగా సమర్థవంతంగా పనిచేసి, ఉత్తమ సేవలు అందించారని, ఖమ్మం ఆర్డీవోగా గణేష్ అందించిన సేవలను కలెక్టర్ కొనియాడారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, డిఆర్వో రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, కలెక్టరేట్ ఏవో అరుణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు తదితరులు ఉన్నారు.

# సర్వే సిబ్బందికి కిట్లు అందజేత

బోథ్, ,నవంబర్01(వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మతంగా చేపట్టనున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సిబ్బందికి కిట్లను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సర్వే సిబ్బందికి కమిషనర్ సివీఎన్ రాజు, డివైఎస్ఓ వెంకటేశ్వర్లు కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుమతులు లేని భవన నిర్మాణలపై చర్యలు తీసుకోండి...

## : అతీష్ బాబు బీజేవైఎం జిల్లా కార్యదర్శి



కుత్బుల్లాపూర్, నవంబర్ 1,(వుదయం ప్రతినిధి ),దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేటలో యదేచ్ఛగా అనుమతి లేని అక్రమ భవన నిర్మాణాలు గ్రామపంచాయతీ అనుమతితో ఎలాంటి మున్సిపాలిటీ నియమ నిబంధనలు పాటించకుండా కట్టడాలు జరుపుతున్నారు. అక్రమ కట్టడాలపై టౌన్ ప్లానింగ్ చైన్ మాన్లు అధికారులకుకు సరైన సమాచారం ఇవ్వకపోవడం ద్వారా అనుమతులు లేని అక్రమ కట్టడాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఇప్పటికైనా దుండిగల్ మున్సిపల్ కమిషనర్ మల్లంపేటలో జరుగుతున్న అక్రమ కట్టడాలపై దృష్టిసారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, స్థానిక మున్సిపల్ కిందిస్థాయి సిబ్బంది అక్రమార్కులకు సహకరిస్తూ టౌన్ ప్లానింగ్ అధికారులకు తప్పుడు సమాచారం ఇస్తూ అక్రమ కట్టడాలకు దగ్గరుండి సహకరిస్తున్నట్టు తెలుస్తుందని జిల్లా కలెక్టర్ దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేటలో జరుగుతున్న అనుమతి లేని నిర్మాణాలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కలెక్టర్ టౌన్ ప్లానింగ్ సిబ్బందితో మల్లంపేట సందర్శించినచో ఎన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయో ప్రత్యక్షంగా తెలుస్తుందని, మల్లంపేటలో మున్సిపల్ చట్టాలు అమల్లో లేకపోవడం శోచనీయం అని మల్లంపేటలో అక్రమ కట్టడాలు యదేచ్ఛగా కొనసాగడానికి ప్రత్యేకంగా దుండిగల్ మున్సిపల్ అధికారులు సహకరిస్తున్నారని అక్రమనిర్మాణాలపై దృష్టి సారించి చట్టపరమైన చర్యలకు ఆదేశించాలని డిమాండ్ చేసారు.

# పేపర్ మిల్లు నిరంతర కార్యకలాపాలు, సమస్యలను పరిష్కరించడానికి కలెక్టర్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు

కాగజ్ నగర్,నవంబర్1,(వుదయం ప్రతినిధి) : సిర్పూర్ పేపర్ మిల్లు యొక్క నిరంతర కార్యకలాపాలను నిర్ధారించడానికి సమస్యను పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రి అధ్యక్షతన ఏడుగురు సభ్యుల ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని ఒక కమిటీ ఏర్పాటు చేసినట్లు మిల్లు యాజమాన్యం శుక్రవారం రోజున ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా పరిశ్రమలు వాణిజ్య ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాసనసభ వ్యవహారాల మంత్రి సిర్పూర్ పేపర్ మిల్లు యొక్క నిరంతర కార్యకలాపాలను నిర్ధారించడానికి సమస్యను పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రి అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు చేశారు. ఏడుగురు సభ్యుల కమిటీలో పోలీసు సూపరిడెంట్ పరిశ్రమల జాయింట్ డైరెక్టర్ జిల్లా రవాణా అధికారి జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ నోడల్ ఆఫీసర్ కం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, జనరల్ మేనేజర్ జిల్లా పరిశ్రమల జిల్లా పరిశ్రమల అధికారి ఈ కమిటీలో ఉంటారని పేర్కొన్నారు. ఎస్పీయం మేనేజ్మెంట్ కమిటీ యొక్క రాజ్యాంగాన్ని స్వాగతిస్తూ కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. సరుకు రవాణా ఖర్చును సరైన శాస్త్రీయ పద్ధతిలో లెక్కించాలని తద్వారా అందరికీ న్యాయం జరుగుతుందని యజమాన్యం భావిస్తుందని అంతవరకు జిల్లాకు చెందిన లారీ యజమానులు తుమ్మ రమేష్ మొబైల్ నెంబర్ 9490140489 ని సంప్రదించాలని తెలిపారు. తద్వారా వారి ట్రక్కులను ఉంచడానికి యజమాన్యం స్వాగతిస్తుందని అర్హులైన లారీ యజమానులు ఎవరు అయినా తమ ఆదాయానికి అంతరాయం లేకుండా వ్యాపారం చేసే అవకాశం కోల్పోకూడదు అని యజమాన్యం కోరుకుంటుంది ప్రకటనలో తెలిపింది.

# సర్వే వివరాలతోనే పథకాలు.. ఇంటింటి సర్వేకు ప్రజలందరూ సహకరించాలి

## జెడ్పి మాజీ చైర్ పర్సన్ ఇంచార్జీ సరితమ్మ



గద్వాల నవంబర్ 1 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 6వ తేదీ నుంచి చేపట్టబోయే ఇంటింటికి సమగ్ర సర్వే సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులాల సర్వే కు రాష్ట్ర ప్రజలంతా సహకరించాలని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పత్రిక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో రాహుల్ గాంధీ ఎన్నికలలో ఇచ్చిన మాట మేరకు ఈ జరుగుతున్న ఈ సర్వేను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. ఈ సర్వే రాబోయే కాలంలో అన్ని రకాల పథకాలను లబ్ధిదారులకు అందించేందుకు ఒక మెగా హెల్త్ చెకప్ మాదిరిగా ఉపయోగపడుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఈ సర్వేలో సమాచారం సేకరిస్తున్నవారు, సమాచారం తెలుపుతున్నవారు ప్రతి తెలంగాణ బిడ్డ ఈ సర్వేలో భాగస్వాములు కావాలని సరితమ్మ కోరారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు, ఎస్సీ, ఎస్టీ పౌరులతో పాటు ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ అవకాశాలపై ప్రణాళికలు రచ్చించి వాటిని అమలు చేయడం నిమిత్తం ఈ సర్వే కోసం ఫిబ్రవరిలోనే శాసనసభలో సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానం చేసిందని అన్నారు. ఎన్నికలకు ముందు కర్మాటక సీఎం సిద్దరామయ్య సమక్షంలో కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఇంటింటికి సమగ్ర సర్వే చేపట్టాలని రాష్ట్ర క్యాబినెట్ శ్రీకారం చుట్టిందన్నారని తెలిపారు.

# ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే చేయాలి

## మునిసిపల్ కమిషనర్ నరేష్ బాబు



నాగర్ కర్నూల్ నవంబర్ 01(వుదయం ప్రతినిధి( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే చేయాలని మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మునిసిపల్ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే పై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సర్వే ద్వారా సేకరించిన సమాచారాన్ని ప్రభుత్వానికి సరైన వివరాలను రోజువారిగా అందజేయాలని సూచించారు. కుటుంబ వివరాలు కొన్ని కోడ్ సంఖ్యలో రాయాల్సి ఉంటుందని ప్రతి అంశం యొక్క కోడును స్పష్టంగా అర్థం చేసుకొని నమోదు చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. నవంబర్ 1, 2 వ తేదీల్లో ఇంటింటికి స్టిక్కర్లు అతికించే కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. కుటుంబ సభ్యులు వెల్లడించిన వివరాలను మాత్రమే నమోదు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మేనేజర్ అబ్దుల్ సలాం తో పాటు సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు మరియు వార్డ్ ఆఫీసర్ల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఛాయాచిత్రంగా ట్రైబల్ బోనాల ఫోటో రాజుకు దక్కిన గౌరవం




జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 01(ప్రుదయం ప్రతినిధి): ఉత్తమ ఛాయాచిత్రంగా ట్రైబల్ బోనాల ఫోటో తీసిన ఫోటోగ్రాఫర్ పంతకానిరాజుకు అరుదైన దక్కిన గౌరవం దక్కింది జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన ఫోటోగ్రాఫర్ పంతకాని రాజు తీసిన ఫోటో ట్రైబల్ బోనాలు ఉత్తమ ఛాయాచిత్రం అవార్డుకు ఎంపికైంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, సృజనాత్మక,సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్, ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా సహకారంతో నిర్వహించిన ఫోటో కాంటెస్ట్ లో ఈ అవార్డు రాజుకు లభించింది.వరల్డ్ ఫోటోజర్నలిజండే నవంబర్ 1 సందర్భంగా నిర్వహించిన పోటీలో ఆదివాసీ గిరిజన జాతర బోనాలు ఛాయాచిత్రానికి దక్కిన గౌరవానికి,ఫోటో జర్నలిజం డే రోజున జర్నలిజం చిత్రానికి ఈ అవార్డు రావడం గర్వంగా ఉందని,తనకు సహకరించిన ఈ ప్రాంత పాత్రికేయ మిత్రులకు,ఫోటో జర్నలిస్టులకు, సహచరులకు పంతకానిరాజు ధన్యవాదాలు తెలిపారు. పంతకాని రాజు తీసిన ఫోటోలకు నేషనల్ స్థాయిలో గతంలో 6 అవార్డులను దక్కించుకోవడంతో పాటు తను తీసిన ట్రైబల్ బోనాల ఫోటో ఉత్తమ ఛాయాచిత్రం అవార్డుకు ఎంపిక కావడంతో మండలంలోని ప్రజలు రాజును అభినందిస్తున్నారు.

# నవంబర్ 1 నుండి 9 వరకు అమర వీరుల సంస్మరణ సభలను గ్రామ గ్రామాన జరపండిలి

**-సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడం పాక శ్రీశైలం**



కొత్తగూడ నవంబర్ 01(ప్రుదయం ప్రతినిధి ):నవంబర్ 1 నుండి 9 వరకు అమర వీరుల సంస్మరణ సభలను గ్రామ గ్రామాన జరపలాని కోరుతూ సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం,వరంగల్ ఏరియా కమిటీ ముద్రించిన వాల్ పోస్టర్స్ ను శుక్రవారం మండల కేంద్రం లోని స్థానిక పాలడుగు క్రిష్ణ స్మారక భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడం పాక శ్రీశైలం మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం విప్లవోద్యమంలో అమరులైన వీరులకు జోహార్లు అర్పిస్తూ నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సభలను సమావేశాలను గ్రామ గ్రామాన విస్తృతంగా జరపాలని పిలుపునిచ్చారు.

దోపిడీ అసమానతలు లేని సమ సమాజం కోసం అహర్నిశలు శ్రమించి వారి చివరి శ్వాస వరకు పీడిత ప్రజల పక్షాన నిలబడి పోరాడిన అమరుల ఆశయ సాధనకై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ నాయకులు బుర్కా బుచ్చి రాములు, పసునూరి రాజమల్లు, మద్దెల వెంకటేష్, విజయ, బంగారి లక్ష్మణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# నేడు హనుమకొండ లో ప్రజాభిప్రాయ సేకరణ

**-ఇంచార్జి జిల్లా కలెక్టర్ దివాకర**

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 01(ప్రుదయం ప్రతినిధి): తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు నవంబర్ 2వ తేదీన అంటే నేడు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అన్ని వర్గాల ప్రజల సమగ్ర సమాచార సేకరణపై ప్రజాభిప్రాయ సేకరణ జరుపనున్నట్లు ఇంచార్జి జిల్లా కలెక్టర్ దివాకర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలోని బిసి, యం.బి.సి, ఎస్.సి, ఎస్టీ,
ఓ బి.సి మరియు మైనారిటీ కులాలకు చెందిన ప్రతినిధులు వ్యక్తిగతంగా కానీ సంస్థ తరుపున కానీ కులాలలో ఉన్నటువంటి సమస్యలు రాజకీయ, సామాజిక, ఆర్థికపరమైన అభ్యర్థనలు, సలహాలు మరియు ఆక్షేపణలను కమిషన్ చైర్మన్ లేదా సభ్య కార్యదర్శి పేరిట బహిరంగ విచారణ రోజున 6 సెట్ల కాపీలతో పాటు 20/- రూపాయలు నాన్ జ్యుడీషియల్ స్టాంపు పేపరు
అఫిడవిట్ తో సమర్పించి ప్రత్యక్ష విచారణకు హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో హాజరు కావలసినదిగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ దివాకర తెలిపారు.

# రాజపేటలో సాంప్రదాయంగా లక్ష్మీ పూజలు.



యాదాద్రి భువనగిరి/రాజపేట, అక్టోబర్ 31 ప్రుదయం ప్రతినిధి : రాజపేట మండలంలో సోమవారం లక్ష్మీ పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా జరుపుకున్నారు .దీపావళి పండుగ రోజే లక్ష్మీ పూజలు ఈసారి జరుపుకోవడం విశేషం. ఈ సందర్భంగా వ్యాపారస్తులు తమ దుకాణాలను అందంగా అలంకరించుకొని లక్ష్మీ పూజల కార్యక్రమాన్ని జరుపుకున్నారు.

బ్రాహ్మణులచే పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయంగా జరుపుకొని మిఠాయి పంపిణీ కార్యక్రమాన్ని తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు.

అనంతరం తమ దుకాణాల ముందు బాణాసంచాన్ని కాల్చి సంబరాలు చేసుకున్నారు లక్ష్మీ పూజల విశిష్టతను బ్రాహ్మణులు తెలిపారు.

# ప్రభుత్వ కార్యాలయాలకు ఫర్నిచర్ బహుకరణ



కోదాడ రూరల్ అక్టోబర్ 1(ప్రుదయం ):కోదాడ మండల పరిధిలోని చిమిర్యాల గ్రామానికి చెందిన రావు రంగయ్య మూడవ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి లక్ష్మి కోదాడ ప్రభుత్వాసుపత్రి, రూరల్ టౌన్ పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో ఆఫీస్ , చిమిర్యాల గ్రామపంచాయతీ కి విజిటింగ్ చైర్ లను బహుకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామచందర్ రావు రావూరి లక్ష్మమ్మను శాలువాతో సత్కరించారు.

# ఎమ్మెల్యే అనుచరులు తీరు మార్చుకోవాలి

**-మావోయిస్టు పార్టీ కోల్‌బెల్ట్ కార్యదర్శి పేరిట లేఖలు కలకలం**



బెల్లంపల్లి, నవంబర్01 (ప్రుదయం ప్రతినిధి): మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో మావోయిస్టు ల లేఖలు కలకలం రేపాయి. స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుమార్ అనుచరులు వారి తీరు మార్చుకోవాలని లేఖలో పేర్కొన్నారు. భూ కబ్జాలు, గూండాయిజం మానుకోవాలని హెచ్చరించారు. లేకపోతే ప్రజల చేతుల్లో శిక్షలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. మావోయిస్టు పార్టీ కోల్‌బెల్ట్ కార్యదర్శి పేరిట లేఖలు కలకలం రేపాయి. దీంతో వారు భయాందోళనకు గురవుతున్నారు. విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అసలు ఈ లేఖలు నిజమేనా? ఎవరైనా కావాలనే మావోయిస్టుల పేరిట రాశారా? అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.

# బిజెపి పార్టీలో చేరిన మాజీ జెడ్పిటిసి



లక్షెట్టిపేట నవంబరు 1:(ప్రుదయం ప్రతినిధి)లక్షెట్టిపేట మాజీ జెడ్పిటిసి ముత్తె సత్తయ్య బిజెపి పార్టీలో చేరారు. శుక్రవారం రోజున మధ్యాహ్నం కరీంనగర్ లో కేంద్ర హెూం సహాయక శాఖామంత్రి బండి సంజయ్, మంచిర్యాల బీజేపీ అధ్యక్షులు రఘునాథరావు లు మాజీ జెడ్పిటిసి ముత్తె సత్తయ్య కు బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. అనంతరం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి మాట్లాడుతూ... మండలం, పట్టణంలో పార్టీ బలోపేతానికి కృషిచేసి రాబోయే ఎన్నికల్లో సత్తా చాటేలా కృషి చేస్తామని తెలిపారు.

# కాల్వపల్లి లో కుల గణన సర్వే డిపిఓ ఆకస్మికతనికి.



యాదాద్రి భువనగిరి/రాజాపేట నవంబరు 1 (ప్రుదయం ప్రతినిధి): రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలో కొనసాగుతున్న కులగనన సర్వే ను శుక్రవారం డిపిఓ, రాజపేట మండల ప్రత్యేక అధికారిని సునంద ఆకస్మికంగా సందర్శించారు. సర్వే చేస్తున్న వారికి తగు సూచనలు సలహాలు అందజేశారు. వారి అనుమానాలను నివృత్తి చేశారు. ఎంపీ ఓ కిషన్, రాజపేట మండల యువజన విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంజన్ నరేష్, గ్రామపంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది, అంగన్వాడీ టీచర్ తదితరులు వెంట ఉన్నారు

# కమ్మ సంక్షేమ సంఘ వనభోజన కరపత్రం ఆవిష్కరణ



కార్తీక మాస వనభోజన మహెూత్సవాలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. నవంబర్ 10వ న ద్వారకుంట ఇండస్ట్రియల్ ఏరియా మామిడి తోటలో కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం వనభోజన మహెూత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వనమహెూత్సవానికి నియోజకవర్గ వ్యాప్తంగా కమ్మ సామాజిక వర్గం సోదరులు హాజరుకావాలని కోరారు. వనభోజన మహెూత్సవం ఆత్మగౌరవంతో నిర్వహించుకుని సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలుద్దామని పిలుపునిచ్చారు. కోదాడ నియోజకవర్గం తోపాటు మేళ్లచెరువు మండలం, పరిసర గ్రామాల్లో నివసించే కమ్మ సహెూదరులు కూడా హాజరుకావాలని కోరారు. ఈ సమావేశం లో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు పోటు కోటేశ్వరరావు ,చుండూరు వెంకటేశ్వరరావు , నలజాల శ్రీనివాసరావు , కర్రీ సుబ్బారావు, రావెళ్ల కృష్ణారావు, సాతులూరి హనుమంతరావు ,వేమూరి విద్యాసాగర్, చావ హరినాథ్, భాగం కోటయ్య, లైటింగ్ ప్రసాద్, గద్దె వెంకటయ్య, చుండూరు ప్రసాద్, పొందూరి రమేష్, గోర్తి దినేష్ ,ముత్తవరపు రామారావు ,ముత్తవరపు కోటేశ్వరరావు ,నల్లపునేని కృష్ణారావు, దండా వీరభద్రం, సాదనేని అప్పారావు ,ఒక్క వంతుల శ్రీనివాసరావు ,గద్దె రఘు, మల్లెల పుల్లయ్య ,తాళ్లూరి శేషగిరిరావు, చుండూరి విద్యాసాగర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# డెలివరీ కోసం వస్తే తల్లి బిడ్డలను శవంగా అప్పగించారు..

**-హాస్పటల్ నందు బంధువుల ఆందోళన.**
**-డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే ప్రాణాలు పోయాయి అంటున్న బంధువులు.**




భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 01 (ప్రుదయం ప్రతినిధి) పొడియం దినేష్ తన భార్య పేరు మోతి తన భార్యను డెలివరీ కోసం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు డాక్టర్స్ తన భార్యను డెలివరీ చేస్తానని చెప్పి ఉదయం 9 గంటలకు ఆపరేషన్ థియేటర్ కి తీసుకపోవడం జరిగినది దినేష్ భార్య ను ఆపరేషన్ చేసి తన బిడ్డను శవంగా ఇచ్చారు. దినేష్ డాక్టర్ ని ఏమైంది నా బిడ్డకు అని ప్రశ్నించగా ఆరోగ్య పరిస్థితులు బాగోలేనందున చనిపోయాడు అని సమాధానం చెప్పారు. తరువాత నా భార్యకి ఎలా ఉంది అని దినేష్ అడగగా క్షేమంగా ఉంది అని డాక్టర్ సమాధానం ఇచ్చారు. కొంత సమయం గడిచిన తర్వాత సాయంత్రం 4:00 గంటలకు దినేష్ యొక్క భార్యను కూడా శవంగా అప్పజెప్పడం జరిగినది. ఒక గిరిజన ఆదివాసి బిడ్డలను ఇలా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ల నిర్లక్ష్యము వాళ్ల ప్రాణాలు తీసింది కాబట్టి ఆ రోజున ఏ డాక్టర్ అయితే ఉన్నారో వాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని హాస్పటల్ యజమాన్యంపై కూడా చర్య తీసుకోవాలని మరియు దినేష్ యొక్క కుటుంబానికి న్యాయం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారికి భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చెయ్యడం జరిగింది.

# ఘనంగా ఎఐటీయుసి ఆవిర్భావ దినోత్సవం



లక్షెట్టిపేట, నవంబర్ 1:(ప్రుదయం ప్రతినిధి):ఎఐటియుసి 105 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం లక్షెట్టిపేట మార్కెట్ యార్డ్ లో సివిల్ సప్లై హమాలీ కార్మిక సంఘం ఆద్వర్యంలో ఎఐటియుసి జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఐటియుసి మండల కార్యదర్శి కేతిరెడ్డి రమణారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎఐటియుసి మండల కార్యదర్శి కేతిరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ. కార్మిక హక్కుల సాధన కోసం పోరాటంలో ముందుండి,చారిత్రిక త్యాగాలు చేసింది ఎఐటియుసి అని గుర్తు చేశారు. దేశంలో కార్మిక చట్టాలు ఎఐటియుసి పోరాట ఫలితంగా ఏర్పడ్డాయని,అటువంటి పోరాట చరిత్ర కలిగిన ఎఐటియుసి ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షుడు బైరి రాజన్న, తిప్పని సత్తన్న,చింతల ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనం.



. 2024 శుక్రవారం నవంబర్ 01 ధర్మసాగర్ (ప్రుదయం ప్రతినిధి): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో 03-11-2024 రోజున హైదరాబాదులో తలపెట్టిన డి.ఎస్.పి కార్యకర్తల మహాసమ్మేళన మొదటి ప్లీనరీ కార్యక్రమం. సంబంధించిన కరపత్రాల ఆవిష్కరణ అంబేద్కర్ స్టాచ్యూ ప్రాంగణంలో మండల అధ్యక్షులు గంగారపు ఎల్ల స్వామి మహరాజ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 90% ఉన్నటువంటి బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ లా రాజ్యాధికారం కోసం అనునిత్యం సామాజిక చైతన్యంతో తెలంగాణ రాష్ట్రంలో పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ కావున నవంబర్ 03వ తేదీన జరగబోతున్నటువంటి డి.ఎస్.పి కార్యకర్తల మహాసమ్మేళన కార్యక్రమాన్ని బీసీ, ఎస్సీ, ఎస్టీ ,మైనార్టీ ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కొట్టే యేశోబు మహారాజ్ డి.ఎస్.పి నాయకులు మాదాసి కుమారస్వామి మహారాజ్, మండల కార్యదర్శి కొట్టే బిక్షపతి మహారాజ్ మొదలగువారు పాల్గొనడం జరిగింది.

# ప్రారంభమైన ఇంటింటి సర్వే...

**-ఇంటింటి సర్వేలో భాగంగా స్టిక్కర్ల అంటివేత...**
**-13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్**




కోరుట్ల నవంబర్ 01(ప్రుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 13వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేలో భాగంగా ఈరోజు ఇంటింటికి తిరుగుతూ స్టిక్కర్లను అతికించడం జరిగింది ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇంటింటి సర్వేలో భాగంగా శుక్రవారం స్టిక్కర్లు అంటి వేయడం జరుగుతుందన్నారు.

కావున ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈకార్యక్రమంలో స్థానిక అవార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ తో పాటు ఆర్డీవో ఎల్ జీవాకర్ రెడ్డి తహసీల్దార్ ఇట్యాల కిషన్ మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆర్ఐ రాజేందర్ వాడు సూపర్వైజర్ టిపిఎస్ ప్రవీణ్ కుమార్ వార్డు ఆఫీసర్ జగ్గల్ల రమేష్ ఆర్పి వనిత వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి.



కోదాడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఖమ్మం క్రాస్ రోడ్ లో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన మహనీయురాలని దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ డిసిసి ఉపాధ్యక్షులు పారా సీతయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు గంధం యాదగిరి, కోటిరెడ్డి, డేగ శ్రీధర్, పాలూరి సత్యనారాయణ,బాగ్దాద్, బాజాన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్



## బీపీఎల్ వ్యవస్థాపకుడు నంబియార్ కన్నుమూత



ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ బీపీఎల్ వ్యవస్థాపకుడు టీపీజీ నంబియార్(95) కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలు కారణంగా గురువారం తెల్లవారుజామున బెంగళూరులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా ఆరోగ్యం బాగోలేదని.. ఈ కారణం చేతనే నంబియార్ చనిపోయినట్లు కుటుంబ సభ్యులు ప్రకటించారు. ఈ మేరకు నంబియార్ అల్లుడు, బీజేపీ నేత రాజీవ్ చంద్రశేఖర్ ఎక్స్ ట్విట్టర్ ద్వారా తెలియజేశారు. బీపీఎల్ అనేది.. భారతదేశంలో ఎలక్ట్రానిక్స్ వస్తువుల్లో ఒక బ్రాండ్. ఎన్ని కంపెనీలు వచ్చినా.. నేటికీ బీపీఎల్‌కి మంచి ప్రజాదారణ ఉంది. బీపీఎల్ అంటే బ్రిటీష్ ఫిజికల్ లేబొరేటరీస్. నంబియార్ తొలుత యూఎస్, యూకేలో సుదీర్ఘ కాలం పని చేశారు. అటు తర్వాత భారత్‌లో నమ్మకమైన ఉత్పత్తులను అందించాలన్న ఉద్దేశంతో బీపీఎల్ కంపెనీని ప్రారంభించారు.

ఎలక్ట్రానిక్స్‌లో బీపీఎల్ అనేది ఒక బ్రాండ్‌గా ముద్రపడింది. గృహోపకరణాలు అంటే ముందుగా గుర్తుకొచ్చేది బీపీఎల్ అంటే అతిశయోక్తి కాదు. 1963లో కేరళలోని పాలక్కాడ్‌లో స్థాపించబడింది. ప్రధాన కార్యాలయం కర్ణాటకలోని బెంగళూరులో ఉంది. తొలుత బీపీఎల్ కంపెనీ.. ఆర్మీకి రక్షణ పరికరాలను తయారు చేసింది. అటు తర్వాత ఎలక్ట్రానిక్స్‌లోకి ప్రవేశించింది. 1990లో బీపీఎల్ ఎలక్ట్రానిక్స్ ఒక రేంజ్‌లోకి దూసుకెళ్లింది. ప్రముఖ శక్తిగా ఎదిగింది. టీవీ, ఫోన్ మార్కెట్ ఆధిప్యంలో బీపీఎల్ భారత దేశంలో టాప్ 10లో ఒకటిగా నిలబడింది. ఇంతటి ఘనకీర్తికి కారణమైన నంబియారు గురువారం తుది శ్వాస విడిచారు.

## దీపావళి రోజున నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్

దీపావళి రోజున కూడా దేశీయ స్టాక్ మార్కెట్‌లో ఎలాంటి మెరుపులు లేవు. వరుసగా రెండో రోజు కూడా నష్టాలతోనే ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్‌లోని మిశ్రమ సంకేతాలు, అమెరికా ఎన్నికల అనిశ్చితి కారణంగా మన మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపించింది.ల

దీంతో గురువారం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు.. కొద్దిసేపటికే నష్టాల్లో ట్రేడ్ అయ్యాయి. ఇక ముగింపులో సెన్సెక్స్ 553 పాయింట్లు నష్టపోయి 79, 389 దగ్గర ముగియగా.. నిఫ్టీ 135 పాయింట్లు నష్టపోయి 24, 205 దగ్గర ముగిసింది. ఇక రూపాయి మారకం విలువ డాలర్‌తో పోలిస్తే రూ. 84.08 దగ్గర ముగిసింది. నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన వాటిలో టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టీసీఎస్, విప్రో ఉండగా.. సిప్లా, ఎల్ అండ్ టీ, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, హీరో మోటోకార్ప్, ఒఎన్‌జీసీ



లాభపడ్డాయి. రంగాల్లో ఐటీ ఇండెక్స్ దాదాపు 3 శాతం, ఎఫ్ఎంసీజీ ఇండెక్స్ దాదాపు 1 శాతం, బ్యాంక్ ఇండెక్స్ 0.5 శాతం క్షీణించాయి. అయితే ఫార్మా, మీడియా సూచీలు 1.5 శాతం చొప్పున పెరిగాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం క్షీణించగా, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.6 శాతం పెరిగింది. ఇక దీపావళి సందర్భంగా శుక్రవారం మార్కెట్లకు సెలవు ప్రకటించబడింది.

## మారుతీ జిమ్నీపై రూ.2.30 లక్షలు..

### థార్‌పై రూ. 1.25 లక్షల తగ్గింపు!



ఫెస్టివల్ సీజన్‌లో తమ అమ్మకాలను పెంచుకునేందుకు ప్రస్తుతం కార్ల కంపెనీలు భారీ డిస్కౌంట్లను ఆఫర్ చేస్తున్నాయి. దీని వల్ల నేరుగా కస్టమర్లు లబ్ధి పొందుతారు. అమ్మకాలు చాలా బలహీనంగా ఉన్న కార్లపై కార్ కంపెనీలు గరిష్ట తగ్గింపును ఇస్తున్నాయి. ప్రస్తుతం మారుతీ సుజుకి, టయోటా, మహీంద్రా కార్లపై మంచి తగ్గింపులు లభిస్తున్నాయి. మీరు కొత్త కారు కొనాలని ఆలోచిస్తున్నట్లయితే.. ఏ కారుపై ఎంత తగ్గింపు లభిస్తుందో ఇక్కడ తెలుసుకోవచ్చు. మారుతి సుజుకి ప్రస్తుతం అమ్మకాలను పెంచుకోవడానికి అత్యంత విజయవంతం కాని SUV 'జిమ్నీ'పై మంచి తగ్గింపులను అందిస్తోంది. జిమ్నీ అమ్మకాలు నిరంతరం పడిపోతున్నాయి. ఈ వాహనం పేలవమైన డిజైన్, అధిక ధరతో కూడిన డిజైన్ కారణంగా వినియోగదారులు దీనిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపటంలేదు. మారుతి జిమ్నీ జీటా, ఆల్ఫా వేరియంట్‌లు వరుసగా రూ. 1.75 లక్షలు, రూ. 2.30 లక్షల తగ్గింపును పొందుతున్నాయి. ఇంజన్ గురించి మాట్లాడుకుంటే.. జిమ్నీ 1.5 లీటర్ %ఖ% సిరీస్ పెట్రోల్ ఇంజన్‌ని కలిగి ఉంది. ఇది ఒక లీటర్‌లో 16.94 కిలోమీటర్ల వరకు మైలేజీని అందిస్తుందని కంపెనీ పేర్కొంది. ఇది 4 వీల్ డ్రైవ్‌తో వస్తుంది. అయితే మారుతీ సుజుకీ ఎంత డిస్కౌంట్ ఇచ్చినా అమ్మకాలు పెంచుకోవడం కష్టంగానే కనిపిస్తోంది. మీరు ఈ నెలలో మహీంద్రా థార్ 4ఐ4 కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నట్లయితే ఈ అవకాశం మీకు ఖచ్చితంగా సరిపోతుంది. ఈ పండుగ సీజన్‌లో రూ. 1.25 లక్షల నగదు తగ్గింపు, రూ. 25,000 విలువైన ఉపకరణాలు అందుబాటులో ఉన్నాయి. ఈ వాహనం ధర రూ. 11.35 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. ఈ తగ్గింపు దాని 2 డోర్ మోడల్‌పై ఉంది. టయోటా తన కార్లపై డిస్కౌంట్ ఆఫర్లను ప్రవేశపెట్టింది. ఈ పండుగ సీజన్‌లో టయోటా ఇన్నోవా క్రిస్టాపై రూ. 1 లక్ష వరకు నగదు తగ్గింపును అందిస్తోంది. ఇది కాకుండా ఫార్చ్యూనర్ రూ. 1 లక్ష వరకు ఎక్స్ఛేంజ్ బోనస్‌తో పాటు రూ. 30,000 నగదు తగ్గింపు ప్రయోజనాన్ని కూడా పొందుతోంది. ఫార్చ్యూనర్ లెజెండర్‌లో రూ. 75 వేల నగదు తగ్గింపు, రూ. 1 లక్ష ఎక్స్ఛేంజ్ బోనస్, అదనపు యాక్సెసరీస్ ప్యాకేజీ కూడా అందుబాటులో ఉన్నాయి. మీరు టయోటా క్యామ్రీని కొనుగోలు చేస్తే ఈ కారుపై 5 సంవత్సరాల వారంటీతో పాటు రూ. 1 లక్ష ఎక్స్ఛేంజ్ బోనస్, రూ. 50 వేల కార్పొరేట్ తగ్గింపు ఇవ్వబడుతుంది.

## బ్యాంకింగ్, ఫార్మా షేర్లలో ఒత్తిడి



దేశీయ స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి కొనసాగుతోంది. బ్యాంకింగ్, ఫార్మా రంగాల్లో అమ్మకాల వెల్లువతో బుధవారం నష్టాలను చవి చూశాయి. సెన్సెక్స్ 80వేల దిగువకు పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూలతలకు తోడు దేశీయంగా ఎలాంటి సానుకూలతలు కానరాకపోవడంతో రోజంతా ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ఈ నేపథ్యంలో సెన్సెక్స్ 426.85 పాయింట్లు పతనమై 79,942.18కు పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 126 పాయింట్లు పతనమై 24,341 వద్ద ముగిసింది. ఉదయం నష్టాల్లో మొదలైన సూచీలు.. ఏ దశలోనూ కోలుకోలేదు. దాదాపు 2,787 షేర్లు లాభాల్లో కొనసాగగా.. 978 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో సిప్లా, శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ట్రెంట్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ సూచీలు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, టాటా కన్స్యూమర్, హీరో మోటోకార్ప్, బ్రిటానియా ఇండిస్టీస్, మారుతీ సుజుకీ లాభపడ్డాయి.

ఎఫ్ఎంసిజి, క్యాపిటల్ గూడ్స్, మీడియా రంగాలు వరుసగా 0.5 నుంచి 2 శాతం పెరిగాయి. బ్యాంక్, ఫార్మా, ఐటీ ఒకశాతం వరకు పతనమయ్యాయి. బిఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ యథాతథంగా ముగియగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.5 శాతం పెరిగింది.

## ఐపీఓకు హెచ్‌డీబీ ఫైనాన్షియల్ రెడీ..

HDB FINANCIAL SERVICES

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అనుబంధ హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఐపీఓకు సిద్ధమైంది. ఈమేరకు సెబీకి ప్రాథమిక పత్రాలను సమర్పించింది. ఈ ఇష్యూ ద్వారా రూ. 12,500 కోట్లు సమీకరించనుంది. ఆఫర్ ఫర్ సేల్‌లో రూ. 10,000 కోట్ల విలువైన షేర్లను విక్రయించనున్నారు. తాజా షేర్ల జారీ ద్వారా రూ. 2,500 కోట్ల నిధుల్ని సమీకరించనుంది. హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు 94.64 శాతం వాటా ఉ ంది. ఐపీఓ ద్వారా సమీకరించే నిధులను మూలధన వ్యయాలకు, రుణాలు తీర్చేందుకు వినియోగించనున్నట్లు సంస్థ తెలిపింది. మిగిలిన డబ్బుల్ని వ్యాపార వృద్ధికి వెచ్చించనుంది. అప్పర్ లేయర్‌లో ఉన్న బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు మూడేళ్లలోపు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు చేసుకోవాలని ఆర్‌బీఐ తప్పనిసరి చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈనెల ప్రారంభంలోనే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బోర్డు దాని అనుబంధ సంస్థ హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్‌కు సంబంధించిన షేర్ల విక్రయానికి ఆమోదం పొందింది. జేఎం ఫైనాన్షియల్,

బీఎన్‌పీ పారిబాస్, బోఫా సెక్యూరిటీస్ ఇండియా, గోల్డ్‌మన్ శాక్స్, హెచ్ఎస్‌బీసీ సెక్యూరిటీస్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్, జెఫ్రీస్ ఇండియా, మోర్గాన్ స్టాన్లీ, మోతీలాల్ ఓస్వాల్, నోమురా ఫైనాన్షియల్, నోమురా వెల్త్ మేనేజ్‌మెంట్, యూఎస్‌బీ సెక్యూరిటీస్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా ఉన్నారు. 2007లో స్థాపించిన బజాజ్ ఫైనాన్స్‌కు దేశీయంగా 1,680 బ్రాంచ్‌లు ఉ న్నాయి. ఇదిలాఉండగా.. జూన్‌తో ముగిసిన త్రైమాసికం నాటికి కంపెనీ నికర విలువ రూ. 13,300 కోట్లుగా ఉంది.

## ఓలా ఎలక్ట్రిక్ కీలక నిర్ణయం!



భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల డిమాండ్ ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగింది. పెట్రోలు, డీజిల్ ధరల భారం తగ్గుతుందన్న కారణంతో చాలా మంది వీటిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. మార్కెట్ ప్యాట్రన్ కు అనుగుణంగా.. కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా.. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థలు పోటీగా ఎలక్ట్రిక్ వాహనాలను మార్కెట్ లోకి విడుదల చేస్తున్నాయి. ఎలక్ట్రిక్ స్కూటర్‌లకు డిమాండ్‌తో పాటు ఓలా ఎలక్ట్రిక్ మార్కెట్లో పెద్ద వాటాను కలిగి ఉన్న సంగతి తెలిసిందే. దేశంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ 'ఓలా ఎలక్ట్రిక్' కీలక నిర్ణయం తీసుకుంది. కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేందుకు తన సర్వీస్ సెంటర్ల సామర్థ్యాన్ని 30 శాతం పెంచుకున్నట్లు తెలుస్తోంది. కొత్తగా 50కు పైగా సర్వీస్ సెంటర్స్, 500 మంది టెక్నీషియన్లను పెంచుకున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కస్టమర్ల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఓలా ఎలక్ట్రిక్ ఈ నిర్ణయం తీసుకుంది. కస్టమర్ల కోసం తన కేంద్రాలను, శ్రామిక శక్తిని పెంచుకుంటోంది.'ఓలా ఎలక్ట్రిక్ తన సర్వీస్ సెంటర్ల సామార్థ్యాన్ని విస్తరించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తోంది. మా వద్ద వచ్చిన అనేక సర్వీసు బ్యాక్ లాక్‌లను ఇప్పటికే మేము పూర్తి చేశాం. మూడింట రెండొంతుల పెండింగ్ పనులు పూర్తయ్యాయి. రానున్న రోజుల్లో మిగిలిన వాటిని కూడా పూర్తి చేస్తాం. కస్టమర్ల సంతోషమే మాకు ముఖ్యం. వారికి మెరుగైన సేవలు అందించేందుకు మేం ఎల్లప్పుడూ ముందుంటాం' అని సంబంధిత అధికారి ఒకరు చెప్పారు.

పెండింగ్‌లో ఉన్న టాస్క్‌లను క్లియర్ చేయడానికి కొత్త, ఇప్పటికే ఉన్న సర్వీస్ సెంటర్‌లలో 500 కంటే ఎక్కువ టెక్నీషియన్‌లను నియమించింది. ఆటో మార్కెట్‌లో తన ఉనికిని పెంచుకోవడంలో భాగంగా ఓలా హైపర్ సర్వీస్ క్యాంపెయిన్‌ను గత సెప్టెంబర్‌లో ఓలా ఎలక్ట్రిక్ కంపెనీ ప్రారంభించింది. ఈ క్యాంపెయిన్‌లో భాగంగా ఈఏడాది డిసెంబర్ నాటికి సర్వీస్ సెంటర్ల సంఖ్యను రెట్టింపు చేయాలని చూస్తున్నట్లు సీఈఓ భవీశ్ అగర్వాల్ వెల్లడించారు. 1,000కి పైగా సర్వీస్ సెంటర్లను పెంచుతామని చెప్పారు. ప్రస్తుతం భారతదేశంలో ఓలా ఎలక్ట్రిక్ సంస్థ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల అమ్మకాల్లో అగ్రస్థానంలో ఉంది. ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థలు హీరో మోటోకార్ప్,హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా కూడా ఓలాను అధిగమించలేకపోతున్నాయి.

## డిబిటి ద్వారా ప్రభుత్వ ఖజానాకు

### 3.36 లక్షల కోట్లు ఆదా

కేంద్ర ప్రభుత్వం గత 8 ఏళ్లలో డైరెక్ట్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ (డిబిటి) ద్వారా వివిధ పథకాల లబ్ధిదారులకు రూ. 38 లక్షల కోట్లను బదిలీ చేసింది. ప్రభుత్వ ఖజానాకు 3.36 లక్షల కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దీని నుంచి ప్రభుత్వ ఖజానాకు రూ. 10% డబ్బు ఆదా అయిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. అమెరికాలోని పెన్సిల్వేనియా యూనివర్సిటీకి చెందిన వార్టన్ బిజినెస్ స్కూల్‌లో మాట్లాడుతూ.. మధ్యవర్తుల అవసరం లేకుండా అర్హులైన లబ్ధిదారుల ఖాతాలోకి నేరుగా డబ్బు బదిలీ చేయబడుతుందన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి 40 బిలియన్ డాలర్లు (రూ. 3.36 లక్షల కోట్లు) ఆదా అయ్యాయని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. "డబ్బు వృథాను అరికట్టడం చాలా ముఖ్యమని పేర్కొన్న ఆర్థిక మంత్రిగా పన్ను చెల్లింపుదారుల ప్రతి పైసా సక్రమంగా ఖర్చు అయ్యేలా చూడాలి. మనీ వృథాని అరికట్టడమే అతిపెద్ద సవాల్ అని నిర్మల అన్నారు. "భారతదేశంలో డిజిటల్ టెక్నాలజీని అవలంబించడం వల్ల డబ్బు వృథా తగ్గిందని.. మోసపూరిత లావాదేవీలు మరియు నకిలీ ఖాతాదారులను తొలగించడం సులభతరం అయిందన్నారు. సబ్సిడీ, పెన్షన్, స్కాలర్‌షిప్‌తో సహా అనేక పథకాల లబ్ధిదారులకు %ణదీ% ద్వారా నిధులు చెల్లిస్తారు. పీఎం కిసాన్ యోజన కింద 11 కోట్ల మంది రైతులకు 3.04 లక్షల కోట్లు. నగదు బదిలీ చేయబడింది. మా ప్రభుత్వంలోని 51 మంత్రిత్వ శాఖలు మరియు వాటి పరిధిలోని శాఖలు డిబిటి పరిధిలోకి వచ్చాయి" అని ఆర్థిక మంత్రి వివరించారు. "వివిధ పథకాల లబ్ధిదారులకే కాదు, కేంద్రం, రాష్ట్రాల మధ్య లావాదేవీలు కూడా డిజిటల్‌గా జరుగుతాయి. రాష్ట్రాలకు చెందిన వివిధ పథకాలకు కేంద్ర వాటాను అందించడానికి ఒకే మోడల్ ఖాతా వ్యవస్థ ఉంది. దీని ద్వారా రాష్ట్రాలకు నగదు బదిలీ అవుతుంది" అని చెప్పారు.



# జాతీయం – అంతర్జాతీయం

## రాహుల్ గ్యారంటీ కార్డు విఫలం


ముంబయి: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరవడుతోంది. ఎన్నికల్లో అధికారాన్ని సాధించేందుకు ప్రధాన పార్టీలు పోటాపోటీగా తలపడుతున్నాయి. ఈ క్రమంలోనే ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు గుప్పించారు.ఎన్నికల్లో హామీలతో కూడిన గ్యారంటీ కార్డును రాహుల్ గాంధీ విడుదల చేస్తారని కాంగ్రెస్ నేతలు వెల్లడించారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం ఆ పార్టీని ఎద్దేవా చేశారు. "రాహుల్ గాంధీ గ్యారంటీ కార్డు విఫలం



అవుతుంది. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో పూర్తిగా విఫలమైంది. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో ఆ కార్డు అమలు అవుతుందో లేదో వివరించాలి. గ్యారంటీగా ఇక్కడ అది విఫలం అవుతుంది" అని మీడియా సమావేశంలో విమర్శించారు. రాహుల్ గాంధీ గ్యారంటీ కార్డు.. ఆ రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి రావడానికి ఉపయోగపడలేదని ఫడణవీస్ ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో మహాయుతి కూటమి వ్యూహంపై అడిగిన ప్రశ్నపై స్పందిస్తూ.. "సీఎం ఏక్‌నాథ్ శిందే నివాసంలో మహాయుతి కూటమి నేతలు సమావేశం అయ్యారు. ఇప్పటికే అన్ని సమస్యలను మా కూటమి పరిష్కరించింది. నవంబరు 4 నాటికి చాలా మంది తిరుగుబాటుదారులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడాన్ని మీరంతా చూస్తారు" అని అన్నారు. కాగా.. 288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్రలో నవంబర్ 20న ఎన్నికలు జరగనున్నాయి. అయితే.. 15 స్థానాల్లో అభ్యర్థులను ప్రధాన పార్టీలు ప్రకటించలేదు. 4 స్థానాల్లో మహాయుతి కూటమి.. 11 చోట్ల ఎంవీఏ అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఎన్నికల ఫలితాలు 23న వెలువడనున్నాయి.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడి ట్రంప్ కీలక సందేశం

వాషింగ్టన్: బంగ్లాదేశ్‌లో ఇటీవల హిందువులు, ఇతర మైనార్టీలపై జరిగిన క్రూరమైన దాడులను అమెరికా ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఖండించారు. తాను అమెరికా అధ్యక్షుడిగా ఉన్నపుడు ఇలాంటివి ఎప్పుడూ జరగలేదని తెలిపారు. అధ్యక్ష ఎన్నికల్లో తాను గెలిస్తే భారత్‌తో అమెరికా సంబంధాలను మరింత మెరుగు పరుస్తానని హామీ ఇచ్చారు. దీపావళి పండుగ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ట్రంప్ హిందువులకు తన సందేశాన్ని పోస్టు చేశారు. ఈ సందర్భంగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు బైడెన్, డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్‌లు అమెరికాతోపాటు, ప్రపంచంలోని హిందువులను పట్టించుకోలేదని ఆరోపించారు. ఇజ్రాయెల్ నుంచి ఉక్రెయిన్ వరకు వారివన్నీ వైఫల్యాలే అని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే



మతతత్వ శక్తుల నుంచి హిందూ అమెరికన్లకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. తాను గెలిస్తే అమెరికాను మరోసారి ఉన్నత స్థానంలో నిలబెడతానన్నారు. హిందువుల స్వేచ్ఛ కోసం పోరాడతామన్నారు.

తన పరిపాలనతో ఇండియాతో పాటు తన స్నేహితుడు, ప్రధాని మోడీతో బలమైన భాగస్వామ్యాన్ని ఏర్పరుచుకుంటామని తెలిపారు. బంగ్లాదేశ్‌లో మాజీ ప్రధాని షేక్ హసీనా గద్దె దిగి దేశం విడిచిపెట్టి వెళ్లిన తర్వాత అక్కడి హిందువులపై దాడులు జరిగిన సంగతి విదితమే.

## అనిల్ అంబానీ కంపెనీలకు సెబీ నోటీసులు

న్యూఢిల్లీ : అనిల్ అంబానీ కంపెనీలకు సెబీ నోటీసులిచ్చింది. రిలయన్స్ హోం ఫైనాన్స్ ప్రమోటర్ సంస్థతో సహా ఆరు సంస్థలకు సెబీ బుధవారం డిమాండ్ నోటీసులు పంపింది. రూ. 154.50 కోట్లు చెల్లించాలని కోరింది. 15 రోజులలోపు చెల్లింపు చేయడంలో విఫలమైతే ఆస్తులు, బ్యాంకు ఖాతాలను అటాచ్‌మెంట్ చేస్తామని హెచ్చరించింది. క్రెస్ట్ లాజిస్టిక్స్ అండ్ ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్, రిలయన్స్ యునికార్న్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్, రిలయన్స్ ఎక్స్ఛేంజ్ తదుపరి లిమిటెడ్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్, రిలయన్స్ బిజినెస్ బ్రాడ్‌కాస్ట్ న్యూస్ హోల్డింగ్స్ లిమిటెడ్, రిలయన్స్‌కు సెబీ నోటీసులు పంపించింది. గత ఆగస్టులో సెబీ విధించిన జరిమానాను చెల్లించడంలో ఈ సంస్థలు విఫలమవడంతో తాజాగా డిమాండ్ నోటీసులు వచ్చాయి. ఈసారి 15 రోజుల్లోగా చెల్లించకపోతే ఆస్తులు, బ్యాంక్ ఖాతాలను అటాచ్ చేస్తామని సెబీ ఈ సంస్థలను హెచ్చరించింది. ఆరు వేర్వేరు నోటీసుల్లో ఈ ఆరు సంస్థలను ఒక్కొక్కటి రూ. 25.75 కోట్లు చెల్లించాలని మార్కెట్స్ నియంత్రణ సంస్థ ఆదేశించింది. ఇందులో వడ్డీతోపాటు 15 రోజులకు రికవరీ ఖర్చులను



జోడించింది. బకాయిలు చెల్లించని పక్షంలో మార్కెట్ రెగ్యులేటర్ ఈ సంస్థల స్థిర, చరాస్తులను అటాచ్ చేసి విక్రయించడం ద్వారా మొత్తాన్ని రికవరీ చేస్తుంది. అంతేకాకుండా బ్యాంకు ఖాతాల అటాచ్‌మెంట్‌ను కూడా ఎదుర్కోవాల్సి ఉంటుంది.

## ఇరాక్ నుంచి ఇజ్రాయెల్‌పై దాడికి సిద్ధమైన ఇరాన్


పశ్చిమాసియా : పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ పై మరోసారి దాడికి ఇరాన్ సిద్ధం అవుతున్నట్లు ఓ నివేదిక వెల్లడించింది. ఇరాక్ గడ్డ నుంచి ఇరాన్ ఈ దాడులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఇజ్రాయెల్ నిఘావర్గాల సమాచారం. నవంబర్ 5 వ తేదీన అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఉండడంతో అంతకు ముందే ఈ దాడులు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. పెద్ద ఎత్తున డ్రోన్లు, బాలిస్టిక్ మిస్సైళ్లు వినియోగించేందుకు టెహ్రాన్ చూస్తున్నట్లు యాక్సియోస్ రిపోర్టు పేర్కొంది. ఇరాక్‌లోని ఇరాన్ అనుకూల మిలిటెంట్ల ద్వారా ఈ దాడిని చేపట్టేందుకు ఆ దేశం సిద్ధమవుతున్నట్లు సదరు నివేదిక పేర్కొంది. అందువల్ల ఇజ్రాయెల్ మరోసారి ప్రతీకార చర్యలు చేపట్టకుండా ఉండే అవకాశం ఉంటుందని ఇరాన్ భావిస్తున్నట్లు తెలుస్తుంది. హమాస్ అధినేత ఇస్మాయెల్ హనీయా, హెజ్‌బల్లా చీఫ్ సయ్యద్ హసన్ నస్రల్లా, ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్‌కు చెందిన నిల్ఫోరూషన్ మరణానికి ప్రతీకారంగా నెల రోజుల క్రితం ఇజ్రాయెల్ పై భీకర దాడులు చేసింది. 200 మిస్సైళ్లతో దేశవ్యాప్తంగా దాడి చేయడంతో ఇజ్రాయెల్ ప్రజలు బంకర్లలోకి వెళ్లిపోయారు. దీంతో ప్రతీకారం తీర్చుకుంటాని చెప్పిన ఇజ్రాయెల్.. అన్నట్టుగానే ఇటీవల టెహ్రాన్‌పై దాదాపు 200 యుద్ధ విమానాలతో దాడి చేసింది. డ్రోన్ ఫ్యాక్టరీలు, బాలిస్టిక్ క్షిపణి తయారీ, ప్రయోగ కేంద్రాలపై మెరుపు దాడులు జరిపింది. దీంతో ఇరాన్– ఇజ్రాయెల్ మధ్య మరోసారి ఉద్రిక్తలు పెరిగాయి. ఈ దాడికి ప్రతీకారం తప్పదని ఇరాన్ హెచ్చరించింది. అందులో భాగంగా దాడి ఘటన తమ దేశంపైకి రాకుండా ఉండేలా ఇరాక్ నుంచే ఇరాన్ దాడులు చేసేందుకు సిద్ధమైనట్లు నిఘావర్గాలు తెలిపాయి.

## 'వన్ నేషన్- వన్ ఎలక్షన్' అసాధ్యం



బెంగళూరు: జమిలిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తాజాగా చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తోసిపుచ్చారు.పార్లమెంటులో ఏకాభిప్రాయం లేకుండా ఒకేసారి ఎన్నికలు అసాధ్యమన్నారు. దేశంలోని అన్ని ఎన్నికలను ఒకేరోజు లేదా నిర్దిష్ట కాలవ్యవధిలో చేపట్టడాన్ని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుందని, వీటిని ఎవ్వరూ అడ్డుకోలేరని ప్రధాని మోదీ వెల్లడించిన నేపథ్యంలో ఖర్గే ఈ విధంగా స్పందించారు. ''ప్రధాని మోదీ ఏం చెప్పారో అది చేయరు. ఎందుకంటే జమిలికి సంబంధించిన బిల్లు పార్లమెంటుకు వచ్చినప్పుడు అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే ఇది జరుగుతుంది. కానీ, అలా సాధ్యపడదు. జమిలి ఎన్నికలు అసాధ్యం'' అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. బెంగళూరులో విలేకరులతో మాట్లాడిన ఖర్గే.. జమిలి ఎన్నికల అంశం అనేక రాష్ట్రాలు, ప్రాంతీయ పార్టీలతోపాటు అనేక సమస్యలతో ముడిపడి ఉందన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, ప్రతి ఒక్కరికీ రూ. 15లక్షలు ఇస్తామని హామీలు ఇచ్చిన ప్రధాని.. వాటినే నెరవేర్చలేకపోతున్నారని ఖర్గే విమర్శించారు. ప్రధాని తాను చేయాల్సిన పనులనే చేయడం లేదని, కేవలం ప్రజలను మోసం చేసేందుకే ఇటువంటి మాటలు మాట్లాడుతున్నారన్నారు. అంతకుముందు, సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని కేవడియాలో నిర్వహించిన సభలో ప్రసంగించిన మోదీ.. ప్రతిపక్షాలపై నిప్పులు చెరిగారు. 'ఒకే దేశం ఒకే ఎన్నిక', ఉమ్మడి పౌరస్మృతి త్వరలోనే అమల్లోకి రానున్నాయని.. వీటిని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు.

## 400 మంది మహిళలను లైంగికంగా వేధించిన బిలియనీర్..!



బ్రిటన్‌లో నివశించిన ఈజిప్ట్ బిలియనీర్ తన జీవితకాలంలో 400 మందికి పైగా మహిళలను లైంగికంగా వేధించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. 2023లో మరణించిన హారోడ్స్ డిపార్ట్‌మెంటల్ స్టోర్ యజమాని మహమ్మద్ అల్ ఫాయిద్ తమను వేధించాడని వందల మంది మహిళలు చెబుతున్నట్లు యూకే లాయర్లు గురువారం వెల్లడించారు. సెప్టెంబర్‌లో బీబీసీ అతడు జరిపిన అత్యాచారాలపై ఓ డాక్యుమెంటరీని విడుదల చేసింది. ఆ తర్వాత అతడి బాధితురాళ్లు మెల్లగా ముందుకురావడం మొదలైంది. ఈనేపథ్యంలో 'ది జస్టిస్ ఫర్ హారోడ్స్ సర్వైవర్స్ గ్రూప్' సంస్థను ఇప్పటివరకు 421 మంది మహిళలు ఆశ్రయించారు. దాదాపు 30 ఏళ్లపాటు అతడు ఆడవారిపై లైంగిక దాడులు చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. బాధితుల్లో కొందరు స్టోర్‌కు సంబంధించిన మహిళలు కాగా.. మరికొందరు ఫల్‌హామ్ ఫుట్‌బాల్ క్లబ్, పారిస్‌లోని రిట్జ్ హోటల్ ఇతర సంస్థలకు చెందినవారు. అల్ ఫాయిద్ చేసిన అరాచకాలకు చుట్టుపక్కల ఉన్నవారు సహకరించడంతో అతడి పాపాల చిట్టా పెరిగిపోయిందని న్యాయవాది డేన్ ఆర్మ్‌స్ట్రాంగ్ పేర్కొన్నారు. మరో న్యాయవాది బ్రూస్ డ్రూమాండ్ మాట్లాడుతూ బాధితుల్లో చాలావరకు యూకేకు చెందినవారేనన్నారు. కానీ, తమను ప్రపంచం నలుమూలల నుంచి పలువురు సంప్రదిస్తున్నట్లు వెల్లడించారు. అల్‌ఫాయిద్ తన చుట్టుపక్కల ఉన్న ప్రతి యువతిని టార్గెట్ చేసేవాడని తెలిపారు. ఇప్పటికే 'ది జస్టిస్ ఫర్ హారోడ్స్ సర్వైవర్స్ గ్రూప్' నుంచి చట్టపరమైన చర్యలు మొదలయ్యాయి. భవిష్యత్తులో వందలకొద్దీ లెటర్ ఆఫ్ క్లెయిమ్‌లు హారోడ్స్‌కు వెళతాయని న్యాయవాదులు చెబుతున్నారు. 250 మంది బాధితురాళ్లు కోర్టు బయటే సెటిల్మెంట్ చేసుకొనేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. బ్రిటన్‌లోని అత్యంత సంపన్న కుటుంబాల్లో అల్‌ఫాయిద్‌లు ఒకరు. మహమ్మద్ కుమారుడు దోడీ అల్‌ఫాయిద్, బ్రిటన్ మాజీ రాణి డయానాతో ప్రయాణిస్తూ 1997లో రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో డయానాతో సహా అతడు కూడా మరణించాడు. ఇక మహమ్మద్ అల్ ఫాయిద్ 94 ఏళ్ల వయసులో గతేడాది ఆగస్టులో మరణించాడు.


అతడు 1985లో హారోడ్స్‌ను కొనుగోలు చేశాడు.

ఆరేళ్ల తర్వాత ఫ్రాన్స్‌లోని రిట్జ్ హోటల్‌ను దక్కించుకొన్నాడు. ఇక 1997లో ఫల్‌హామ్ జట్టును సొంతం చేసుకొన్నాడు.

## రష్యాలోకి ఉత్తర కొరియా బలగాలు..

### చైనా మౌనం తగదు

ఉక్రెయిన్‌పై యుద్ధానికి మద్దతుగా ఉత్తరకొరియా రష్యాకు పెద్దమొత్తంలో సైనికులను తరలిస్తున్నట్టు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈక్రమంలో ఉత్తర కొరియా బలగాలు మాస్కోలో చేరడంపై చైనా మౌనం వహించడాన్ని ప్రశ్నించారు. ఈమేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ఉక్రెయిన్ పైకి ఉత్తర కొరియా బలగాలు ఇంకా దండెత్తలేదు. కానీ, మరికొన్ని రోజుల్లోనే ఆ చర్యలు జరగొచ్చు. ప్రాంతీయ భద్రతా హామీదారుగా ఉన్న చైనా దీనిపై మౌనం వహించడం సమంజసం కాదు. రష్యా కర్మాగారాల్లో ఉ.కొ. ఆయుధాలు, కార్మికులు మాత్రమే కాదు.. మన ఆక్రమిత ప్రాంతాలైన కుర్స్క్‌లోను వారి సైనికులే ఉన్నారు. వారు మాతో పోరాడేందుకు సిద్ధమవుతున్నారు. మాస్కో ఉ



త్తరకొరియాతో బహిరంగ భాగస్వామ్యం ఉంది. సుమారు 3.5 మిలియన్ ఫిరంగి షెల్స్‌ను రష్యా కొనుగోలు చేసింది' అని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఉక్రెయిన్‌తో మరింతగా పోరాడేందుకు ఉత్తర కొరియా తన బలగాలను రష్యాలోకి తరలిస్తోందని నాటో ఇటీవల ధ్రువీకరించింది. రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలో కొన్ని బలగాలను ఇప్పటికే మోహరించినట్లు నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే మీడియాకు వెల్లడించారు. మరోవైపు ఉత్తర కొరియా సైనికులు ఉక్రెయిన్ యుద్ధంలోకి చొరబడితే.. కచ్చితంగా వాళ్లు కూడా లక్ష్యాలుగా మారతారని అమెరికా హెచ్చరించింది. యుద్ధాలకు ఇది సమయం కాదని, వివాదాలను రణక్షేత్రంలో పరిష్కరించుకోలేమని భారత ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఉక్రెయిన్ తరహా ఘర్షణల్ని చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించుకోవాలని, ఆమేరకు రష్యా, ఉక్రెయిన్ నేరుగా చర్చించుకోవాల్సిన అవసరం ఉందని మోదీ అభిప్రాయపడ్డారు.

## పండగ వేళ నిబంధనల ఉల్లంఘన

### ఢిల్లీని కమ్మేసిన పొగ



న్యూఢిల్లీ : దీపావళి వేళ.. అధికారుల నిబంధనలను ఉల్లంఘించి ఢిల్లీ వాసులు బాణసంచా కాల్చారు. దీంతో ఇప్పటికే కాలుష్యంతో నిండిన ఢిల్లీని పొగ చుట్టేసింది. శుక్రవారం తెల్లవారుజామున తీవ్రమైన పొగ ఢిల్లీని కమ్మేసింది. ఢిల్లీ ఎన్‌సీఆర్‌లోని నోయిడా, గురుగ్రామ్‌లో వాయు కాలుష్యం ఒక్కసారిగా పెరిగిపోయింది. రోడ్లపై విజిబిలిటీ తగ్గింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ)పై వాయునాణ్యత ఈరోజు ఉదయం ఆరు గంటలకు 395 (వెరీపూర్)గా నమోదైంది. ఈ గాలి పీల్చుకుంటే శ్వాసకోశ సమస్యలు వచ్చే అవకాశముందని వైద్య నిపుణులు హెచ్చరించారు. ఢిల్లీతో పాటు పొరుగునే ఉన్న పంజాబ్‌లోని పలు ప్రాంతాల్లోనూ వాయునాణ్యత ఒక్కసారిగా పడిపోయింది. ఢిల్లీ చుట్టుపక్కల ఉన్న పంజాబ్, హర్యానాలో రైతులు పంట వ్యర్థాలను కాల్చడం వల్ల ఢిల్లీ కాలుష్యం శీతాకాలం ప్రారంభమవగానే పెరిగిపోతోంది. పంట వ్యర్థాలకు తోడు ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చే డీజిల్ వాహనాలు కూడా కారణమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఢిల్లీ ప్రభుత్వం దీపావళి రోజు టపాసులను కాల్చడాన్ని నిషేధించింది. అయితే ఢిల్లీ వాసులు ఈ నిషేధాన్ని పట్టించుకోకుండా టపాసులు కాల్చి పండుగ జరుపుకోవడంతో కాలుష్యం పెరిగిపోయింది. కాలుష్యాన్ని మరింత తీవ్రతరం చేసింది.

## లెబనాన్‌లోని పురాతన నగరంపై ఇజ్రాయిల్ దాడి



లెబనాన్: లెబనాన్‌లోని పురాతన నగరం బాల్‌బెక్‌పై ఇజ్రాయిల్ బాంబులు వేసింది. లెబనాన్ యొక్క చారిత్రాత్మక బాల్బెక్ ప్రాంతంలోని రెండు పట్టణాలపై ఇజ్రాయిల్ దళాలు మరిన్ని దాడులను ప్రారంభించాయి. ఈ దాడిలో ఎనిమిది మంది మహిళలతో సహా 19 మందిని మృతి చెందారు. ఈ ప్రాంతంలోని దాదాపు 85,000 మంది నివాసితులను తమ ఇళ్లను వదిలి పారిపోవాలని ఆదేశించిన తర్వాత ఇజ్రాయిల్ సైన్యం తూర్పు నగరమైన బాల్‌బెక్‌పై భారీ దాడులను ప్రారంభించింది. యునెస్కో వారసత్వ ప్రదేశం అయిన బాల్‌బెక్ దాదాపు 2,000 సంవత్సరాల నాటి రోమన్–యుగంలోని వీనస్, జూపిటర్ మరియు బాచస్ ఆలయానికి నిలయం. చర్చల కోసం యునైటెడ్ స్టేట్స్ రాయబారి అమోస్ హోచ్‌స్టెయిన్ టెల్ అవీవ్‌కు వెళుతున్నందున కొన్ని గంటలు లేదా రోజుల్లో ఇజ్రాయిల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ప్రకటించబడుతుందని తాను ఆశిస్తున్నట్లు లెబనాన్ తాత్కాలిక ప్రధాన మంత్రి నజీబ్ మికాటి చెప్పారు.

# చక్కని ఆరోగ్యం

# ఈ జ్యూస్‌లతో షుగర్ లెవెల్ కంట్రోల్ అవుతుంది!



దీపావళి పండుగ ఆనందం, దీపాలు, తీపికి చిహ్నం. ఈ సమయంలో మనమందరం చాలా స్వీట్లను తినేసి ఉంటాం. ఇది మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా మీరు చక్కెర స్థాయిని పెంచడం, తగ్గించడం వంటి సమస్యలను కలిగి ఉంటే చింతించాల్సిన అవసరం లేదు. కొన్ని ఆరోగ్యకరమైన గ్రీన్ జ్యూస్‌ల గురించి మీకు తెలియజేస్తున్నాము. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ చక్కెర స్థాయిని సమతుల్యం చేసుకోవచ్చు. వీటిని తాగడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం. ఈ రసం మీ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది. మీ చక్కెర స్థాయిని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. పాలకూరలో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. దోసకాయలో నీరు ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల శరీరంలో షుగర్ స్పైక్ అవ్వదు. దీన్ని చేయడానికి మీరు సగం దోసకాయ మరియు 1 కప్పు పాలకూర తీసుకోవాలి. ఈ రెండింటినీ కలిపి మిక్సీలో గ్రైండ్ చేసి, నిమ్మరసం, కొద్దిగా బ్లాక్ సాల్ట్ వేసి కలిపి తాగాలి. సెలెరీ (కొత్తిమీర) తక్కువ కేలరీల ఆహారం. దీన్ని తీసుకోవడం వల్ల శరీరంలో బ్లడ్ షుగర్ లెవెల్స్ సమతుల్యంగా ఉంటాయి. ఈ జ్యూస్ తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు దీపావళి, పండుగల సమయంలో ఈ జ్యూస్ తాగవచ్చు. దీన్ని చేయడానికి మీరు ఆకుకూరలను చిన్న ముక్కలుగా కట్ చేసి, రసం తీయడానికి జ్యూసర్‌లో వేయాలి. ఆ తరువాత తేనెలో నిమ్మరసంతో కలిపి త్రాగాలి. కాకరకాయ చేదు అయినప్పటికీ మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఒక వరం. కాకరకాయలో ఉండే సమ్మేళనాలు ఇన్సులిన్ స్థాయిలను నియంత్రిస్తాయి.

# చలికాలంలో పెరుగు తినవచ్చా..!



మారినప్పుడల్లా మనం తినే ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. చాలామంది చలికాలంలో పెరుగు తినడానికి ఆలోచిస్తూ ఉంటారు. మరి ఇంతకీ చలికాలంలో పెరుగు తినవచ్చా తినకూడదా? ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పెరుగులో ఎన్నో రకాల పోషకాలు ఉంటాయి. పెరుగు చెడు బ్యాక్టీరియాను తొలగించి మంచి బ్యాక్టీరియా సంఖ్యను పెంచుతుంది. దీనిలో ఎన్నో రకాల విటమిన్లు, ప్రోటీన్లు, మెగ్నీషియం, కాల్షియం, పొటాషియం వంటివి ఎక్కువ మొత్తంలో ఉంటాయి. చలికాలంలో పెరుగును తినకూడదట. ఎందుకంటే ఇది శ్లేష్మం, ఇతర గ్రంథుల స్రావాన్ని పెంచుతుంది. అంతేకాదు

చలికాలం నెమ్మదిగా మొదలవుతోంది. అయితే చలికాలంలో చాలామంది అనేక రకాల చిట్కాలను ఉపయోగిస్తూ ఉంటారు. ఆరోగ్య విషయంలో అలాగే అందం విషయంలో రకరకాల విషయాలను ఫాలో అవుతూ ఉంటారు. ముఖ్యంగా చలికాలంలో చర్మం జుట్టు వంటివి నిర్జీవంగా మారుతూ ఉంటాయి

.అలాగే చలినుంచి మనల్ని మనం రక్షించుకోవాలి. ఈ సీజన్ లో వేడివేడి పదార్థాలు తినడం చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. సీజన్

సైనసైటిస్, ఆస్తమా, జలుబు, దగ్గు, గొంతు నొప్పి, జ్వరం వంటి సమస్యలను కూడా పెంచుతుందని చెబుతున్నారు. అందుకే ఈ సమస్యలు ఉన్నవారు దీనికి దూరంగా ఉండాలని, పెరుగును రాత్రిపూట అస్సలు తినకూడదని చెబుతున్నారు. కాగా పెరుగులో మన గట్ కు అవసరమైన మంచి బ్యాక్టీరియా పుష్కలంగా ఉంటుంది. ఇది పులియబెట్టబడుతుంది. కాబట్టి పెరుగుతో పాటు పులియబెట్టిన ఆహారాలను తింటే మన రోగనిరోధక శక్తి పెరుగుతుందట.

# మీరు అతిగా తింటున్నారా..?

నేడు దేశవ్యాప్తంగా దీపావళి పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. వెలుగులు, ఆనందాల పండుగ మనందరికీ చాలా ప్రత్యేకమైనది. దీపావళి పండుగ వచ్చిందంటే చాలు ఇళ్లలో రకరకాల రుచికరమైన వంటకాలు తయారవుతాయి. ఈ రుచికరమైన వంటల కోసం అత్యాశ చాలా గొప్పది. చాలాసార్లు మనం అతిగా తింటాం. అతిగా తినడం వల్ల మన బరువు పెరగడమే కాకుండా అనేక వ్యాధులకు కూడా ఆహ్వానం పలికినట్లు అవుతోంది. కాబట్టి దీపావళి సందర్భంగా అతిగా తినకుండా ఏం చేయాలో తెలుసుకుందాం. దీపావళి రోజున మీ ఆహారంపై శ్రద్ధ వహించండి. నెమ్మదిగా తినండి. హడావుడిగా తినడం వల్ల తెలియకుండానే అవసరానికి మించి తినాల్సి వస్తుంది. దీపావళికి చాలా రకాల వంటకాలు తయారుచేస్తారు. అన్నీ



ఒకేసారి తినే బదులు కొద్దికొద్దిగా తినండి. మీరు ప్రతి రెండు గంటలకు కొద్దిగా తినవచ్చు. దీపావళి సందర్భంగా నీరు ఎక్కువగా తాగండి. నీరు తాగడం వల్ల కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. మీరు తక్కువ తింటారు. ఇది కాకుండా నీరు మీ జీర్ణవ్యవస్థను కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది. దీపావళి సమయంలో స్వీట్లతో పాటు పండ్లు, ఇతర వస్తువులను తినండి. దీనితో మీరు అవసరమైన పోషకాలను పొందుతారు. మీరు అతిగా తినకుండా ఉంటారు. దీపావళి సమయంలో కూడా క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. వ్యాయామం చేయడం వల్ల మీ ఆకలి తగ్గుతుంది. మీ జీర్ణవ్యవస్థ కూడా ఆరోగ్యంగా ఉంటుంది. తినేటప్పుడు ఆహారంపై మాత్రమే దృష్టి పెట్టండి. టీవీ చూస్తూనో, మొబైల్ వాడుతూనో తింటే తెలియకుండానే ఎక్కువ తింటారు. దీపావళి ప్రధాన ఆకర్షణ స్వీట్లు.

లడకానీ వాటిని తక్కువ పరిమాణంలో తినండి. లేకుంటే అది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుంది. దీపావళి రోజున భోజనం చేయడమే కాకుండా స్నేహితులు, కుటుంబ సభ్యులతో కూడా గడపవచ్చు. ఇది ఆహారం నుండి మీ దృష్టిని మళ్లిస్తుంది. మీరు అతిగా తినకుండా ఉంటారు.

# గోరువెచ్చని ఉప్పు నీళ్ల వల్ల ఏకంగా అన్ని రకాల ప్రయోజనాలా!



గోరు వెచ్చని ఉప్పునీరు వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం అందరికీ తెలిసిందే. వీటిని తరచుగా తీసుకోమని వైద్యులు సైతం చెబుతూ ఉంటారు. ముఖ్యంగా గొంతు నొప్పి జలుబు అలర్జీ వంటివి ఎక్కువగా ఉన్నప్పుడు ఈ గోరువెచ్చని ఉప్పు నీరు ఉపశమనం కలిగిస్తుందని చెబుతుంటారు. ఈ నీరు త్రాగడం వలన మీరు హైడ్రేటెడ్ గా ఉండటానికి సహాయపడుతుందట. కానీ ఉప్పు నీరు సరైన ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్‌ను నిర్వహించడానికి సహాయపడుతుంది. మానవ శరీరం ఉత్తమంగా పనిచేయడానికి, సోడియం, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియంతో సహా ఎలక్ట్రోలైట్ ల ఖచ్చితమైన సమతుల్యత అవసరం అని చెబుతున్నారు. కాబట్టి, మీరు ఉప్పు నీటిని మితంగా తీసుకుంటే, శారీరక శ్రమ సమయంలో, వేడి పరిస్థితుల్లో లేదా అనారోగ్యం సమయంలో కోల్పోయిన ఈ ముఖ్యమైన ఎలక్ట్రోలైట్ లను తిరిగి నింపడంలో ఇది సహాయపడుతుంది. మీరు ఉప్పు నీరు తాగితే మీ కండరాలు, నరాలు, శరీర వ్యవస్థలు మరింత ప్రభావవంతంగా పనిచేస్తాయని చెబుతున్నారు. అదేవిధంగా మితంగా వినియోగించినప్పుడు, ఉప్పునీరు మెరుగైన జీర్ణక్రియను ప్రోత్సహించడంలో సహాయపడుతుందట. ఉప్పు నీరు ప్రేగు కదలికలకు సహాయపడుతుందట. అలాగే ఇది జీర్ణ ద్రవాల స్రావాన్ని పెంచుతుంది, ఇది కడుపులో ఆహారాన్ని విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుందని చెబుతున్నారు. పోషకాల శోషణను పెంచుతుంది. ఇంకా, ఇది కడుపు pH స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది, ఇది సాధ్యమైనంత ఉత్తమమైన జీర్ణక్రియకు అవసరం. ఎఉప్పునీరు తాగడం వల్ల నిర్విషీకరణ లక్షణాలు ఉండవచ్చు, ఇది చెమట ద్వారా మీ శరీరం నుండి విషపూరిత సమ్మేళనాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. అదనంగా, ఉప్పునీరు మూత్రపిండాలు , కాలేయాలను సక్రియం చేస్తుంది, ఇది శరీరం వ్యర్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది మొత్తం ఆరోగ్యం, శ్రేయస్సును మెరుగుపరుస్తుందట.

# పరగడుపున పచ్చి మొలకలు తింటే ఏం జరుగుతుందో మీకు తెలుసా?



మొలకెత్తిన గింజల వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మన అందరికీ తెలిసిందే. వీటిని తరుచుగా తీసుకోవడం వల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అందుకే వైద్యులు కూడా వీటిని తినమని చెబుతూ ఉంటారు. మొలకెత్తిన గింజలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ గింజల్లో విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ బి 1, విటమిన్ బి6, విటమిన్ కె వంటివి ఎక్కువ ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అలాగే వీటిలో పీచు, ఫోలేట్, ఒమేగా త్రీ, కొవ్వు ఆమ్లాలు కూడా పుష్కలంగా ఉంటాయి. అందుకే రోజువారి డైట్ లో వీటిని ఉపయోగించమని చెబుతుంటారు. వీటిని తినటం వల్ల జీర్ణ క్రియ మెరుగుపడటంతో పాటుగా బ్లడ్ షుగర్ లెవెల్స్ కూడా అదుపులో ఉంటాయట. గుండె జబ్బులు రాకుండా కాపాడుతాయని, అయితే వీటిని మనకి నచ్చినట్లుగా తినటం వలన ఫుడ్ పాయిజన్ జరిగే ప్రమాదం కూడా ఉందని చెబుతున్నారు. పచ్చి మొలకలలో హానికరమైన బ్యాక్టీరియా ఉండడం వలన 12 నుంచి 72 గంటలు దాటిన తర్వాత ఈ పచ్చి మొలకలు తింటే ఫుడ్ పాయిజనింగ్ జరిగే అవకాశం ఉంటుందట. దీని వలన అతిసారం, కడుపునొప్పి, వాంతులు వంటివి కలుగుతాయి. పచ్చి మొలకలని డైరెక్ట్ గా తినటానికి చాలామందికి ఇబ్బందిగా ఉంటుంది, వాటిని కొద్దిగా నూనెలో వేడి చేయడం వలన వాటిలోని బ్యాక్టీరియా చనిపోతుంది. నూనెలో వద్దనుకుంటే ఉప్పు నీటిలో ఐదు నుంచి పది నిమిషాలు ఉడకబెట్టాలి. ఈ విధంగా మొలకలను వాడటం వలన మీ జీర్ణవ్యవస్థలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవట. అంతేకాకుండా మీ జీర్ణ వ్యవస్థ మరింత మెరుగ్గా పోషకాలను గ్రహిస్తుందని చెబుతున్నారు.

అయితే మొలకెత్తిన గింజలు తినే విషయంలో ఇంకా ఎటువంటి సందేహాలు ఉన్నా వైద్యుల సలహా తీసుకోవడం మంచిదని చెబుతున్నారు.

# జీడిపప్పు, బాదంపప్పు.. రెండింటిలో ఏది మంచిది..!



మనం నిత్యం తీసుకునే ఆహారమే మన ఆరోగ్యాన్ని నిర్ణయిస్తుంది. కానీ ప్రస్తుత కాలంలో చాలా మంది జంక్ ఫుడ్ కి అలవాటు పడి తమ చేతులారా అనేక ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. ఏ ఆహారాన్ని తీసుకోవడం వలన మేలు కలుగుతుందనే విషయాన్ని తెలుసుకోలేకపోతున్నారు. శరీరంలో ఎప్పుడైతే పోషకాహారలోపం ఏర్పడుతుందో అనేక వ్యాధులు మనల్ని చుట్టుముడతాయి. మరి ఇలా వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే మన శరీరానికి పోషకాలు ఉన్న ఆహారం అందించడం ఎంతో అవసరం. మన శరీరానికి కావలసిన మంచి పోషకాలు అందించడంలో డ్రైఫ్రూట్స్ ముఖ్య పాత్ర వహిస్తాయి. రోజూ డ్రై ఫ్రూట్స్ తింటే పలు అనారోగ్య సమస్యలను దూరం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయి. అందుకే రోజువారీ ఆహారంలో నట్స్ తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. డ్రై ఫ్రూట్స్ లో ఎక్కువగా వాడేవి బాదం, జీడిపప్పు. ఈ రెండింటిలోనూ గ్లూటెన్ లేకుండా విటమిన్స్ పుష్కలంగా ఉంటాయి. బాదం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. బాదంలో మోనోశాచురేటెడ్ కొవ్వు అధికంగా ఉంటుంది. ఇది గుండె సంబంధిత ప్రాణాంతక వ్యాధులను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇతర గింజలతో పోలిస్తే బాదంలో అత్యధికంగా ఫైబర్ ఉంటుంది. విటమిన్ ఇ కూడా పుష్కలంగా ఉండటం వలన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసే బాదం పప్పు బరువును తగ్గించడంలో సహకరిస్తుంది. బాదం పప్పును రెగ్యులర్ గా తినటం వలన మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలోనూ, మధుమేహ లక్షణాలు తగ్గించటానికి, మానసిక ఒత్తిడి తగ్గించటానికి సహకరిస్తుంది. జీడిపప్పు తినటానికి రుచిగా ఉండటమే కాదు.. ఇతర గింజలతో పోలిస్తే జీడిపప్పులో కొవ్వు శాతం తక్కువగా ఉంటుంది. దీనిలో 82 శాతం కొవ్వుతోపాటు అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్ కూడా ఉంటాయి. ఈ అన్ సాచురేటెడ్ ఫ్యాట్ లో 66 శాతం గుండెకు రక్షణ కల్పించే మోనోశాచురేటెడ్ కొవ్వు ఉంటుంది. జీడిపప్పులో జింక్, ఐరన్, మెగ్నీషియం వంటి పోషకాలు కూడా పుష్కలంగా ఉంటాయి. జీడిపప్పులో ఉండే ఐరన్ రక్త కణాలకు ఆక్సిజన్‌ను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా రక్తహీనతను నివారిస్తుంది. ఇక మెగ్నీషియం జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఎముకలకు బలాన్ని ఇస్తుంది. అంతేకాక క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించడంతోపాటు కంటి చూపు మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

# రాత్రిపూట చపాతీలను తింటే ఏం జరుగుతుంది..?



అధిక బరువు సమస్యతో చాలా మంది బాధపడుతున్నారు. అధిక బరువు సమస్యతో బాధపడే వాళ్ళు డైట్ లో మార్పులు చేసుకోవాలి. అలానే ఫిజికల్ యాక్టివిటీకి కాస్త సమయాన్ని ఇవ్వాలి. అధిక బరువు సమస్య ఉన్నవాళ్లు ఎటువంటి ఆహారం తీసుకోవాలి..?, ఎటువంటివి తీసుకోకూడదు అనేది డాక్టర్ ని అడిగి తెలుసుకోవాలి. అధిక బరువు ఉన్నవాళ్లు హై క్యాలరీ ఆహార పదార్థాలను తీసుకోవడం మంచిది కాదు. అధిక బరువు సమస్యతో బాధపడే వాళ్ళు ఆహారం బాగా జీర్ణమయ్యేటట్టు చూసుకుంటూ ఉండాలి. అదే విధంగా తక్కువ క్యాలరీలు ఉండే ఆహారం తీసుకోవడం మంచిది. ఇతర అనారోగ్య సమస్యలు కలగకుండా చూసుకోవడం చాలా అవసరం. అయితే చాలా మందిలో ఉండే సందేహం ఏంటంటే.. అధిక బరువు ఉన్న వాళ్ళు చపాతీ తినొచ్చా..?, తినకూడదా..? ఒకవేళ తినొచ్చు అంటే ఎటువంటి ప్రయోజనాలు పొందొచ్చు అని. జీవనశైలి మారడం వలన చాలా మంది అధిక బరువు సమస్యతో బాధపడుతున్నారు.

వ్యాయామం చేయకపోవడం, ఎక్కువ క్యాలరీలు ఉండే ఆహారం తీసుకోవడం వలన చాలా మంది అధిక బరువుతో బాధపడుతున్నారు.


నిజానికి ఇది చాలా ప్రమాదకరం. బరువు తగ్గాలని రాత్రిపూట అన్నం మానేసి చాలా మంది జొన్న రొట్టెలు, చపాతీలు, రాగి రొట్టెలు వంటివి తింటూ ఉంటారు. అయితే చపాతీలు మానేసి అన్నం తినడం కరెక్టా కాదా అనే విషయానికి వస్తే.. అన్నంతో ఎన్ని లాభాలు అయితే ఉంటాయో, చపాతీలు తినడం వలన కూడా అంతే లాభం.

# సినిమా

# రవితేజ రిస్క్ చేస్తున్నాడా..?



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం మల్లాడి వశిష్ట దర్శకత్వంలో విశ్వంభర అనే సినిమాలో హీరోగా నటిస్తున్న విషయం మన అందరికీ తెలిసిందే. ఈ సినిమాలో త్రిష హీరోయిన్గా నటిస్తూ ఉండగా ...ఎంఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. ఈ మూవీని యు వి క్రియేషన్స్ బ్యానర్ పై వంశీ , ప్రమోద్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇకపోతే ఈ సినిమాను కొంత కాలం క్రితం వచ్చే సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 10 వ తేదీన విడుదల చేయనున్నట్లు ఈ మూవీ బృందం వారు అధికారికంగా ప్రకటించారు.ఇక ఆ తర్వాత ఆ తేదీకి రామ్ చరణ్ హీరోగా రూపొందిన గేమ్ చేంజర్ సినిమా విడుదల కానుంది. దానితో మేము ఆ సినిమా కోసం నుండి డ్రాప్ అవుతున్నాము. అని ప్రకటించారు. ఇకపోతే ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఈ మూవీని వచ్చే సంవత్సరం మే 9 వ తేదీన విడుదల చేసే ఆలోచనలో మూవీ బృందం వారు ఉన్నట్లు ఓ వార్త వైరల్ అవుతుంది. ఇకపోతే మాస్ మహారాజా రవితేజ ప్రస్తుతం తన కెరియర్ లో 75 వ సినిమాలో హీరోగా నటిస్తున్నాడు. తాజాగా ఈ మూవీ బృందం వారు ఈ సినిమాకు మాస్ జాతర అనే టైటిల్ని ఫిక్స్ చేశారు. అలాగే ఈ మూవీ ని వచ్చే సంవత్సరం మే 9 వ తేదీన విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఇక విశ్వంభర సినిమా కూడా మే 9 వ తేదీన విడుదల అయినట్లు అయితే ఇటు చిరంజీవి , రవితేజ సినిమాల మధ్య బాక్సా ఫీస్ దగ్గర గట్టి పోటీ ఎదురయ్య అవకాశాలు చాలా వరకు ఉన్నాయి. మరి ఈ రెండు సినిమాలు ఈ తేదీనే విడుదల అవుతాయి లేక ఏమైనా మారుతాయి అనేది తెలియాలి అంటే మరి కొంత కాలం వేచి చూడాల్సిందే.



# రూ.200 కోట్లతో 'కాలభైరవ'

రూ.200 కోట్లతో 'కాలభైరవ'రాఘవ లారెన్స్ హీరోగా రమేష్ వర్మ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా సూపర్ హీరో ఫిల్మ్ 'కాల భైరవ'. ఏ స్టూడియోస్ ఎల్ఎల్పి, గోల్డ్ మైన్ టెలీ ఫిల్మ్స్, నీలాద్రి ప్రొడక్షన్స్, హవీష్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నాయి. 'రాక్షసుడు, ఖిలాడీ' వంటి చిత్రాలను రూపొందించిన నిర్మాత కోనేరు సత్యనారాయణ తాజాగా ఈ చిత్రాన్ని భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కిస్తున్నారు. లారెన్స్ కెరీర్లో హీరోగా ఇది 25వ చిత్రం కావడం విశేషం. ఈ యాక్షన్ అడ్వెంచరస్ మూవీ ఫస్ట్ లుక్, టైటిల్ పోస్టర్ను మేకర్స్ విడుదల చేయగా, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి రాఘవ లారెన్స్ లుక్ అందరిలో ఆసక్తిని పెంచుతోంది. రూ.200 కోట్ల భారీ బడ్జెట్తో ఈ చిత్రాన్ని కోనేరు సత్యనారాయణ, మనీష్ షా అత్యంత భారీగా రూపొందిస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. నవంబర్ నుంచి సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుంది. వచ్చే ఏడాది వేసవిలో విడుదల చేయబోతున్నారు.

# పూజా హెగ్డేను కోలుకోకుండా

## చేస్తున్న యంగ్ బ్యూటీ..



టాలీవుడ్ ఇండస్ట్రీ లో సూపర్ క్రేజ్ కలిగిన యంగ్ హీరోయిన్లలో పూజ హెగ్డే ఒకరు. ఈమె నాగ చైతన్య హీరోగా రూపొందిన ఒక లైలా కోసం అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయింది. ఈ మూవీ మంచి విజయం అందుకోవడంతో ఈమెకు ఆ తర్వాత తెలుగు లో వరస పెట్టి సినిమా అవకాశాలు వచ్చాయి. అందులో భాగంగా ఈమె నటించిన సినిమాలు కూడా చాలా వరకు మంచి విజయాలను సాధించడంతో చాలా తక్కువ కాలం లోనే ఈ బ్యూటీ తెలుగు సినీ పరిశ్రమలో స్టార్ హీరోయిన్ స్థాయికి చేరుకుంది. కానీ ఈ మధ్య కాలంలో మాత్రం ఈమె నటించిన సినిమాలు పెద్ద స్థాయి విజయలను అందుకోకపో వడంతో ఈమెకు గత కొంత కాలంగా సినిమా అవకాశాలు కాస్త తగ్గాయి. కానీ మళ్ళీ ఈవెం వరస పెట్టి సినిమాలలో అవకాశాలను దక్కించుకుంటు ంది. ఇకపోతే ఈ మధ్య కాలంలోనే ఓ యంగ్ బ్యూటీ వల్ల ఈమెకు రెండు సినిమా అవకాశాలు దగ్గరికి వచ్చి మరి వెళ్ళిపోయినట్లు తెలుస్తోంది. కొంత కాలం క్రితం సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో గుంటూరు కారం సినిమా వచ్చిన విషయం మనకు తెలిసిందే. ఈ సినిమాలో పూజా హెగ్డే ను హీరోయిన్గా అనుకున్నట్లు ఆల్మోస్ట్ ఈ బ్యూటీ నే హీరోయిన్గా కన్ఫామ్ అయినట్లు వార్తలు వచ్చాయి. కానీ చివరి నిమిషంలో ఈ సినిమాలో శ్రీ లీల ను హీరోయిన్గా తీసుకున్నారు. ఇకపోతే పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో ఉస్తాద్ భగత్ సింగ్ అనే సినిమా రూపొందుతున్న విషయం మనకు తెలిసిందే. ఈ సినిమాలో కూడా పూజా హెగ్డే ను హీరోయిన్ గా తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ ఇందులో కూడా శ్రీ లీల ను హీరోయిన్గా ఎంచుకున్నారు.





# నందమూరి వంశంలో కొత్త శకం ప్రారంభం

తెలుగు చిత్రసీమలో విశిష్ట మైన నందమూరి వార సత్వాన్ని మరింత ముందుకు తీసుకువెళుతూ ఎన్టీఆర్ ముని మనవడు, హరికృష్ణ మనవడు, దివంగత జానకీ రామ్ తనయుడు నంద మూరి తారక రామారావు హీరోగా వెండితెరకు పరిచయం అవుతున్నారు. వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్ని న్యూ టాలెంట్ రోర్స్ ఏ బ్యానర్పై యల మంచిలి గీత నిర్మించనున్నారు. బుధవారం నందమూరి తారక రామారావు గ్రేస్ఫుల్ ఫస్ట్ లుక్ గ్లింప్స్ని లాంచ్ చేశారు. ఈ వీడియో వైవిఎస్ చౌదరి క్రియేటీవ్ విజన్, యంగ్ హీరోకి తనపై ఉన్న కాన్ఫిడెన్స్ని ప్రజెంట్ చేస్తోంది. ఈ చిత్రంలో కూచిపూడి నృత్యకారిణి, తెలుగు నటి వీణా రావు కథానాయికగా నటిస్తున్నారు. ఫస్ట్ దర్శన్ ప్రెస్మీట్లో డైరెక్టర్ వైవిఎస్ చౌదరి మాట్లాడుతూ, 'నేను రాసుకున్న కథని మోయగలిగి, ప్రజల్లోకి తీసుకెళ్లగలిగే దమ్మున్న క్యారెక్టర్ని పోషించగల సత్తా ఉన్న ప్రధాన సూత్రధారి అయిన హీరోని ఈ వేడుక ద్వారా మీ అందరికీ పరిచయం చేయడం చాలా ఆనందంగా ఉంది' అని తెలిపారు. 'నందమూరి వంశంలో కొత్త శకం ప్రారంభమైంది. ఈ పిక్చర్తో నిర్మాత, దర్శకుడు, కొత్తగా పరిచయం అవుతున్న హీరో అఖండ విజయం సాధించాలని ఆశిస్తున్నాను' అని దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు చెప్పారు. నిర్మాత అశ్విని దత్ మాట్లాడుతూ, 'మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు' అని అన్నారు.

# 'క' బ్లాక్‌బస్టర్ ఖాయం

హీరో కిరణ్ అబ్బవరం నటించిన భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా 'క'. చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మించారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ రూపొందించిన ఈ సినిమా నేడు (గురువారం) రిలీజ్ కానుంది. ఈ సినిమాను తెలుగులో నిర్మాత వంశీ నందిపాటి, మలయాళంలో హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫర్ ఫిలింస్ పై రిలీజ్ చేస్తున్నారు. హీరో నాగ చైతన్య ముఖ్య అతిథిగా ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ప్రొడ్యూసర్ చింతా గోపాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, 'మా సినిమా ప్రేక్షకుల్ని థ్రిల్ చేస్తుంది.

ఓ మంచి సినిమా చేశామని సంతోషంగా ఉంది. దీపావళికి సకుటుంబంగా మా సినిమాని చూసి ఆనందించండి' అని తెలిపారు. 'ఈ సినిమా బ్యాడ్ మూవీ అని మీలో ఎవరైనా అంటే నేను సినిమాలు చేయడం మానేస్తా. ఎవరెవరికి ఎంత నచ్చుతుందో తెలియదు గానీ మంచి ప్రయత్నం అని మాత్రం అంటారు. నేను ప్రామీస్ చేస్తున్నా. థియేటర్స్‌కు వెళ్లండి.

ఈ సినిమా మిమ్మల్ని ఎంటర్‌టైన్ చేస్తుంది' అని హీరో కిరణ్ అబ్బవరం చెప్పారు. హీరో నాగ చైతన్య మాట్లాడుతూ,'కిరణ్ అబ్బవరం జర్నీకి నేను నెంబర్ వన్ ఫ్యాన్ని. కిరణ్ సక్సెస్ స్టోరీ నాకే కాదు ఇండస్ట్రీకి వచ్చే ఎంతో మందికి స్ఫూర్తినిస్తుంది. ఇలాంటి హీరోలు సక్సెస్ కావాలి. జయాపజయాలు ఎవరికైనా సహజమే. కిరణ్ ధైర్యంగా ముందుకి వెళ్ళు. ట్రైలర్ చూశాను. బాగా నచ్చింది. ఈ సినిమా తప్పకుండా బ్లాక్ బస్టర్ అవుతుందనే నమ్మకం ఉంది' అని అన్నారు.

# పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్త పాదయాత్ర

- కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు శాపం
- కాంగ్రెస్ పార్టీ పాలన ఫ్రమ్ ఢిల్లీ, టూ ఢిల్లీ, ఫర్ డీల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా
- కాంగ్రెస్ పాలనలో జరిగిన పతనం నుంచి తెలంగాన కోలుకోవడం అసాధ్యం
- ప్రజల పక్షాన కోట్లాడడమే ప్రస్తుత భాధ్యత
- బిఆర్ ఎస్‌హౌ తిరిగి అధికారంలోకి రావాడం ఖాయం
- పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున కచ్చితంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయి పాదయాత్రను నిర్వహిస్తానని తెలిపారు
- కెసిఆర్ గారు సంపూరణం అరోగ్యంతో ఉన్నారు. పార్టీకీ మార్గదర్శనం చేస్తున్నారు
- పార్టీ నేతలపై వేధింపులు, అక్రమ కేసులు పెడుతున్న పోలీసులపై కఠిన చర్యలు
- రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి
- మా సోషల్ మీడియా వారియర్లు అద్భుతంగా పనిచేస్తున్నారు
- సామాజిక మాధ్యమం ఎక్స్ లో కేటీఆర్ ప్రజలతో సంభాషణ



హైదరాబాద్,నవంబర్01(వుదయం ప్రతినిధి): పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రను నిర్వహిస్తానని భాతర రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఅర్ తెలిపారు. దీపావళిరోజు నెటిజన్లతో జరిగిన సామాజిక మాద్యమం ఎక్స్ సంభాషణ అక్స్ కెటిఅర్ లో ఈ మేరకు కెటిఅర్ తెలిపారు. పలువరు ప్రత్యేకంగా ఈ అంశంలో కెటిఅర్ అభిప్రాయాన్ని కోరారు. దేశంలోని అనేక పార్టీల నేతలు, ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడంతోపాటు, పార్టీలను బలోపేతం చేసేందుకు పార్టీ అద్యక్షులు పాదయాత్రలు చేస్తున్నారు, మీరేప్పుడు చేస్తారని అడిగారు. దీనికి స్పందించిన కెటిఅర్ ఖచ్చితంగా తన పాదయాత్ర ఉ ంటుందని వెల్లడించారు.హౌ

దాదాపు గంటన్నపాటు సాగిన ఈ సంభాషణలో కెటిఅర్ అనేక అంశాలపై తన అభిప్రాయాలను ప్రజలతో పంచుకున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు శాపం

తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పాలన ఒక శాపంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ఉద్దేశాలు ఏమాత్రం లేవు%ౌ% అందుకే అబద్ధాల మీద, అసత్యాల మీద సమయం గడుపుతూ ప్రజలను మోసం చేస్తున్నారు. గత పది నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఒక్క మంచి కూడా గుర్తుకు రావడం లేదన్నారు. అబద్ధపు హామీల మీద ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నుంచి ఇంతకంటే గొప్ప పరిపాలన ఆశించలేమన్నారు, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ వేధింపులను ప్రారంభించింది అన్నారు. అయితే వీటికి భయపడేది లేదని కేటీఆర్ అన్నారు. సన్నవడ్లకు కూడా బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ హామీ బోగస్ గా మారిందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లు వేసి మద్దతు ధర లేక రైతుబంధు లేక నష్టపోతున్న రైతన్నల తరఫున పోరాడుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలన ఫ్రమ్ ఢిల్లీ, టూ ఢిల్లీ, ఫర్ డీల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో జరిగుతున్నహౌ పతనం నుంచి తెలంగాన కోలుకోవడం అసాధ్యం

నాలుగు సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం పోవడం ఖాయమని అయితే కొత్త ప్రభుత్వానికి ఈ ప్రభుత్వం చేసిన నష్టం నుంచి తెరుకొని ముందుకు తీసుకుపోవడం అతిపెద్ద సవాలుగా మారుతుందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక ప్రగతి పూర్తిగా పతనం అయిందన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం వెనక్కి పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆదాయ వనరులు నుంచి మొదలుకొని వ్యవసాయ రంగం, అన్ని రంగాలుహౌ తిరోగమనంలో ఉన్నాయన్నారు. నిరుద్యోగితక పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి అనేక కంపెనీలు వదిలి వెళ్ళిపోతున్నాయన్నారు. ఈ అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రణాళికలు ఉన్నాయో ఎవరికీ తెలియడం లేదన్నారు. కాంగ్రెస్ పాలన వలన జరుగుతున్న నష్టాన్ని పూడ్చుకోవడం అప్పుడప్పుడే సాధ్యం కాదు అన్నారు

ప్రజల పక్షాన కోట్లాడడమే ప్రస్తుత భాధ్యత

ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్ష బాధ్యతలు నిర్వహించడం పైన ప్రధానంగా దృష్టి సారించామని తెలిపిన కేటీఆర్, ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుతో పాటు తీసుకున్న నిర్ణయాలలో పారదర్శకత పైన ప్రజల తరఫున కొట్లాడుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల అప్పుడే బలమైన ప్రజా వ్యతిరేకత ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీని రాజ్యాంగబద్ధంగా మార్చే అవకాశం ఉన్నదా అని ఒకరు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మరో నాలుగు సంవత్సరాలు వేచి ఉండాల్సిందే అన్నారు. అయితే ప్రజలు ఐదు సంవత్సరాల కోసం కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు కాబట్టి దాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి అయిదు సంవత్సరాలు పూర్తికాలిక పదవిలో ఉంటారా లేదా ఓటుకు నోటు వలన బిజెపికి వెళ్తాడా అని ఒకరు అడిగిన ప్రశ్నకు సమాధానంగా రాజకీయాల్లో ఏదైనా జరుగుతుందని ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ చరిత్ర చూస్తే ఎప్పుడూ ఎలాంటి పరిణామైనా జరగవచ్చు అన్నారు

రాజకీయాల్లోకి కుటుంబాలను లాగడం నీచం

మేము అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో ఏనాడు ఇతరుల కుటుంబ సభ్యులను రాజకీయ అంశాల్లోకి లాగలేదన్నారు. దాదాపు రెండు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో కుటుంబ సభ్యులను అవహేళన చేసి మాట్లాడినప్పుడు, రాజకీయాలు వదిలేయాలన్నంత భావోద్వేగానికి గురైన విషయాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. కేవలం రాజకీయాల కోసం ఇతరుల కుటుంబ సభ్యులను ఎందుకు లాగుతారో అర్థంకాదని, ఈ విషయం తనకు అత్యంత బాధ కలిగిస్తుందన్నారు.

నీచమైన రాజకీయాల కోసం తన కుటుంబాన్ని లాగుతున్న ముఖ్యమంత్రి పైన, ఆయన వందిమాగదుల పైన ప్రజల మద్దతుతో పోరాటం చేస్తాను. రేవంత్ అధికారంలోకి వచ్చిన తర్వతా ఈ నీచమైన రాజకీయ సంస్కృతి అత్యంత హీనమైన దశలో రాష్ట్రం ఉన్నది . అయితే ఈ నీచమైన దశకూడా త్వరలో ముగిసిపోతుందన్న నమ్మకం వ్యక్తం చేశారు

మూసీ, హైడ్రా పైన కెటిఅర్

చెరువుల సంరక్షణ పేరుతో ప్రభుత్వం పేపర్ మీద గొప్పలు చెబుతున్నప్పటికీ అసలైన ఎజెండా అవినీతి మాత్రమే. మూసి బ్యూటిఫికేషన్ కి మేము వ్యతిరేకం కాదు కానీ మూసి లూటిఫికేషన్ కి వ్యతిరేకం. మూసీ ప్రక్షాళణ దేశంలోనే అతిపెద్ది అవినీతి స్కాం అవుతుందన్నారు. హైడ్రా కేవలం కొందరిని మాత్రమే లక్ష్యంగా చేసుకొని పనిచేస్తుంది ఇప్పటిదాకా ఒక్క పెద్ద బిల్డర్ ని కూడా హైడ్రా ముట్టుకోలేదు, కేవలం పేదలను మధ్యతరగతి ప్రజలను మాత్రమే నిర్దయంగా దోచుకున్నదన్నారు .మూసీ నది ప్రక్షాళన అనేది దేశంలోనే అతిపెద్ద అవినీతి స్కామ్ గా నిలవబోతున్నది అన్నారు.హౌ

మా సోషల్ మీడియా వారియర్లు గొప్పగా పనిచేస్తున్నారు

ఎన్నికల్లో ఓటమి తర్వాత సామాజిక మాధ్యమాల్లో పార్టీ మద్దతుదారులు ప్రపంచవ్యాప్తంగా బాగా యాక్టివ్ గా మారారన్నారు. ఈ అంశంలో పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు అనేక అంశాలను చర్చించాము. పార్టీ తరఫున ఏం ఆశించకుండానే అద్భుతంగా పనిచేస్తున్నారని, వారి మద్దతును పార్టీకీ సోషల్ మీడియా వారియర్లు అందిస్తున్నారన్నారు. ఇంత బలమైన సోషల్ మీడియా బృందాన్ని కలిగినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. త్వరలోనే ఒక విస్తృత సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.హౌ తెలంగాణకు వ్యతిరేకంగా, కాంగ్రెస్కి మద్దతుగా వ్యవహరిస్తున్న ప్రధాన స్రవంతి మీడియాకి ప్రత్యామ్నాయం సోషల్ మీడియా మాత్రమే అన్నారు.హౌ

కెసిఅర్ గారి అరోగ్యం, రాజకీయాలపైన కెటిఅర్ స్పందన

తెలంగాణ రాష్ట్రం ఉన్నన్ని రోజులు తెలంగాణ పదం ఉన్నన్ని రోజులు కేసీఆర్ పేరు నిలిచే ఉంటుందన్నారు. కెసిఆర్ గారు సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉన్నారని, ఆయన పార్టీని, తమ నాయకులందరికీ ఎప్పటికప్పుడు ఆయా అంశాల పైన మార్గదర్శనం చేస్తున్నారని తెలిపారు. బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుడిగా కొత్తగా ఎన్నికైన ఈ ప్రభుత్వానికి ఇచ్చిన 420 హామీలు అమలు చేసేందుకు సరిపడా సమయం ఇచ్చారన్నారు. నూతన సంవత్సరం తర్వాత ఆయన నుంచి మరిన్ని కార్యక్రమాలను చూస్తామన్నారు

పోలీసు వేధింపులపైన హెచ్చరిక

ప్రస్తుతం తమ విధులు మరిచి, చట్ట విరుద్ధంగా భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు నాయకులపైన రెచ్చిపోతున్న పోలీస్ అధికారులను గుర్తుపెట్టుకుంటామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలో రాజకీయ వేధింపుల విషయంలో ప్రభుత్వ అధినేతలను ప్రసన్నం చేసుకునే పనుల్లో కొంతమంది పోలీసు అధికారులు బిజీగా ఉండడం వలన శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించి పోయాయని కేటీఆర్ అన్నారు. రాష్ట్రానికి పూర్తిస్థాయి హెూంమంత్రి అవసరం ఉందన్నారు. మేము 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించమని తెలిపారు. మతపరమైన హింస వాంఛనీయం కాదన్నారు. హైదరాబాద్ లాంటి మెట్రోపాలిటన్ నగరంలో నెల రోజులపాటు ఎలాంటి కారణం లేకుండా 144 సెక్షన్ విధించడం షాక్ కు గురి చేసింది అన్నారు. ఏదో అత్యంత కీలకమైన అంశం సరిగా లేకుంటేనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటుందని కేటీఆర్ అన్నారు. పలు ఇతర అంశాలపై కెటిఅర్ స్పందనతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపి కలిసి పని చేస్తున్నాయని కేటీఆర్ అన్నారు. అనేక అంశాలు రెండు పార్టీల నాయకులు కుమ్మక్కై పనిచేస్తున్న విషయం ప్రజలందరికీ అర్థమవుతుంది అని తెలిపారుఇచ్చిన హామీలను తప్పుతున్న కాంగ్రెస్ లాంటి పార్టీల పైన చర్యలు తీసుకునేందుకు ప్రజలను పదేపదే మోసం చేయడానికి అరికట్టేందుకు బలమైన ఎన్నికల సంస్కరణలు అవసరమన్నారు

మహారాష్ట్ర ఎన్నికల్లోను జాతీయ పార్టీలను ప్రజలు నమ్మవద్దని అక్కడి స్థానిక పార్టీలకు ఓటు వేయాలన్నారుతమిళనాడు విజయ్ దళపతి ప్రారంభించిన రాజకీయ పార్టీకి శుభాకాంక్షలు తెలిపారుహౌరాజకీయపరమైన అంశాల పట్ల విభేదాలే తప్ప తెలుగుదేశం, వైఎస్ఆర్సిపి అగ్ర నాయకులందరితో వ్యక్తిగతంగా మంచి అనుబంధం ఉన్నదన్నారుప్రజలే సాధారణ వ్యక్తులను నేతలుగా తయారు చేస్తారని తన నమ్మకం అన్నారు బిఆర్ఎస్ పార్టీ బలంగా తిరిగి అధికారంలోకి వస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబం, తన స్నేహితులు, కుటుంబ సభ్యుల వల్లనే తనకు నిత్యం స్ఫూర్తి అభిస్తుందన్నారు.హౌప్రస్తుతం ప్రతిపక్షంలో ఉండే అవకాశం వలన మాకు నిబద్ధత కలిగిన, బలమైన నూతన నాయకత్వాన్ని తయారు చేసుకునే అవకాశం ఇచ్చింది. నిజం కన్నా పర్సెప్షన్, పీపుల్ మేనేజ్మెంట్ చాలా ముఖ్యమని గత ఎన్నికల ఓటమి మాకు నేర్పిందన్నారు.హౌ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అబద్ధపు హామీలు ప్రజల్లో అవాస్తవికమైన ఆశల్ని రేకెత్తించాయని, రెండుసార్లు వరుసగా గెలవడంతో యాంటీ ఇన్ కంబెన్సీ కూడా తమ ఓటమి విషయంలో కొంత ప్రభావం చూపిందిహౌహౌ

పార్టీ మారిన 10 మంది అసెంబ్లీ స్థానాలు ఉప ఎన్నికలు తప్పకుండా వస్తాయన్నారు ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశం బిజెపి చేస్తున్న మరొక జుమ్లా అయి ఉంటుందని, అయితే వారు తీసుకువచ్చే చట్టం ఎలాంటిదో చూడాల్సిన అవసరం ఉందన్నారు. తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం ఇది అసాధ్యం అని తెలిపారుహౌగ్రూప్ వన్ అభ్యర్థుల తన పూర్తి మద్దతు ఉంటుందన్న కెటిఅర్, పార్టీ తరఫున వారికి అండగా ఉ ంటామన్నారు. యువతకు కాంగ్రెస్‌హౌ ఇచ్చిన హామీల అమలుపైన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి తీసుకువస్తాం

# నాగర్జున సాగర్ పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

## : మంత్రి జూపల్లి



హైదరాబాద్,నవంబర్01(వుదయం ప్రతినిధి): నాగార్జునసాగర్, బుద్ధవనం పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంలో స్టార్ హెూటల్ నిర్మాణంతో పాటు, వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధవనం పరిసర ప్రాంతాలను శ్రీ రామచంద్ర మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కమలేష్ డి.పాటిల్ (దాజి ), ఎమ్మెల్యే కె.జయవీర్ రెడ్డితో కలిసి మంత్రి జూపల్లి పరిశీలించారు.ముందుగా విజయ విహార్ లో బుద్ధవనం లే-అవుట్, విజయ విహార్ లేఔట్లను పరిశీలించారు .మొత్తం 274 ఎకరాల విస్తీర్ణంలో వ్యాపించి ఉ న్న బుధవనంలో ఉన్న విశేషాలను రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి .ప్రకాష్ రెడ్డి , బుద్ధవనం కన్సల్టెంట్ శివనాగిరెడ్డిలు మంత్రికి, దాజికి వివరించారు. నాగార్జునసాగర్ ,బుద్ధవనానికి ఆసియా ఖండంలోని పలు దేశాల నుండి బౌద్ధులు ఇక్కడికి వస్తారని, ప్రత్యేకించి శ్రీలంక, ఇతర ఆసియా ఖండాల నుండి ఎక్కువ మంది వస్తారని, వారికి అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పించాల్సి ఉందని, అప్పుడు ఇంకా ఇతర దేశాల నుండి సైతం బౌద్ధులు ఇక్కడికి వచ్చేందుకు అవకాశం ఉ ందని మంత్రి అన్నారు. బుద్ధవనం పరిసర ప్రాంతాలతో పాటు, విజయ విహార్ లో ఉన్న స్థలం వివరాలు, అలాగే నాగార్జునసాగర్ చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములపై సర్వే నిర్వహించి వివరాలు సమర్పించాలని ఈ సందర్భంగా మంత్రి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ను ఆదేశించారు.అనంతరం బుద్ధవనం పక్కన ఉన్న విపస్యన ధ్యాన కేంద్రం పరిసర ప్రాంతాలను, ఇతర ప్రదేశాలను పరిశీలించారు . ఆ తర్వాత మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... నాగార్జున సాగర్ ను అభివృద్ధి చేసేందుకు, ప్రత్యేకించి పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు పర్యటకశాఖ తరపున చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

బుద్ధవనం చూడడానికి ప్రపంచంలోని ఇతర దేశాల నుండి ఆసియా దేశాల నుండి ఎంతోమంది భౌద్దులు ,ఇతరులు వస్తున్నారని, ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడంలో భాగంగా సౌకర్యాలను కల్పించేందుకు, ముఖ్యంగా బుద్ధవనం పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో స్టార్ హెూటల్ నిర్మాణం, నాగార్జునసాగర్ రిజర్వాయర్ లో వాటర్ స్పోర్ట్స్ ను పెద్ద ఎత్తున అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలను రామచంద్ర మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దాజితో కలిసి పరిశీలించినట్లు తెలిపారు .స్టార్ హెూటల్, వాటర్ స్పోర్ట్స్ తో పాటు, ఈ ప్రాంతంలో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా కాటేజీల నిర్మాణాన్ని చేపట్టనున్నామని, నాగార్జునసాగర్ తో పాటు, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నూటికి నూరు శాతం పెద్ద ఎత్తున టూరిజాన్ని అభివృద్ధి చేస్తామని వ ం ం ( తి వెల్లడించారు. అంతకుముందు విజయ విహార్ లో స్థానిక శాసనసభ్యులు కే.జయవీర్ మాట్లాడుతూ, నాగార్జునసాగర్ ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని, ప్రత్యేకంగా కృష్ణా నది సమీపంలో ఉండడం, కొండలు ,ఇక్కడ వరినరాలు, బుద్ధవనం పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు మంచి ఆస్కారం ఉ ందన్నారు. ఎమ్మెల్యే కె.జయవీర్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎం డి ప్రకాష్ రెడ్డి, ఓఎస్ డి. సూధన్ రెడ్డి, బుద్ధిష్ట్ కన్సల్టెంట్ శివనాగిరెడ్డి, బుద్ధవనం డిజైనర్, ఇంచార్జ్ శ్యాంసుందర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# అనుమతి లేని గర్భస్రావాల్లో వారి ఘనత గొప్పదే....

- కాసుల కోసం భలే కహానీలు
- చేయొద్దని తెలిసిన ఏం చేయలేరనే ధైర్యం
- ప్రకాష్ సర్ పట్టింపు లేకపోవడమే ప్రధాన కారణం
- విచారణ సిఫార్సులు పట్టించుకోరని ఆరోపణ
- మాజీ డిఏంఅండ్ఎచ్ఓ పై కింది స్థాయి అధికారుల ఆరోపణలు
- కొత్త డిఏంఅండ్ఎచ్ఓ అయిన కట్టడి చేస్తారా...?

వరంగల్,నవంబర్ 1,(వుదయం ప్రతినిధి):అనుమతి లేని గర్భస్రావాలు చేయటంలో వరంగల్ జిల్లా నర్సంపేట లో వారికి పెట్టింది పేరు.అనుమతి లేకున్నా,చట్ట ప్రకారం నేరమని తెలిసిన కనీస భయం,గౌరవం లేకుండా గర్భస్రావాలు గణనీయంగా చేస్తూ మేం మారం అని అధికారులకే సవాల్ విసురుతున్న పరిస్థితి.అనుమతి లేని గర్భస్రావం చేస్తూ ఒకసారి పట్టుబడితే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోక పోవడంతో వారికి ఒకింత జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారుల వద్ద చనువు దొరికి విచ్చలవిడిగా గర్భస్రావాలు చేస్తూ సిసిల పంచాయతీకి తెర తీస్తున్నారు.కాసుల సంపాదనే ప్రధాన అజెండా గా పెట్టుకుని దొరికితే కహానీలు చెప్పి కాసులు కుమ్మరిస్తే చర్యలు చర్చలు జరిపే అధికారులు ఉండటం తో ఇన్నీ రోజులు కాలం వెళ్లదీశారు.

**- ప్రకాష్ సర్ పట్టింపు లేమి ప్రధాన కారణం...**

వాస్తవానికి వరంగల్ జిల్లా నర్సంపేట లో అనుమతి లేకుండా అక్రమంగా గర్భస్రావాలు విచ్చలవిడిగా జరుగుతాయని,చట్ట విరుద్ధమని తెలిసిన పూరిట్లో ఉన్నది అడ మగ అని చెప్తూ కాసులు కూడబెడుతున్న దుస్థితి.ఇంత జరుగుతున్నా పట్టించుకోవాల్సిన జిల్లా ఉప వైద్యారోగ్యశాఖ అధికారి ప్రకాష్ సర్ మాత్రం పట్టించుకోడు.ఎందుకు అని అడిగితే బదిలీ అయిన జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వెంకట రమణ కొంటెతనం అని చెప్పి సమస్యను పక్కదారి పట్టిస్తాడు.కానీ ఈ మధ్య కాలంలో ఆయన పై జిల్లా పాలనాధికారి కార్యాలయం లో ఫిర్యాదు చేయడంతో ఆగమేఘాల మీద సమావేశం ఏర్పాటు చేసి పెద్ద పత్రిక ప్రచురణ నిమిత్తం సమాచారం చెరవేసి చేతులు దులుపుకున్నారు.కొత్త గా జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిగా సాంబశివరావు భాద్యతలు తీసుకున్నారు.ఇకనుండి ప్రకాష్ సర్ ఏం కారణాలు చెబుతాడో,చర్యలు ఏం తీసుకుంటారో చూడాలి.అంతే కాకుండా ఓ అధికారి ఇచ్చిన విచారణ సిఫార్సులు సైతం పట్టించుకోరని తద్వారా అక్రమంగా,అనుమతి లేకుండా గర్భస్రావాలు చేసే వారికి అవకాశంగా మారింది అనడంలో అతిశయోక్తి లేదు.

**- అనుమతి లేకున్నా అంత ధైర్యం ఏంటో...?**

గర్భ స్రావం చేయాలంటే ఆసుపత్రి కి తప్పనిసరిగా సదరు శాఖ నుండి అనుమతి అవసరం.కానీ కనీస అనుమతి లేకుండా విచ్చలవిడిగా గర్భస్రావాలు చేస్తున్నారు.

నర్సంపేట పట్టణ కేంద్రంలో జరుగుతున్న గర్భస్రావం గురించి ముందస్తు సమాచారం ఉంది కాబట్టి పట్టుకున్నారు.లేకపోతే శర మామూలే అనే చందంగా గర్భ స్రావం జరిగేది,అనుమతి లేకున్నా చికిత్స అందించి వేలల్లో నగదు తీసుకుని పంపించేవారు.సదరు చర్య పట్ల నోటీసు ఇచ్చినట్లు అధికారులు చెబుతున్నా చర్యలు ఎలా ఉంటాయి అనేది రోజులు గడిస్తేనే తెలుస్తుంది.

ఇటీవల జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిగా పదవి భాద్యతలు తీసుకున్న సాంబశివ రావు నర్సంపేట లో జరుగుతున్న పలు అంశాలను పరిశీలించాలని,చట్ట వ్యతిరేక,అనుమతి,అర్హత లేని కొన్ని అంశాల పట్ల కఠినంగా వ్యవహరించాలని పలువురు కోరుతున్నారు.

# నేడు జిన్నారానికి ఎమ్మెల్యే రాక

జిన్నారం ,నవంబర్01(వుదయం ప్రతినిధి): మండలంలోని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు నేడు ఉదయం 9 గంటలకు తాసిల్దార్ కార్యాలయం లో చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



చేతుల మీదుగా నిర్వహిస్తున్నట్లు జిన్నారం తాసిల్దార్ బిక్షపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అధికారులు లబ్ధిదారులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.